ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha


PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

29-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 88, పేజీలు : 10+4 వెల : 6.50


తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య

సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు

5లో



శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన రజనీకాంత్. చిత్రంలో చంద్రబాబునాయుడు, బాలకృష్ణ, అచ్చెన్నాయుడు తదితరులు

## కృషి, పట్టుదల, ధైర్యం

# పోతపోసిన ఎన్టీఆర్

### 'నటరత్న' శతజయంతి అంకురార్పణ సభలో ప్రముఖనటుడు రజనీకాంత్

### చంద్రబాబు విజన్ ఉన్న నేత అంటూ ప్రశంసలు

### ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ అంటేనే కృషి, పట్టుదలకు,మొక్కవోని ధైర్యానికి నిదర్శనమని దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ శ్లాఘించారు.రాజకీయాల్లో ఆయన చరిత్రను సృష్టించిన మహానేతని అభివర్ణించారు.తనకు రాజకీయాల గురించి మాట్లాడాలనే కోరిక ఉందన్నారు. అయితే అందుకు తన అనుభవం,మనస్సు అంగీకరించడంలేదన్నారు. ప్రజల మధ్య నిలిచి పనిచేసే నాయకులు శాశ్వతం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారన్నారు.అందుకు ఎన్టీఆర్ తార్కాణమన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల అంకురార్పణ సభ విజయవాడలో ప్రారంభమైంది.శుక్రవారం రాత్రి నగర శివారుల్లోని పోరంకిలోని అనుమోలు గార్డెన్స్‌లో జరిగిన సభకు ప్రఖ్యాతటీవీ యాంకర్ సుమ కనకాల సమన్వయకర్తగా వ్యవహరించగా దక్షణాది సూపర్ స్టార్ రజనీకాంత్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ.టీడీపీ అధినేత,ఏపీ శాసనసభలో విపక్షనేత చంద్రబాబు ఆయన సతీమణి లోకేశ్వరి ఇతర కుటుంబసభ్యులు హాజరయ్యారు.వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ప్రతిమకు నివాళిని అర్పించారు.ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలపై రెండుపుస్తకాలను శతజయంతి కమిటీ ప్రచురించింది. ఎన్టీఆర్ అసెంబ్లీలో ≫2

## గ్రూప్-2 పరీక్షలకు కొత్త సిలబస్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2రాత పరీక్షలకు సంబంధించి కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 450 మార్కులకుగాను రెండు దశల రాత పరీక్షల ద్వారా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) అభ్యర్థులను ఎంపిక చేయనుంది. మొదటి దశలో 150 మార్కులకు స్క్రీనింగ్ టెస్ట్, ఆ తరువాత రెండో దఫాలో 300మార్కులకు మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తేనే మెయిన్స్‌కు అర్హులవుతారు. ప్రిలిమ్స్‌లో కొత్తగా భారతీయ సమాజం అంశాన్ని చేర్చారు. సవరించిన సిలబస్ పరీక్షా విధానం ప్రకారం 150 మార్కులకు ప్రాథమిక పరీక్ష ఉంటుంది. స్క్రీనింగ్ టెస్టులో భారతదేశ చరిత్ర, భూగోళ శాస్త్రం,భారతీయ సమాజం కరెంటు అఫైర్స్, మెంటల్ ఎబిలిటీ అంశాలు ≫2

## ఎంబిబిఎస్ పేపర్ లీక్

### పరువు కోసం కమిటీలతో మూసిపెడుతున్న వర్సిటీ!

### అబ్జర్వర్ చక్రపాణి ఫొటోలు తీసి బయటకు పంపించిన వైనం

**కర్నూలు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన ఎంబిబిఎస్ సప్లమెంటరీ ఎగ్జామ్స్‌లో రెండు పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. అవునని ఒప్పుకుంటే పరువు పోతుందన్న భావనతో విచారణకమిటీని వేసి సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయంపై కొందరువిద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.లీకేజీతో పరీక్షలు కొందరు ≫2

# ఇక 'జగనన్నకు చెబుదాం'



### మే 9 నుంచి కొత్త కార్యక్రమం ఆరంభం

### ఐవిఆర్ఎస్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ప్రజలకు తాజా సమాచారం

### ప్రత్యేకాధికారులుగా సీనియర్ ఐఎఎస్‌లు: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సమస్యలు లేకుండా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రజలు తమ సమస్యలను తక్షణం పరిష్కరించే దిశలో మే నెల 9న నుంచి ప్రతిష్టాత్మకంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.దీని కోసం 1902 హెల్త్‌లైన్ నెంబరును ఏర్పాటు చేసామని తెలిపారు.'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి నేరుగా ప్రజలతో కనెక్ట్ అయి ఉంటారు.వారి గ్రీవన్స్‌స్ సలహాలను నేరుగా తెలియజేయవచ్చు,సీఎం జగన్,సీఎంవో ఈ గ్రీవెన్స్‌స్ నిర్దేశిత సమయంలోగా పరిష్కారం అయ్యేలా చూస్తుంది.ఐవీఆర్ఎస్,ఎస్ఎంఎస్‌ల ద్వారా తాము చెప్పిన సమస్యల పరిష్కారంపై ప్రజలకు రెగ్యులర్ అప్‌డేట్స్ అందుతాయి.అంతేకాకుండా ఇదే హెల్ప్ లైన్ ద్వారా సమస్యల పరిష్కారంపై అర్జీదారులు నుంచి ఫీడ్‌బ్యాక్‌కుడా తీసుకుంటుంది.గ్రామ,వార్డు సచివాలయాల్లోని వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి 1902 హెల్ప్‌లైన్ గురించి వివరిస్తారు.ఈ కార్యక్రమం అమలులో మూడు యంత్రాంగాలుంటాయి. సీఎంవో నుంచి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు ఉంటాయి.ఈ కార్యక్రమానికి ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రత్యేకాధికారిగా ఉంటారు.ప్రతి పక్షం రోజులకు ఒక సారి వీరు జిల్లాలను సందర్శించి,పర్యవేక్షణ చేస్తా..జిల్లా కలెక్టర్లుతో కలిసి ఆయా అంశాల పరిష్కారం, కార్యచరణపై సమీక్షను నిర్వహిస్తారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి సంబంధించి సమస్యల పరిష్కారానికి రూ.3కోట్లను తక్షణ నిధిగా కలెక్టర్లుకు ఇస్తోంది.శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో స్పందన కార్యక్రమంపై జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షను నిర్వహించారు.పేదలందరికి ఇళ్ళు,.జగనన్నకు చెబుదాం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు, ఏఎంసీలు, బీఎంసీలు,గృహనిర్మాణం, జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం,జగనన్న భూహక్కు,భూరక్ష, ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్‌లకు భూసేకరణ,నాడు,నేడు కింద అర్జీల పరిష్కారం తదితరంశాలపై సీఎం సమీక్షలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి తన పేరును కలిపారన్నారు,అంటే ఈ కార్యక్రమ ప్రాధాన్యతను గుర్తించాలన్నారు. స్పందనకు మెరుగైన రూపమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం అన్నారు.నాణ్యమైన సేవలను ప్రజలకు అందించడమే జగనన్నకు చెబుదాం కార్యక్రమ లక్ష్యమన్నారు.ఇండివిద్యువల్ గ్రీవెన్స్‌స్‌ను అత్యంత నాణ్యమైన రీతిలో పరిష్కరించడమే దీని ఉద్దేశమన్నారు.హెల్త్‌లైన్‌కు కాల్‌చేసి గ్రీవెన్స్ రిజిస్టర్ చేస్తే దానిని అత్యంత నాణ్యతతో పరిష్కరించాలన్నారు. సీఎంవో,ప్రభుత్వశాఖల అధిపతులు, జిల్లాలు, డివిజన్,మండల స్థాయిలో మానిటరింగ్ యూనిట్లు ఉంటాయన్నారు.ఈ యూనిట్లును కలెక్టర్లు తప్పనిసరిగా మానిటరింగ్ చేయాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కారంలో క్వాలిటీని పెంచడం అన్నది ప్రధాన లక్ష్యం కావాలన్నారు.ప్రాజె ≫2

## అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వరుసగా మూడవ రోజు హైకోర్టులో వాదనలు సాగాయి. బుధవారం నుంచి సాగుతున్న వాదనలు శుక్రవారం మధ్యాహ్నం గంటపాటు సాగాయి. మొదట వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వరాదని, ఇదే విషయాన్ని సిబిఐ కూడా చెబుతోందని తెలిపారు. అయితే దీనిపై అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది విబేధించారు. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాది సైతం తన వాదనలు వినిపిస్తూ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వకూడదని కోరారు. ఇలా గంటపాటు మూడు పక్షాల వాదనలు సాగాయి. ఈ దశలో జోక్యం చేసుకున్న హైకోర్టు జడ్జి సురేందర్ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై శుక్రవారం వాదనలు విన్నా తీర్పు ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. శనివారం నుంచి హైకోర్టుకు వేసవి సెలవులు వున్నందున ఈ సెలవుల తరువాత అంటే జూన్ ఐదవ తేదీన తిరిగి విచారణ చేబడతామని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో అత్యవసరం వున్నందున తీర్పు ఈరోజే వెలువడితే మంచిదని మూడు పక్షాలు హైకోర్టును కోరగా జడ్జి అందుకు తిరస్కరించారు. అయితే తమ పని తాము చేసుకోవచ్చా? అని సిబిఐ తరపు న్యాయవాది జడ్జిని కోరారు. ఇందులో తాముకలుగజేసుకోమని ఆయన తెలిపారు. ≫2





E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. E-OUTLETS: MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455. VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333.

•Offer includes consumer offer, retail support, exchange bonus, and ISL/ corporate offer (wherever applicable) on select models/ Variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. •Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass Shade on the mirror is due to the lighting effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 30th April 2023.



శుక్రవారం విజయవాడలో ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న రజనీకాంత్

## చంద్రబాబు ఇంటికి తేనీటి విందుకు హాజరైన సూపర్‌స్టార్ రజనీకాంత్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఇంటికి సూపర్‌స్టార్ రజనీకాంత్ తేనీటి విందుకు హాజరయ్యారు. ఆయన శుక్రవారం విజయవాడ (గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంలో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణ ఘనస్వాగతం పలికారు. తన తండ్రి శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సభకు ఆహ్వానించగానే వచ్చినందుకు బాలకృష్ణ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అక్కడ నుంచి రజనీకాంత్ నోవోటెల్ హోటల్‌లో విశ్రాంతి తీసుకునే నిమిత్తం వెళ్లారు. మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో రజనీకాంత్ తాడేపల్లి సమీపంలోని కరకట్టపై ఉన్న చంద్రబాబు నివాసానికి వెళ్ళారు. చంద్రబాబు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆయన ఉచితరీతిన సత్కరించారు. రజనీకాంత్‌కు చంద్రబాబు తేనీటి విందును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కూడా పాల్గొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ కార్యక్రమాలకు తనకు అతిథిగా పిలవడం సంతోషంగా ఉందని రజనీకాంత్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయనతో కలిసి టైగర్ అనే చిత్రంలో సహ కథానాయకునిగా నటించే అవకాశం లభించిందన్నారు. బాలకృష్ణ కూడా అంతటి నటుడిగా ఎదిగారన్నారు. అక్కడ నుంచి రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణలతో కలిసి ఎన్టీఆర్ శతజయంతి అంకుర్పాణ వేడుకలు జరుగుతున్న వేదికకు బయలుదేరి వెళ్ళారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున ఆయన కుటుంబ సభ్యులు, ఆయన అభిమానులు నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తి భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ఓ సావనీర్‌ను ప్రచురించడంతో పాటు, ఆయన జీవిత చరిత్రను తెలియ చేయడానికి వీలుగా ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసారు. వీటితో పాటు ఎన్టీఆర్ ఆయా సందర్భాల్లో చేసిన ప్రసంగాలతో రెండుపుస్తకాలను ముద్రించారు. వాటిని రజనీకాంత్ చంద్రబాబు, బాలకృష్ణ, ఎన్టీఆర్‌కుటుంబసభ్యుల సమక్షంలో ఆవిష్కరించేందుకు విజయవాడకు వచ్చారు.

# ఇక 'జగనన్నకు చెబుదాం'

≫క్ట్ మానిటరింగ్ యూనిట్లు ద్వారా పర్యవేక్షణ చేసే సౌకర్యమున్నారు. ఈ యూనిట్లను సీఎంవో కూడా పర్యవేక్షిస్తుందన్నారు. గ్రీవెన్సు ఇచ్చిన వ్యక్తికి సంతృప్తి కలిగించడం అన్నది చాలా ముఖ్యమైన విషయం అన్నారు. ఇండివిడ్యువల్, కుటుంబస్థాయిలో గ్రీవెన్స్ ఎస్.రిజిస్టర్ అయిన గ్రీవెన్స్‌ఫ్లో చేయడం, ప్రభుత్వ సేవలు, పథకాలపై ఎంక్వైరీ, ముఖ్యమంత్రి సందేశాలను నేరుగా చేరవేయడం అన్నది జగనన్నకు చెబుదాం ప్రధాన కార్యక్రమాలు అన్నారు. స్పందన కార్యక్రమాల ద్వారా వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి ప్రక్రియ జరుగుతూనే విధానాన్ని అవగాహన కల్పించాలన్నారు. ఆయా సంక్షేమ పథకాలు నిర్దేశిత సమయంలో తీసుకోలేక పోయిన వారికి తిరిగి వాటిని అందిస్తామన్నారు. అర్హత వున్నవారికి సంక్షేమ ఉంటుందన్నారు. ప్రతి ఏడాది జూన్, డిసెంబరు నెలల్లో కారణాంతరాల వలన అర్హత ఉన్న సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి లబ్ది కల్పిస్తామన్నారు. సమావేశంలో, సమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. ప్రతి కలెక్టర్, ఎస్పీ అవినీతి నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమం అందరికి అందించాలన్నారు. రైతులకోసం కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు అందుబాటులో నిలుస్తుందన్నారు. విత్తనం నుంచి పంట అమ్ముకునే వారికే కాకుండా విత్తనం వేసినా పండని పరిస్థితులు ఉన్నప్పుడు కరువు, వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం మనస్సు పెడుతుందన్నారు.

తొలిసారి వాణిజ్య పంటలైన పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాల (నాన్ సబ్సిడీ)ను కూడా ఆర్బీకెల ద్వారా రైతులకు సరఫరా చేసామన్నారు. రైతు ముంగిటకే ఉన్న సేవలు అందించాలని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించే దిశలో అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. స్థిరమైన(ఎస్‌డీజీ) అభివృద్ధి లక్ష్యాలు సాధన ఆధారంగా కలెక్టర్లకు మార్కులుంటాయన్నారు. గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేటాయించిన నిధుల వినియోగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో గడప, గడపకు మన ప్రభుత్వం నిర్వహించిన తరువాత నెల రోజుల్లో ప్రాధాన్యత పనులు మొదలు కావాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ - క్రాపింగ్ జాబితాలు ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలన్నారు. మనం అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా మే నెల కల్లా ఐదు లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో పేదలకు ఇళ్ళ పట్టాలు వచ్చే నెలలో అందించాలన్నారు. పేదలందరికి ఇళ్ళ కార్యక్రమానికి సంబంధించి ఎటువంటినిధులు కొరత లేదన్నారు. 2022-23ఆర్థికసంవత్సరంలో 10,200కోట్లు ఖర్చుచేసామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,810కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. ప్రతి కళాశాలలోను ఎస్‌ఈబీ టోల్ ఫ్రీనెంబరు ప్రదర్శించాలని సీఎంజగన్ అధికారులను ఆదేశించారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక సీఎస్ అజయ్‌జైన్, వైద్యఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మహిళా శిశుసంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, పాఠశాల విద్యాకమీషనర్ సురేష్‌కుమార్, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఏపీడీడీసీఎఫ్ ఎండీ అహ్మద్‌బాబు, పాఠశాల విద్యా కమీషనర్ కాటమనేని భాస్కర్‌చ వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ హరికిరణ్, సెర్ప్ సీఈవో ఏఎండి ఇంతియాజ్, ఆయా శాఖల అధి.కారులు పీఎస్ ప్రద్యుమ్న, కన్నబాబు, నివాస్, సూర్య కుమారి, శ్రీచక్రధర్‌బాబు, లక్ష్మీషా, డిఐజీ గోపినాథ్‌జెట్టి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



శుక్రవారం అమీన్‌పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఒంటిమిట్ట కోదండ రామస్వామి, కడప పెద్దదర్గాను సందర్శించిన గవర్నర్ నజీర్

### అమీన్‌పీర్ దర్గాను సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నా: గవర్నర్

**కడప, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం ప్రత్యేక విమానంలో కడప ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. మొదట ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయం ఎదుట అర్చకులు గవర్నర్‌కు మేళ తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం రంగ మండపంలో అర్చకులు గవర్నర్‌ను ఆశీర్వదించారు. జెఇఓ వీరబ్రహ్మం గవర్నర్‌కు తీర్థ ప్రసాదాలు అందించి ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం రోడ్డు మార్గంలో కడప చేరుకున్నారు. పెద్ద దర్గాను విచ్చేసిన గవర్నర్‌కు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, గవర్నర్ ముఖ్యకార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, కడప మేయర్ సురేష్ బాబు, కలెక్టర్ విజయ్ రామరాజు కలసి ప్రత్యేక చాదర్ నాలతో దర్గాలో పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

అంతకు ముందు దర్గా ప్రతినిధులు రాష్ట్ర గవర్నర్, అతిథులకు ప్రభుత్వ లాంచనాలతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గా విశిష్ఠత, చరిత్ర గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర కమిషనర్ సవీన్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, మిగతా అధికారులు పాల్గొన్నారు.

## కొత్త సిలబస్

≫ప్రశ్నలు వస్తాయి, మెయిన్స్‌లో రెండు పేపర్లు ఉండగా ఒక్కొక్కటి 150మార్కులు (మొత్తం 300) ఉంటుంది పేపర్-1లో ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర, భారత రాజ్యాంగం, పేపర్-2 లో భారతదేశ, ఏపీ ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల నుంచి ప్రశ్నలు అడగనున్నారు. గ్రూప్-2 సిలబస్‌లో మార్పు చేస్తామని గతంలో ఏపీపీఎస్సీ వెల్లడించింది. ప్రభుత్వం కూడా ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో గ్రూప్-2 రాత పరీక్షకు సంబంధించిన కొత్త సిలబస్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఈ మార్పు వలన అభ్యర్థులకు ఇతర పోటీ పరీక్షలకు సమగ్రవంతంగా సిద్ధకావడానికి వీలుంటుందని అభ్యర్థులు వ్యాఖ్యానిస్తున్నారు. సమగ్ర సిలబస్‌ను ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# అవినాష్ బెయిలుపై విచారణ జూన్ 5కు వాయిదా

≫ఈ విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని, సిబిఐ తన విధులు తాను నిర్వహించుకోవచ్చని ఆయన తెలిపారు. కనీ సం బెయిల్ పిటిషన్ తేలేవరకయినా అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయకుండా ఆపాలని, ఆఖరుకు రెండు వారాల సమయం అయినా ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తాము జోక్యం చేసుకోలేమని జడ్జి సురేందర్ స్పష్టం చేశారు. అయితే బెయి ల్ పిటిషన్‌పై తీర్పు ఇన్ని రోజులు రిజర్వ్‌లో వుంచడం బాగుండదని అత్యవసరం అయితే చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ను అభ్యర్థించాలని, వెకేషన్ బెంచ్‌కు మార్చుకో వచ్చని ఆయన సూచించారు. చీఫ్ జస్టిస్ ఎదుట కేసు అర్జన్సీ గురించి వివరిస్తే ఆయన నిర్ణయం తీసుకుంటారని జడ్జి సురేందర్ తెలిపారు. దీని తరువాత అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వద్దకు వెళ్లి ముందస్తు బెయిల్‌కోసం తమ అభ్యర్థనలను విన్నవించారు. అయితే చీఫ్‌జస్టిస్ కూడా దీనిపై ఇప్పటికిప్పుడు వాదనలు వినలేనని, ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా వున్నాయని వెల్లడించారు. కాగా అవినాష్‌రెడ్డి తరపు న్యాయవాదులు విచారణ వాయిదాపై ఉత్తర్వుల ప్రతికోరడంతో శుక్రవారంరాత్రి లేదా శనివారంఇస్తామని సిజె తెలిపారు.

**నాంపల్లి సిబిఐ కోర్టుకు హాజరైన వివేకా హత్య కేసు నిందితులు...విచారణ జూన్ రెండుకు వాయిదా:** ఇదిలావుండగా వివేకా హత్య కేసులో నిందితులుగా వున్న ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డిలు శుక్రవారం నాడు నాంపల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. దీనిపై విచారించిన కోర్టు తదుపరి విచారణను జూన్ రెండవ తేదీకి వాయిదా వేసింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:28/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 454275
2nd Prize Rs.7000/- 13419
3rd Prize Rs.3500/-
01654 09381 09426 34695 35339
51153 54277 72855 91259 92374
4th Prize Rs.200/-
0087 3530 3714 3851 4859 5723 7732
8081 8685 9484
5th Prize Rs.100/-
1049 1071 2521 3756 4079 4244 6526
7040 8003 8064
6th Prize Rs.50/-
0060 1727 3352 4755 6755 7955 9212
0206 1756 3364 4756 6781 7975 9350
0234 1937 3453 5024 6970 8159 9406
0302 1975 3510 5289 7261 8175 9529
0405 1984 3589 5634 7391 8213 9638
0432 2123 3815 5675 7468 8270 9676
0563 2300 4234 5855 7482 8552 9801
0589 2331 4249 5950 7484 8609 9814
0697 2570 4267 5954 7592 8620 9867
1014 2981 4314 6019 7686 8794 9940
1117 3049 4359 6089 7696 8923
1141 3061 4409 6309 7699 8940
1243 3220 4429 6418 7779 8962
1253 3244 4565 6524 7795 9154
1254 3315 4683 6642 7829 9184

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 138439
2nd Prize Rs.7000/- 59021
3rd Prize Rs.3500/-
00518 07521 12830 38806 42076
51952 68326 72160 74535 90968
4th Prize Rs.200/-
1456 1460 2375 2761 4241 6490 7128
7610 8309 9582
5th Prize Rs.100/-
0389 0676 4271 5335 5635 6006 6106
6228 6229 9813
6th Prize Rs.50/-
0032 1695 2959 4310 6161 7126 9313
0108 1848 3038 4676 6529 7523 9337
0234 1870 3052 4703 6585 7876 9573
0243 2182 3099 4864 6717 7908 9658
0325 2273 3123 4943 6725 8025 9712
0377 2303 3321 5167 6729 8088 9765
0579 2446 3421 5280 6767 8128 9799
0620 2470 3422 5497 6773 8369 9877
0785 2593 3424 5744 6803 8461 9929
0914 2617 3561 5766 6832 8472 9995
0942 2674 3673 5772 6861 8904
0965 2681 3826 5786 6918 8915
1171 2723 3958 5867 6965 9229
1224 2759 4061 5874 7029 9249
1562 2802 4154 6155 7038 9291

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:28/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 697568
2nd Prize Rs.7000/- 43748
3rd Prize Rs.3500/-
18646 24867 30626 35015 35179
47063 57872 66107 66332 74094
4th Prize Rs.200/-
0055 1485 3192 3272 4532 7020 7625
8550 9899 9919
5th Prize Rs.100/-
0122 0183 0286 1731 2360 2755 5651
6265 7508 7756
6th Prize Rs.50/-
0106 1599 2593 4219 5900 7137 8448
0282 1878 2687 4310 5903 7186 8478
0472 1952 2732 4443 5997 7240 8625
0595 2081 2805 4519 6093 7465 8682
0774 2138 2861 4524 6104 7669 8684
0848 2287 3084 4708 6201 7672 8878
0870 2297 3285 4715 6239 7708 9193
0876 2305 3302 4773 6406 7740 9384
0931 2329 3349 4789 6533 7746 9853
1072 2423 3439 5162 6644 7773 9938
1244 2461 3607 5170 6790 7842
1271 2494 3738 5230 7001 8024
1291 2508 3785 5306 7052 8377
1460 2513 3963 5511 7110 8382
1489 2515 4153 5733 7134 8434

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 393541
2nd Prize Rs.7000/- 84286
3rd Prize Rs.3500/-
08933 14965 34868 37598 37860
42199 77396 77843 92882 97802
4th Prize Rs.200/-
0988 1147 1187 2795 4128 4497 5532
7136 7395 8559
5th Prize Rs.100/-
0861 1327 1414 2599 3847 4020 4409
4983 7785 8979
6th Prize Rs.50/-
0153 1523 3003 4194 5428 7256 8662
0247 1694 3026 4247 5932 7282 8686
0384 1822 3040 4303 5957 7283 8938
0450 1917 3046 4379 5971 7363 8970
0619 2089 3060 4606 6016 7391 9078
0642 2385 3322 4706 6231 7555 9140
0668 2393 3436 4763 6258 7564 9225
0770 2465 3542 4769 6291 7738 9589
0814 2595 3631 4816 6329 8005 9861
0825 2712 3741 5006 6334 8153 9890
0914 2744 3897 5126 6399 8209
1208 2847 3901 5282 6473 8269
1338 2922 3988 5340 6555 8467
1502 2924 4005 5376 6581 8548
1512 2991 4158 5410 6910 8560

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:28/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 739426
2nd Prize Rs.7000/- 19204
3rd Prize Rs.3500/-
16041 25132 35347 45923 50782
52841 55737 63133 74352 82947
4th Prize Rs.200/-
0282 1758 2209 2213 3363 5205 7865
8362 8887 8903
5th Prize Rs.100/-
0388 0492 0783 2605 2654 3326 5908
7254 7973 8116
6th Prize Rs.50/-
0029 1336 2661 4065 6096 7902 8878
0049 1360 2735 4073 6162 7962 8901
0090 1391 2922 4268 6229 7967 9057
0190 1443 3007 4290 6272 8103 9094
0194 1560 3200 4478 6457 8121 9391
0205 1610 3241 4671 6601 8143 9470
0296 1614 3242 4845 6778 8218 9503
0509 1682 3317 5217 6797 8262 9508
0649 1833 3349 5248 6973 8486 9678
0760 1939 3353 5251 6995 8509 9836
0786 2121 3600 5337 7328 8544
1022 2207 3653 5432 7413 8627
1023 2280 3659 5515 7487 8741
1068 2329 3748 5812 7550 8809
1227 2528 3852 6051 7737 8815

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 274694
2nd Prize Rs.7000/- 05954
3rd Prize Rs.3500/-
08957 21824 22669 50196 51436
63419 78733 84102 92729 98526
4th Prize Rs.200/-
0540 1085 1758 3450 3965 4685 5984
6828 7030 7221
5th Prize Rs.100/-
1211 1915 2136 2833 3375 3907 4304
5218 6514 9956
6th Prize Rs.50/-
0226 2429 3808 5182 6888 8397 9618
0305 2842 3852 5331 6901 8511 9708
0368 2849 3858 5390 6912 8518 9792
0401 2997 3862 5452 6942 8611 9830
0755 3035 3897 5608 7006 8632 9846
0785 3037 3911 5717 7021 8813 9906
0795 3108 4007 5758 7035 8816 9907
1136 3268 4134 5856 7051 8878 9913
1205 3327 4523 5930 7055 9001 9932
1329 3342 4644 5965 7461 9090 9977
1526 3439 4761 5994 7834 9178
1622 3534 4877 6510 7962 9182
1888 3571 4992 6662 8096 9192
2190 3708 5027 6794 8105 9413
2223 3773 5147 6881 8322 9577

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:28/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 192189
2nd Prize Rs.7000/- 10231
3rd Prize Rs.3500/-
02497 17618 36412 51926 53409
68696 76335 81843 92828 99469
4th Prize Rs.200/-
0573 1358 1552 1773 4013 4391 5598
8035 9122 9512
5th Prize Rs.100/-
0037 0418 0463 0785 1015 1151 2725
3053 8314 9916
6th Prize Rs.50/-
0131 1564 3312 5032 6466 7519 8877
0307 1647 3574 5063 6519 7590 9022
0430 1857 3641 5105 6552 7641 9181
0503 1987 3719 5129 6578 7668 9205
0618 2188 3941 5185 6656 7679 9384
0659 2202 4002 5238 6679 7715 9389
0695 2221 4177 5555 6768 7811 9397
0739 2314 4181 5593 6799 7888 9436
0832 2467 4295 5652 6897 7931 9496
0867 2512 4348 5859 7065 8235 9746
0884 2527 4473 5883 7068 8291
0973 2928 4496 6067 7136 8411
1114 3036 4660 6074 7313 8602
1134 3052 4690 6199 7446 8801
1157 3128 4921 6214 7506 8804

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 479950
2nd Prize Rs.7000/- 99102
3rd Prize Rs.3500/-
05168 15960 26689 32362 38928
50188 61696 81282 96442 97643
4th Prize Rs.200/-
0205 0521 1939 2030 2875 3312 5376
5509 7246 8984
5th Prize Rs.100/-
0004 2594 3910 4108 4489 4659 6245
7434 8569 9005
6th Prize Rs.50/-
0031 1777 3681 4868 6005 7277 8963
0048 1809 3730 4976 6059 7423 9028
0102 2120 3759 5112 6077 7794 9058
0463 2234 3785 5199 6186 7905 9313
0524 2331 3884 5381 6291 8236 9403
0572 2344 4061 5435 6356 8340 9561
0762 2404 4070 5559 6520 8394 9622
1012 2603 4180 5565 6538 8627 9676
1118 2635 4280 5586 6830 8779 9813
1263 2901 4364 5668 6904 8851 9938
1549 2907 4395 5785 6946 8867
1637 2938 4527 5859 7019 8901
1684 2974 4671 5914 7096 8906
1713 3106 4719 5936 7107 8915
1733 3479 4857 5966 7115 8934

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:28/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 975645
2nd Prize Rs.7000/- 84784
3rd Prize Rs.3500/-
06264 37175 41069 51495 55118
65897 68298 82687 84257 90343
4th Prize Rs.200/-
0577 2756 2881 3095 3865 4091 4870
8396 9507 9581
5th Prize Rs.100/-
0369 1806 1910 2492 2922 3487 3663
5667 7129 7909
6th Prize Rs.50/-
0077 1576 2814 4750 5704 7534 9182
0081 1656 2822 4832 6070 7712 9221
0183 1663 2853 5008 6079 7735 9236
0203 1709 2959 5038 6229 7771 9411
0439 1842 3126 5069 6356 7789 9473
0488 1923 3324 5183 6396 8004 9573
0514 2021 3563 5249 6418 8179 9857
0569 2085 3701 5270 6539 8187 9912
0622 2124 3709 5273 6563 8402 9965
0653 2248 3814 5345 6674 8445 9986
0934 2326 4223 5516 6792 8551
1241 2353 4285 5518 6956 8571
1328 2360 4374 5539 7358 8675
1330 2628 4586 5543 7390 8732
1361 2777 4605 5607 7533 8820

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 737297
2nd Prize Rs.7000/- 67864
3rd Prize Rs.3500/-
00610 05604 07545 27592 48898
50252 70169 76453 82705 85273
4th Prize Rs.200/-
0345 0959 2392 2966 3116 3471 5392
5771 7067 8676
5th Prize Rs.100/-
0663 2689 2819 2969 5596 6807 8760
8996 9637 9992
6th Prize Rs.50/-
0007 1336 2828 3726 5601 6486 8582
0088 1344 2929 3764 5666 6544 8677
0452 1380 2980 3839 5688 6687 8753
0499 1520 3083 3843 5780 6695 8786
0662 1528 3095 3883 5812 6823 9028
0699 1585 3126 3888 5864 6824 9491
0723 1624 3318 4588 5950 7115 9523
0733 1633 3367 4632 5979 7280 9718
0885 1689 3422 4713 5983 7392 9739
0962 1933 3423 5095 6101 7684 9985
0985 2027 3461 5232 6152 7872
1005 2059 3479 5271 6174 7937
1039 2222 3605 5294 6226 8106
1085 2379 3610 5367 6309 8272
1317 2672 3669 5497 6350 8560

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:28/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 625904
2nd Prize Rs.7000/- 36447
3rd Prize Rs.3500/-
14548 25303 36208 47197 58401
58734 69419 71824 82725 93330
4th Prize Rs.200/-
0474 1348 2019 3321 3706 5576 6855
6858 6936 6986
5th Prize Rs.100/-
1217 3859 4342 5332 5686 5738 6813
6999 7932 8190
6th Prize Rs.50/-
0009 1372 3188 4104 5368 7223 9130
0069 1422 3191 4134 5507 7237 9227
0338 1543 3258 4138 5541 7376 9262
0343 1683 3401 4199 5711 7419 9348
0365 1831 3477 4235 5757 7507 9376
0525 2109 3479 4318 5782 7516 9458
0701 2169 3522 4367 5854 7568 9657
0740 2213 3682 4639 5935 7577 9723
0986 2314 3725 4657 6197 7791 9747
1016 2400 3766 4978 6296 8067 9979
1025 2479 3822 5097 6371 8126
1033 2516 3874 5189 6510 8341
1167 2568 3883 5243 6603 8443
1285 2631 3895 5302 6958 8461
1369 3051 4005 5340 7096 8494

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 357504
2nd Prize Rs.7000/- 92810
3rd Prize Rs.3500/-
13403 24612 35114 46315 57216
57673 68528 79429 81578 92250
4th Prize Rs.200/-
0027 2076 4338 5537 6864 7581 8342
8798 8881 9045
5th Prize Rs.100/-
1987 2669 3342 4232 4883 4961 5235
6053 7489 7491
6th Prize Rs.50/-
0023 0964 2777 4106 5372 7644 8927
0104 0969 2831 4230 5441 7670 8956
0118 1155 2939 4234 6033 7690 9009
0189 1272 3040 4271 6097 7695 9148
0303 1662 3072 4334 6214 7766 9227
0362 1698 3084 4441 6228 7812 9275
0558 1737 3123 4445 6235 7929 9336
0606 1844 3137 4596 6322 8081 9366
0648 1866 3190 4671 6469 8103 9636
0743 1898 3199 4695 6482 8365 9754
0751 2579 3356 4845 6812 8563
0766 2586 3387 5046 6848 8603
0837 2614 3457 5138 6965 8712
0918 2623 3718 5168 7208 8835
0929 2665 4043 5279 7313 8861

# కృషి, పట్టుదల,ధైర్యం పోతపోసిన ఎన్టీఆర్

≫ చేసిన ప్రసంగాలు ఒక పుస్తకంగా, ఆయన ప్రజలను చైతన్య పరుస్తూ చేసిన ప్రసంగాలతో మరో పుస్తకాన్ని తీసుకుని వచ్చారు. ఈ రెండు పుస్తకాలను సూపర్ స్టార్ రజనీకాంత్ ఆవిష్కరించారు. తొలి ప్రతిని బాలకృష్ణకు, మలి ప్రతిని చంద్రబాబుకు అందజేసారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ దేశం గర్వించదగిన మహా నేత ఎన్టీఆర్ అన్నారు. ఆయన నటజీవితంలోను, రాజకీయ జీవితంలోను అద్భుతాలను సాధించారన్నారు. ప్రజలచేత నటుడుగా నిజమైన కథానాయకునిగా అన్పించుకున్న ఎన్టీఆర్ రాజకీయాల్లో, పరిపాలనా రంగంలో తీసుకుని వచ్చిన మార్పులు అపూర్వమైన్నారు. ఎన్టీఆర్ వంటి మహానీయుడు, యుగపురుషుని శతజయంతి ఉత్సవాల అంకుర్పాణ సభలకు తనను ముఖ్య అతిథిగా తనను ఆహ్వానించిన నందమూరి బాలకృష్ణకు, చంద్రబాబు నాయుడికి ఇతర కుటుంబసభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎన్టీఆర్‌పై ఉన్న అభిమానంతో ఈ సభకు భారీగా అభిమానులు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్దసభను చూస్తుంటే రాజకీయం గురించి మాట్లాడాలని ఉందన్నారు. అయితే అనుభవం వద్దని ఆపుతోందన్నారు. ఇటువంటి పెద్దవేడుకల్లో తాను తెలుగు మాట్లాడి చాలా రోజులందన్నారు. ఏదైనా తప్పుగా మాట్లాడితే క్షమించాలన్నారు. ఎలామాట్లాడాలో జ్ఞానం చెబుతుందన్నారు. ఎంత సేపు మాట్లాడాలనేది సభ చెబుతుందన్నారు. ఏం మాట్లాడకూడదో అనుభవం చెబుతుందన్నారు. రాజకీయాలకు సంబంధించి చెవిటి కప్ప పిట్టకథను ఆయన చెప్పారు. పేదల పక్షనా నిలిచిన ఎన్టీఆర్ వారి సంక్షేమానికి అనేకపథకాలను అమలు చేసారన్నారు. ఒడిదుడుకుల్లోను ఆయన నిలద్రొక్కుని అనేక విజయాలను సాధించారన్నారు. కృషిపట్టుదల ఆయనలో ఉందన్నారు. ఎన్టీఆర్ పాతాళ భైరవి తనకు ప్రేరణ అన్నారు. అందుకే భైరవి అనేచిత్రం తొలి దశలో నటించాన్నారు. శ్రీకృష్ణ పాండవీయలో ఎన్టీఆర్ దుర్యోధన పాత్ర తనను ప్రభావితం చేసిందన్నారు. చంద్రబాబుతో తనకు మూడు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. తన మిత్రుడు మోహన్ బాబు ఆయనను పరిచయం చేస్తూ భవిష్యత్తులో మంచి నేతగా చంద్రబాబుగా ఎదుగుతారని చెప్పాడన్నారు. తాము భావించినట్లుగానే ఆయన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవగాహనతో రాణించగల సమర్థుడన్నారు. ఆయన ఎంతో ముందుచూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసారన్నారు. హైదరాబాద్‌లో ఆయన ఐటి రంగానికి బీజం వేసారన్నారు. బిల్‌గ్రేట్స్ వంటి వారి కలిసి రాష్ట్రంలోఐటి పరిశ్రమలు స్థాపించినందునే చంద్రబాబును ఇతర రాష్ట్రాలు గుర్తించాయన్నారు. తాను రాజకీయాలు మాట్లాడటం లేదన్నారు. తన మిత్రుడు చంద్రబాబు గురించి ప్రస్తావించాలంటే నాలుగు మాటలు చెప్పాలన్నారు విజన్ ఉన్న చంద్రబాబుకు మంచి భవిష్యత్తు ఉం దన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తన తండ్రి నడయాడిన ప్రాంతంలో ఈ వేడుక నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆయనకు కొడుకుగా పుట్టడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆయన నటన గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదన్నారు. పౌరాణిక, సాంఘిక, సామాజిక చిత్రాల్లో ఆయన నటనకు కళామతల్లి సంతోషించిందన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పుడుతెలుగుదేశం పార్టీ స్థాపించి రాజకీయ చైతన్యం తీసుకుని వచ్చార న్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. దేశంలోనే మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారన్నారు. కిలో బియ్యం రూ.రెండుకు ఇచ్చిన ఘనత నందమూరి తారక రామారావుదన్నారు. పలు కుటుంబాలు కల్పిస్తూ, జనతా వస్త్రాలు పంపిణీ చేసారన్నారు. వృద్ధులకు పెన్షన్ ,పక్కా,ఇళ్ళు, వారికి రూ.50కే విద్యుత్తు అందించారన్నారు. భూమిశిస్తు రద్దు చేసారన్నారు. తాలుకా వ్యవస్థను తీసివేసి, మండల వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజల వద్దకు పాలనను తీసుకుని వెళ్ళినఘనుడన్నారు. విపక్షనేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సంస్కరణలకు ఆద్యుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని విశ్వవ్యాప్తంగా నిలిపిన ఘనత ఆయనదన్నారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలనే ఇతరులు అనుసరిస్తున్నారన్నారు. చంద్రబాబు కేంద్రం భారతరత్నను ప్రకటించాలన్నారు. రజనీ కాంత్ మానవత్వం ఉన్న వ్యక్తి అన్నారు. మంచికి అండగా నిలుస్తారన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో మళ్ళీప్రజాపాలన వస్తుందన్నారు. ఎన్టీఆర్ కుమార్తె నారా లోకేశ్వరి మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిచ్చిన సంస్కర్త తన తండ్రి అన్నారు. ఆయన కుమార్తెగా పుట్టడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కమిటీనాయకుడు తొండెపు దశరద్ జనార్ధన్, ఎన్టీఆర్‌ను తనరచనల ద్వారా ఉత్తరాదికి పరిచయంచేసి సీనియర్‌పాత్రికేయుడు వెంకటనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ పేపర్ లీక్

≫రాస్తే... కష్టపడి చదువుకున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని చెప్తున్నారు. ఈ విషయాన్ని హెల్త్‌వర్సిటీ విచారణ కమిటీని వేసి విషయం బయటకు రాకుండా సర్దుబాటు చేసే ప్రయత్నం చేసింది. ఈ విషయానికి సంబంధించి పూర్వపరాల్లోకివెళితే రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 25వ తేదీ నుంచి ఎంబిబిఎస్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. అందులో 25వ తేదీ అనాటమీ పేపర్-1 పరీక్ష జరగగా, 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష నిర్వహించారు. రెండు ప్రైవేటు కళాశాలలతో పాటు కర్నూలు మెడికల్ కళాశాలకు సంబంధించి కర్నూలు నగరంలో ఎగ్జామినేషన్ సెంటర్ ఇచ్చారు. దీంతో 135 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్ష రాస్తున్నారు. పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వచ్చిన డా.చక్రపాణి పేపర్లు లీక్ చేశారు. 25వ తేదీ ఇన్విజిలేటర్‌గా వెళ్లిన ఆయన తన మొబైల్ ఫోన్లో ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసుకున్నాడు. ఆ ఫోటోను ఆన్‌లైన్‌లో పంపించాడా? లేక బ్లూటూత్, స్క్రీన్ షాట్‌ల ద్వారా ఆఫ్‌లైన్‌లో పంపించాడా? తెలియదు మొత్తానికి అనాటమీ పేపర్ వన్ దిగ్విజయంగా బయటకు వెళ్లిపోయింది. అదే పరిస్థితి 27వ తేదీ అనాటమీ పేపర్-2 పరీక్ష రోజున కూడా జరిగింది. అప్పుడు దొరికిపోయాడు.

అతను సెల్ ఫోన్ ఎగ్జామ్ హాల్లోకి వెళ్లే ముందు డిపాజిట్ చేయకుండా ఎగ్జామ్ ప్రారంభమైన తర్వాత కొద్దిసేపటికి వచ్చి సెల్ఫోన్ డిపాజిట్ చేసే ప్రయత్నం చేశాడు. దీంతో అక్కడి సూపర్వైజర్లు ఆయన ఫోన్ తీసుకొని చెక్ చేశారు. అందులో అనాటమీ పేపర్-1, పేపర్-2 పరీక్ష పేపర్ల ఫోటోలు ఉన్నాయి. విషయం తెలుసుకున్న ప్రిన్సిపల్, అబ్జర్వర్ అక్కడికి చేరుకొని మొబైల్ ఫోన్ను తీసేసుకుని సదరు డాక్టర్ చక్రపాణిని పంపించి వేశారు. అనంతరం విషయం హెల్త్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌తో పాటు ఇతర అధికారులకు తెలిపారు. అయితే విషయం బయటకు రాకుండా 27వ తేదీ మూసేశారు. అయితే విషయం మీడియాకు తెలిసిపోయింది. దీంతో గురువారం మీడియా ప్రతినిధులు కర్నూలు మెడికల్ కళాశాలకు చేరుకున్నారు. అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు. చివరకు కొందరువిలేకరులు ప్రిన్సిపల్ రూమ్‌లోకి దూసుకువెళ్ళగా స్పందించిన చిన్నపాటి ప్రెస్‌మీట్ నిర్వహించారు. పేపర్ లీక్ అయిందన్న విషయంపై వారు స్పష్టత ఇవ్వలేదు. కానీ ఎగ్జామ్ సెంటర్లో డ్యూటీ చేసిన చక్రపాణి అందరితోపాటు పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు సెల్ఫోన్ డిపాజిట్ చేయలేదని, ఆయన సెల్‌ఫోన్‌ను పరిశీలించగా అందులో అనాటమీ పేపం-1, పేపర్-2 ఫోటోలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయంపై హెల్త్‌యూనివర్సిటీ అధికారులకు తెలియజేయగా వారు ఒక కమిటీ వేశారని, కమిటీ విచారణ జరుపుతుందని, నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్ మీడియాకు వివరణఇచ్చారు. కాగా ఎగ్జామినేషన్ సెంటర్లో ఫోటో తీసిన ఫోటో ఆధారంగా పరీక్ష సమయంలోనే జవాబులు విద్యార్థులకు చేరిపోయి ఉంటాయని దాంతో కాపీయింగ్‌చేసి ఉండవచ్చునని విద్యార్థులు అనుమానిస్తున్నారు. వర్సిటీఅధికారులు ప్రతిష్టకు పోకుండా వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని సదరుపరీక్షలు రెండు మళ్లీనిర్వహించాలని కొందరు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# తెలంగాణలో కొత్తగా 46 కరోనా కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 46 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,562పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5732 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,88,047మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,101 మంది కోలుకోగా (99.47శాతం) శుక్రవారం 55 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 350కు చేరింది. శుక్రవారం జిహెచ్ఎంసి పరిధిలో 18 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## వారం - వర్జ్యం

**29-4-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
నవమి సా.04-50; ఆశ్లేష ఉ.11-37
వర్జ్యం రా.12-53 ల 02-39
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ఖర్చులు అధికం. సహనం అలవరచుకోండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అధికంగా ఖర్చు చేస్తారు. వ్యాపారులకు లాభం.

**సింహం:** దంపతుల మధ్య సఖ్యత ఏర్పడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి. అకారణంగా చింతిస్తారు.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం మీదే. కళాకారులకు సన్మాన యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ఆర్థికంగా సంతృప్తికరం. ప్రతికూలతలున్నా పనులు పూర్తి.

**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# సిఎం పర్యటనకు విస్తృత బందోబస్తు

## భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ దీపిక

**విజయనగరం, ఏప్రిల్28 ప్రభాతవార్త :** జిల్లాలోని భోగాపు రంలో మే 3న నూతనంగా నిర్మించనున్న విమానాశ్రయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక శుక్రవారం తెలిపారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటనకు చేపట్ట నున్న బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, అధికా రులకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ దీపిక మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా అన్ని భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో హెలిప్యాడ్, మీటింగు స్థలం ఉన్నందున జాతీయ రహదారిపై వాహనాల రాక, పోకలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందుకుగాను ప్రత్యేకంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, పార్కింగు స్థలాల వద్ద ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని, అధికారులను నియమించడంతో పాటు, పర్యవేక్షించేందుకు ఉన్నత స్థాయి పోలీసు అధికారిని నియ మించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొనేందుకు వచ్చే ముఖ్య వ్యక్తుల వాహనాలకు, ప్రజలకు వేరు, వేరుగా పార్కింగు స్థలాలను కేటాయించామన్నారు. ముఖ్యమైన వ్యక్తుల వాహనాలకు కేటాయించిన పార్కింగు స్థలాల్లో వారి వాహనాలను మాత్రమే అనుమతించాలని అధికారులను ఆదేశించారు. సభా స్థలం వద్ద బ్యారికేడింగు పటిష్టంగా ఏర్పాటు చేసే విధంగా సంబంధిత ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది నిర్వహించాల్సిన విధు లను, చేపట్టాల్సిన భద్రతా చర్యలను సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించాల్సిన ప్రాంతాలను, సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగు స్థలాలను సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా సందర్శించాలని, నిర్వహించాల్సిన భద్రతా విధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ, ఎస్పీ సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, ట్రాఫిక్ డిఎస్పీ ఎల్.మోహనరావు, డిటిసి డిఎస్పీ వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, సిఐలు విజయనాథ్, జి.రాంబాబు, ఇ.నర్సింహమూర్తి, జె.మురళి, బి.వెంకటరావు, సి.హెచ్.లక్ష్మణరావు, టి.వి.తిరుపతిరావు, రాజశేఖర్, జి. సంజీవరావు,ఎం.నాగేశ్వరరావు, ఎస్.తిరుమలరావు, సింహాద్రి నాయుడు, ఎల్.అప్పలనాయుడు, కె.రవికుమార్, హెచ్. ఉపేంద్ర,ఎం.బుచ్చిరాజు, బి.నాగేశ్వరరావు, ఎస్.బాల సూర్యా రావు, ఆర్ఐ రమణమూర్తి, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శుక్రవారం జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ ఎం.దీపిక

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహించడం దురదృష్టకరం: మంత్రి రోజా



**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శత జయంతి ఉత్సవాలను చంద్రబాబు నిర్వహిం చడం దురదృష్టకరమని పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా దరణతో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్‌ను వెన్ను పోటుపొడిచి అధికారంలోకి వచ్చిన ఘనుడు చంద్ర బాబు అన్నారు.ఏకంగా ఆయనను పార్టీ నుంచి పంపించేసారన్నారు. ఇప్పుడు అదే చంద్రబాబు ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించడం చూస్తుంటే ఆయన ఎం తకైనా దిగజారుతాడన్పిస్తుందన్నారు. తడిగుడ్డతో గొంతు కోసే నైజం చంద్ర బాబుదన్నారు. చంద్రబాబు చేష్టలకు ఎన్టీఆర్ ఆత్మ ఎంత క్షోభిస్తోందోన న్నారు. అవ సరానికి ఎలాంటి నీచానికైనా దిగజారే వ్యక్తి రాజ కీయాల్లో చంద్రబాబు ఒక్కరేనన్నారు.ప్రస్తుతం చం ద్రబాబు ప్రధాని మోడీపై కపట ప్రేమను చూపిస్తు న్నారన్నారు. భార్యని కుడా చూసుకోలేనోడు దేశాన్ని ఏం ఉద్ధరిస్తాడని ప్రధాన మంత్రి నరేంద్రమోడీని చంద్ర బాబు తిట్టారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేకుండా ప్యాకేజీకి ఒప్పుకుని వచ్చిన చంద్రబాబు ఇప్పుడు ప్రత్యేక హోదా కోసం ప్రధానితో విభేదించినట్లు మాట మార్చడం చోద్యంగా ఉందన్నారు. జాతీయ మీడియాలో మోడీ విజన్ సూపర్ అని మాట్లాడుతున్నారన్నారు. నాలుక మడవడంలో చంద్రబాబు మంచి దిట్టన్నారు. చంద్రబాబు ఇప్పుడు ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళల పట్ల కపటప్రేమ చూపిస్తున్నాడన్నారు.ఆయన ఆయా వర్గాలను మోసగించిన తీరు వారుఎప్పటికి మరిచిపోరన్నారు.సిఎం జగన్ పట్ల ప్రజలు పూర్తి నమ్మ కంతో ఉన్నారన్న విషయం మొన్నటి మెగా సర్వేలో స్పష్టమైందన్నారు.



## సిఎం సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్

**విజయనగరం (భోగాపురం) ఏప్రిల్ 28ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి జిల్లా పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహిం చాలని అధికారులను జెడ్పీ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఈ పర్యటన జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమని, ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్పీ దీపిక, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సీఎం సభాస్థలిని శుక్రవారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్, అక్కడి నుంచి సభాస్థలికి చేరుకొనే మార్గాన్ని, శిలాఫలకాలు, భూమిపూజ, జీఎమ్మార్ ఎక్స్పీరియన్స్ సెంటర్, వేదిక, బారికేడింగ్, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై సంభందిత అధికారులతో చర్చించారు. పలు సూచనలు చేశారు.రాష్ట్రానికే తలమానికమైన భోగాపురం విమానాశ్రయం, మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నింపే ఫిష్ లాండింగ్ సెంటర్, సాగు త్రాగు నీటి అవసరాలను తీర్చే ప్రతిష్టాత్మక తారకరామ తీర్థసాగర్ పనులను ముఖ్య మంత్రి ప్రారంభిస్తున్నందున, వాటి విశిష్టతలు తెలిపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పర్యటనలో జడ్పీ సిఈఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, ఆర్డీవో ఎం.వి.సూర్యకళ, ట్రాన్స్ కో ఎస్ఈ నాగేశ్వరావు, మత్స్య శాఖ డిడి నిర్మలకుమారి, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, డిపివో శ్రీధర్, మున్సి పల్ కమిషనర్ శ్రీరాములనాయుడు, డిఆర్డిఎ పిడి కళ్యాణ చక్రవర్తి, మెప్మా పిడిసుధాకర రావు, ఎస్డిసిలు పద్మలత, సుదర్శన దొర, వెంకటేశ్వరరావు, ఐవిడీస్ పిడి శాంతకుమారి తదితర అధికారులు పాల్గొన్నారు.




చిరుధాన్యాల వంటకాన్ని కలెక్టర్‌కు తినిపిస్తున్న దృశ్యం

# చిరుధాన్యాలతో ఆరోగ్యం: కలెక్టర్ గౌతమి

### వారానికి ఒక రోజు మిల్లెట్ డే ప్రకటించుకోండి

### బిపి, షుగర్ వాళ్లకు మిల్లెట్స్ ఎంతో ఉపయోగం

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆరోగ్యకరమైన జీవితానికి అవసరమైన పోషకాలు అందించే చిరు ధాన్యాలు చిరుధాన్యాలు అని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అన్నారు. స్థానిక పంగల్ రోడ్డు వద్దనున్న టిటిడిసిలో నిర్వహించిన మిల్లెట్ మహోత్సవ్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమా వేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశం చిరుధాన్యాల పుట్టినిల్లు అన్నారు. అయితే చిరుధాన్యాలకు ప్రజలు దూరం కావడం వల్ల ప్రతి పది మందిలో నలుగురు బిపి, షుగర్‌లతో బాధపడే పరిస్థితి వచ్చిందని, గతంలో కంటే ఎక్కువగారక్తహీనత నేడు మహిళల్లో కనిపిస్తోందని అన్నారు. ఈ సమస్య లకు చిరుధాన్యాలే పరిష్కారమన్నారు. ప్రజలు వారంలో ఒకరోజు మిల్లెట్ డే గా కేటాయించుకుని కేవలం చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మాత్రమే తినడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. చిరుధాన్యాలను పండించడం ఆర్థికంగా రైతులకు, ఆరోగ్యపరంగా ప్రజలకు, ప్రకృతికి కూడా మంచిదన్నారు. మిల్లెట్ మహోత్సవ్‌లోని స్టాళ్లలో చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మూడున్నర ఎకరాలలో 8 క్వింటాళ్ల అండుకొర్రలు పండించిన రైతు రాజశేఖర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డిపిఎం లక్ష్మానాయక్, ఎల్డీఎం నాగరాజరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, శాస్త్రవేత్తలు సహదేవరెడ్డి, పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# ఎఎన్‌యు కీర్తి విశ్వవ్యాప్తం కావాలి

### జెఎన్‌టియు హెచ్, పూర్వ విసి ఆచార్య డి.ఎన్.రెడ్డి

### వర్సిటీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం



పూర్వ డిఆర్‌డిఓ చైర్మన్ ఆచార్య డి.ఎన్.రెడ్డిని సన్మానిస్తున్న ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్28, ప్రభాత వార్త:** వర్సిటీ దినదినాభివృద్ధి ద్వారా వస్తున్న కీర్తిప్ర తిష్టలు విశ్వవ్యాప్తం కావాలని జెఎన్‌టియు మాజీ వీసీ, డిఆర్‌డిఓ పూర్వ చైర్మన్, పూర్వ యూజిసి సభ్యులు ఆచార్య డి.ఎన్.రెడ్డి సూచించారు. శుక్రవారం వర్సి టీలో ప్లానింగ్ అండ్ మానిటరింగ్ బోర్డ్ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఆచార్యడి. ఎన్.రెడ్డి మాట్లాడుతూ వర్సిటీ పురోగతి నిరంతరం కొనసాగా లని అన్నారు. జాతీయ నూతన విద్యావిధానం ద్వారా వేగంగా విద్యా విషయక అంశాలపై కొత్త అంశాలు బోదనలోకి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా డిజిట లైజేషన్ వినియోగంలో ఉన్న అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని తెలియజేశారు. కేంద్ర విద్యాశాఖ అందించే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకును ఏవిధంగా మెరు గుపర్చుకోవాలి, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడి టేషన్ కౌన్సిల్ (నాక్) నుంచి మంచి గ్రేడును పొం దడం, అలాగే యూనివర్సిటీ సాధిస్తున్న ప్రపంచస్థాయి ర్యాంకులను ఏవిధంగా మెరుగుపర్చుకోవాలి అనే అంశాలపై చర్చించారు. కమ్యూనిటీ సోషల్ రెస్పా న్సిబులిటీ నుంచి నిధుల సమీకరణకు ఉన్న అవకా శాలను వివరిస్తూ విలువైన సూచనలు చేశారు. ఆయన సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకుని వర్సిటీ ఉన్నతికి, విశ్వవ్యాప్త కీర్తికి నిరంతరం కృషిచేస్తామని వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ అన్నారు.

ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, సిడిఇ డైరెక్టర్ బట్టు నాగరాజు, పీజీ పరీక్షల కోఆర్డి నేటర్ ఉదయకుమార్, పాలకమండలి సభ్యురాలు సరస్వతీ రాజు అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శివయ్యకు చిన్నకొటాయ్ ఉత్సవం

### మే 4 నుంచి ధారాపాత్ర



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో నిర్వహించే ఉత్సవాలు,సేవలు భిన్నంగా ఉం టాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 29నుంచి స్వామి అమ్మవార్లకు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహించబడు తుందని ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు శుక్రవారం వివ రించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లతోపాటు అను బంధంగా ఉన్న పరివార దేవతలకు కూడా నిత్యం ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. శ్రీరామనవమి సంద ర్భంగా ఆలయంలో పెద్దకొటాయ్ ఉత్సవాలను పది రోజుల పాటు నిర్వహిస్తారు. వేసవిలో స్వామి అమ్మవార్లకు వారం రోజుల పాటు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహిస్తారు.ఈ ఏడాది శోభాకృత్ నామ సంవత్సరం చిన్న కొటాయ్ ఉత్సవం ఈ నెల 29 నుంచి మే 5వరకు నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం ప్రతి రోజూ 5.30గంటలకు ఈ ఉత్సవం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి గ్రామోత్సవంగా ఆలయ ఆవరణలోని పొగడ చెట్టు కిందకు తీసుకువస్తారు.అక్కడ వట్టివేళ్ళతో పందిళ్ళు, పరదాలు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్వామి అమ్మవార్లకు సేవలందించి అభిషేకాలు, అనంతరం మూడు ప్రదక్షిణలు జరిపి దీపా రాధన,హారతులు అందించి ఆల యానికి చేర్చబడు తుంద న్నారు.మే 5న గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు.

**4 నుంచి డొల్లు కత్తెర :శివయ్యకు ధారా పాత్ర:** సంప్రదాయాలు, సం స్కతికి నిదర్శనమైన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో మే నెల 4 నుంచి డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారి సాగర్‌బాబు తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరం వైశాఖ చిత్త శుద్ధి చవితి బుధవారం రాత్రి 12.23 గంటలకు డొల్లు కత్తిర ప్రారంభం కానున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని మూల విరాట్టుకు పై భాగాన ధారా పాత్ర నేలకొల్ప బడుతుందని వివరించారు.ఇదే ప్రత్యేకతరహా అన్నారు. ఈ నెల 4నరెండవ కాలాభిషేకం తరువాత దారా పాత్ర ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 11నుంచి నిజ కత్తెర ప్రారంభమౌతుందన్నారు. ఈ నిజ కత్తెర మే నెల 29 వరకు కొనసాగుతుందన్నారు. 29నఉదయం 7.14గంలకు కత్తెర త్యాగం జరుగుతుం దని ఆలయ ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్‌అంజూరు శ్రీనివాసులు వివరించారు. ఈ సమ యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# మే 13న ఉమ్మడి జిల్లాలో లోక్ అదాలత్

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో:** మే 13న నిర్వహించనున్న లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని అనంతపురం, సత్యసాయిజిల్లా కలెక్టర్లు ఎం.గౌతమి, అరుణ్‌బాబు, ఎస్పీలు కంచి శ్రీనివాస రావు, ఎస్‌వి మాధవ్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అండర్ ట్రయల్స్‌గా ఉంటూ జైళ్లలో ఉంటున్న బాధజతుల కేసులకు సంబంధించిన చార్జిషీటు త్వరగా ఫైల్ చేయా లని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ఎస్పీలను కోరారు. ఈ సమా వేశంలో అత్యాచారానికి గురైన ఓ బాధితురాలికి పరిహా రంగా రూ.7లక్షలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి జి.శ్రీనివాస్

# విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తాం

### కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ

**అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో :** పెను కొండ పరిసర ప్రాంతాల్లో విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ అన్నారు. పట్టణంలోని శ్రీపరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో కియా లైబ్రెరీ బ్లాక్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కబ్డాంగ్ లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త అధ్యాయాన్ని నెలకొ ల్పుతూ కియా లైబ్రెరీ బ్లాక్‌ను ప్రారంభించడం పట్ల కియా ఇండియా ఆనందంగా ఉందన్నారు. ఈ కళా శాలలో చదువుతున్న పెనుకొండ, రొద్దం, సోమం దేపల్లి, కొత్తచెరువు మండలాల్లోని 83 గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఈ సదుపాయం లెర్నింగ్ హబ్‌గా మారనుందన్నారు.

కియా లైబ్రెరీ బ్లాక్ అనేక కార్యక్రమాల ద్వారా పొరుగు ప్రాంతాలను మెరుగు పర్చడంలో మా అంకితభావానికి నిదర్శనమన్నారు. సమాజంలోని అన్ని విధాలుగా సహాయం చేయడానికి సిఎస్ఆర్ కార్యకలాపాలను కొనసాగిస్తామని ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో కియా లైబ్రెరీ బ్లాక్ ప్రారం భోత్సవం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ డిజిటల్ లైబ్రెరీ ద్వారా విద్యార్థులు మ రింతగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో కియా ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కబ్డాంగ్ లీ

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం పబ్లిక్ నోటీసు

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్: ముంబై - పూణే రోడ్, అకుర్ది, పూణే – 411035**

**సంబంధిత ఋణగ్రహీతలకు మరియు సాధార్రణ పజలకు BFL ద్వారా తెలియజేయబడునది ఏమనగా, పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఋణం తీర్చవలసిన సమయానికి ఋణగ్రహీతలు ఆ ఋణానికి సంబంధించి తీర్చవలసిన ఋణాన్ని తీర్చకపోవడం వల్ల లేదా అవసరమైన మార్జిన్ అందించాలేకపోవడం వల్ల ఋణం తీసుకొనే సమయంలో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు "యథాతథంగా" వేలం వేయబడతాయి. బిడ్డర్‌లు క్రింద కింది నిబంధనలకు కట్టుబడి ఉండాలని అభ్యర్థిస్తున్నాము:**

(a) ఈ పబ్లిక్ నోటీసు (లోన్, ఆభరణాలు, స్థూల బరువు, స్థలం, వేలం తేదీ) యొక్క పూర్తి వివరాలను యాక్సెస్ చేయడానికి ఈ పక్కన ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయండి

(b) ఈ పబ్లిక్ వేలానికి సంబంధించిన పూర్తి బిడ్డర్ నిబంధనలను, షరతులను ("T&CS") చదవడానికి, ఈ వెబ్‌లింక్‌ను యాక్సెస్ చేయండి - https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf;

(c) షరతులను అర్థం చేసుకోవడానికి వేలం తేదీకి ముందు లేదా ముందు ఫ్రండ్ టాన్స్‌ఫర్ (NEFT/RTGS) ద్వారా 25,000/- ఆర్నెస్ట్ మనీ డిపాజిట్ పంపించాలి.

(d) ఉదయం 10 గంటలకు వేలం జరిగే వేదిక వద్ద స్వయంగా హాజరు కావాలి;

(e) వేలం జరిగే వేదిక వద్దకు చెల్లుబాటయ్యే ఐడి కార్డ్ లేదా పాన్ కార్డ్ తీసుకువెళ్ళాలి

నన్ను స్కాన్ చేయండి

**వేలం జరిగే వేదిక మరియు తేదీలో ఏదైనా మార్పు ఉంటే, వేలం క్రేందంలో తెలుస్తుంది. పైన పేర్కొన్న నిబంధనలకు మీ బిడ్ సమర్పణ డీమ్డ్ యాక్సెప్టెన్స్ గా పరిగణించబడుతుంది. పబ్లిక్ వ్రేలం విక్రయాన్ని నిలిపివేసినా లేదా రద్దు చేసిన సందర్భంలో, BFL మే, ఋణగహీత (లు) అక్కడే ఉన్న సందర్భంలో కూడా ఆభరణాలను వేలం ద్వారా విక్రయించే హక్కును కలిగి ఉంటుంది. ఏవైనా విచారణల కోసం, మీరు ఈ ఇమెయిల్ ID వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు – gold.auction@bajajfinserv.in**

అడోని (12-05-23): P4J4GOL4040674, 4193165, 4052129 అక్కయ్యపాలెం GI (12-05-23): PI90GOL3957149, 4102584, 4055262, 4161504, 3836480, 4160844, 3900034 అమలాపురం (12-05-23): P5T2GOL4029591, 4170208, 4010180, 4144423, 4136424, 4144481, 4046605, 4028978, 4036914, 4036674, 4039339, 4043300, 4043552, 4020661 అనకాపల్లి (12-05-23): P570GOL4036382, 3957725, 3957605, 3964427, 4139675, 4124652, 4124567, 4105601, 3870771, 4036430, 4009817, 4010003, 4010167, 4122038, 4052388, 4052285, 4036116, 4036149, 4171745, 3901115 అనంతపూర్ (12-05-23): P567GOL4060204, 4060105, 3965140, 4046470, 4078574, 4106473 భీమవరం (12-05-23): P519GOL4109972 చీరలు (12-05-23): P6R9GOL4032149, 3928269, 3857854, 3929011, 4195136, 4144082, 3965326, 3965223, 4022984, 4043353, 4177479, 4060866, 4192690, 4061026, 3877223, 3877116, 4010121, 4086864, 4086906 కడపా (12-05-23): P583GOL4112893, 4036342 డాబాగార్డెన్స్ GL (12-05-23): PI55GOL4113914, 4135721 ధర్మవరం (12-05-23): P6Z7GOL4040020 ద్వారకా నగర్ GL (12-05-23): PI52GOL4090673, 4130516, 4029886, 4110786, 4114766, 4191847, 4102757, 4037122, 4151669, 4131429, 4007410, 4160912 ఏలూరు (12-05-23): P566GOL4044084, 4143669, 4051991, 4036611, 4036633, 4121981, 4121926, 4027620, 4170710 గిద్దలూరు (12-05-23): PU35GOL4036126 గుడివాడ (12-05-23): P563GOL4103503, 4177030, 4144184, 4061447, 4136199, 4145314, 4013779, 4136680, 4136750, 4044574, 4045032, 4144541, 4121566, 4043198, 4036294, 4037080, 4037119 గూడూరు (13-05-23): P5N7GOL4125132, 4130383, 4124962, 3929997, 3929906, 3929857, 4067770 గుంటూరు (13-05-23): P443GOL4105092, 4105205, 4152194, 4038722 HB కాలనీ GL (13-05-23): PI58GOL3861334, 4063476, 4193042, 4113780 హిందూపూర్ (13-05-23): P4J6GOL4192998, 4137114, 4027978 జంగారెడ్డిగూడెం (13-05-23): PU29GOL4078628, 4079049, 4129077, 4146762, 4110801, 4043467, 4136662, 4171932, 4170410, 4170348, 4170237, 4177982 కాకినాడ (13-05-23): P469GOL4110395, 4172423, 4172353, 3914837, 3914853, 4186500, 4122931 కంచర పాలెం GL (13-05-23): PI54GOL4001717, 4155077, 4097878, 4147157, 4088619, 3900108 కావలి (13-05-23): P6L6GOL4036870, 4037013, 4053779, 4053945, 4070150, 4095278 కొత్తపేట గుంటూరు (13-05-23): P73FGOL4087661, 4046883, 4153142, 4003296, 4110199, 4020830, 4045155 కూర్మన్నపాలెం GL (13-05-23): PI57GOL3862145, 4022626, 4131741, 3874513, 3848086, 4056236, 4091075, 4090967, 4083561, 4083722, 4083128, 4184988, 4185052, 4160942, 4112176, 4158479, 3849004, 4103345, 3899007, 4160039, 4145514, 4124692, 4139749, 3934880, 4000074, 4122533, 3927989 కర్నూలు (13-05-23): P482GOL4139130, 4139174, 4177721, 4028493, 4139087, 4139057, 4138972, 3878452, 4106193, 4088093, 4027611, 3915634, 4009470, 4139015, 3919675, 4087284, 4046218, 4006725, 4006802 మచిలీపట్నం (13-05-23): P5L7GOL4165460 మదనపల్లె (13-05-23): P6Q8GOL4014910, 4086810, 4086786 మధురవాడ GL (15-05-23): PI93GOL4154500, 3307668, 4090564, 4194936, 4195007, 4185113, 4010123, 4113879, 3940733, 4110699 మార్కాపూర్ (15-05-23): PW03GOL4044034, 4028101, 3890258, 3890214, 4053056, 4185393, 4143852, 4145327, 4081614 మర్రిపాలెం GL (15-05-23): PI94GOL4194835, 4053498, 4110570 నంద్యాల (15-05-23): P4J5GOL4138869, 4052117, 4103714, 4103654, 4103836, 4154174 నరసరావుపేట (15-05-23): P6W7GOL4177822, 4145254, 4145142, 3993876 నెల్లూరు (15-05-23): P468GOL4145037, 4107019, 3871161, 4192639, 4192682, 4192967, 3952476, 3952550, 3952571, 3952632, 4078558, 4043724, 4053084, 3899542, 4192139, 4112550, 3949417, 4139576, 4159549, 4159736, 4110131, 4110143, 3951234, 4003913, 4015750, 4015682, 4110196, 4162218, 3848217 నెల్లూరు GI (15-05-23): P19IGOL4052286, 4052372, 4052515, 4052559, 4052447, 4052219, 4121727, 3877685, 3871349, 3882694, 3935469, 3935600, 3935556, 3935415, 3935489, 4091254, 4103284, 3950861, 4153697, 3913876, 4111730, 3907262, 3907467, 3844124, 3948373, 3950942, 3964348, 3964256, 4071067, 4138297, 4054392, 3965215, 4098408, 3979893, 4105799 కొత్త గాజువాక GL (15-05-23): PI53GOL4083133, 4146719, 4158627, 4007386, 4172538, 4082861, 4089372, 4166807, 4166616, 4166698, 4166767, 4166889, 4095380, 4067692, 4187596 పాతది గాజువాక GL (15-05-23): PB47GOL4144035, 4009309, 4009736, 4124738, 4184671, 4110082, 4144244, 4111921, 4137666 ఒంగోలు (15-05-23): P564GOL4132074, 4153586, 4161684, 4187263, 4187328, 4110459, 4110463, 4165421, 4020785, 4177857, 4002098 పాలకొల్లు (15-05-23): P6Y1GOL4192581 పెదవాల్టైర్ GL (15-05-23): PI56GOL4186750 పెందుర్తి GL (16-05-23): PI92GOL3863745, 3901348, 4158761, 3928024, 4069691, 4032470, 4030295, 4135737, 4165207, 3480671, 4045755, 3999785, 4102460, 4177206, 4061166, 4128822, 4059978, 4022440, 4081692, 4097715, 4071142, 4154575, 3836890, 4105645, 4099077, 4045256, 3868021, 4082890, 4001316, 3848317 పిడుగురాళ్ల (16-05-23): PT59GOL4029120, 3867887 పీలేరు (16-05-23): P6U9GOL4121233, 3985920, 3959935 ప్రొద్దుటూరు (16-05-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (16-05-23): PW04GOL3707820, 4078290, 3951543, 3948650, 3858083, 3958794 రాజమండ్రి (16-05-23): P467GOL4088613, 4060997, 4154403, 4139324, 4147470, 4032925, 3856472, 4130343, 4040422, 4063230 రాజం (16-05-23): PU36GOL4180310, 4051088, 4078571 రవీంద్ర నగర్ GL (16-05-23): PI95GOL4129185, 4138896, 4006971, 4173400, 4129544, 3899262 రాయచోటి (16-05-23): P6Y3GOL3912759, 4096081, 4095959, 3830950, 4008238, 4008323, 3831329, 4196228, 3980592, 3980690, 4169985, 4031155, 3964236, 3830741, 4114331 శ్రీకాకుళం (16-05-23): P525GOL4170436, 4122505, 4122425, 4170487, 4170325 శ్రీకాళహస్తి (16-05-23): PX96GOL4135608, 3914375, 3971951 శృంగవరపు కోట (16-05-23): P25WGOL3958943, 4043711, 4078435, 4016236, 4171836, 4112310, 4090147, 4137300, 4114578, 4137478 సూళ్లూరుపేట (16-05-23): PT47GOL3862375, 4159068, 3914634, 3836644, 3890423, 4177041, 4152091, 4082971, 4192874, 3981981 తాడేపల్లిగూడెం (17-05-23): P6I5GOL4161778 తాడిపత్రి (17-05-23): P6F5GOL4129074, 4129699, 3964097 తణుకు (17-05-23): P6I4GOL4131921, 3897439, 4143730, 4001356, 4123330, 4122228, 4123096, 4152442, 3982303, 4185598, 3844317, 3981720, 3981836, 4098226, 3845505, 3966127, 3966240, 3966019, 4062851, 3956831, 3956667, 3951172, 4110189 తెనాలి (17-05-23): P5L0GOL3829448, 4131571, 4171710, 3979307 తిరుపతి (17-05-23): P442GOL4138561, 4138366, 4139065, 4139241, 4138641, 4138685, 3981550, 4139034, 4137714, 4180539, 3899583, 3899353, 3963439, 4138809, 3854993, 3963991, 3963964, 4154275, 4062792, 3989575, 4079471, 4031072, 4130798, 4121065, 4095674, 4135585, 3978428, 3957526, 4071618, 3980747, 3982702, 3967111, 3972037, 3971932, 3935662, 3973721, 3973563, 3973861, 4044682, 4170794, 4082644, 3982533, 3974640, 3974757, 3971456, 4146465 తుని (17-05-23): P6I3GOL4122846, 4122706, 4130876, 4131051, 4136658 విజయవాడ (17-05-23): P409GOL4123710, 4124785, 4110286, 4139615, 4020660, 4081089, 4139716, 4138830, 4139778, 4139740, 4078535, 3959384, 3904629, 3904621, 3966781, 4031341, 3913115, 4138864, 4171951, 4122597, 4061642, 3967349, 3967037, 3967104, 4028779, 4131551, 4131568, 4137196, 3855064, 3935136, 3935003, 4029054, 4029093 విజయవాడ అడిషనల్ (17-05-23): PA76GOL4046105, 4130299, 4124714, 4124781, 4178410, 4147909, 4147876, 4068468, 4144916 వైజాగ్ (17-05-23): P408GOL4078619, 4043957, 4104392, 4158981, 4002037, 3980569, 3849360, 4112639, 4146578, 4021526, 4146905, 4080360, 4061991, 3843755, 4129956, 4029681, 4106880, 4061683, 4044756, 4160695, 4020499, 4195072, 4037152 వైజాగ్ గోపాలపట్నం GL (17-05-23): PB91GOL3985237, 4032758, 4110114, 4070006, 4194824, 4054152, 4054892, 4043563, 4017137, 4110144, 4120762, 4046054, 4043623, 4172129, 4098063, 4089540, 3645979, 4144500, 4070501, 4194688, 4014228, 4051490 విజయనగరం (17-05-23): P470GOL3932839, 4106816, 3924587, 3933095, 3933237, 3705484, 3978936, 4082405, 4082511, 4099026, 4195867, 4196080, 4160326, 4187753, 4170150, 3924659, 4173121, 4173200, 3885548, 3899410, 3898970, 4138061, 4064081, 3673016

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

వార్త

పుస్తకాల కన్నా ప్రకృతి ఎక్కువ విషయాలను నేర్పుతుంది.

-జార్జి బెర్నార్డ్ షా

# ఆరోగ్యాన్ని కాటువేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగునీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధులవరకు సేవించే పాలల్లోకల్తీ. అదీఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగామారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లోకల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్న, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి కల్తీకి అవినాభావ సంబంధంఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలోకల్తీ జరుగుతున్నది. దీన్ని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవజీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటిరసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను అమ్ముతున్నారు. అసలు స్వచ్ఛమైనపాలు లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. అయితే ప్రపంచ దేశాల్లో అక్కడక్కడ పాలల్లో కల్తీ బయటపడితే పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. చేసినవారిపై తిరుగులేని శిక్షలు వేస్తున్నారు. ప్రపంచ పాలవ్యాపారాన్నే శాసించే న్యూజిలాండ్ దేశపు ప్రధాన కంపెనీ విక్రయించే పాలపొడిలో గతంలో ఒకసారి డిసెండ్‌మైండ్ (డీసీడీ) అనే రసాయనికం కన్పించడంతో నివ్వెరపోయారు. ఆ దేశ ప్రభుత్వం ఆగమేఘాల మీద నష్టనివారణ చర్యలు తీసుకొని కొంతమేరకు నియంత్రించగలిగింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసార్లు కల్తీపాలు బయటపడినా నిర్దిష్టమైన చర్యలులేవనే చెప్పొచ్చు. ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించేపాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రత ప్రమాణ మండలి ఏనాడోవెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలునిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై ఏం చేస్తున్నారని పాలకులను నిగ్గతీసి అడిగింది. ఈ దుర్మార్గాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుసుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు కూడాఉన్నాయి. వాస్తవంగా చూస్తే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేసేందుకు కల్తీపాలను మార్కెట్లోకి తెస్తున్నారు. ముఖ్యంగా హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీపాలను కనుగొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు అధికారులకు చిక్కారు. ఒకపాల వ్యాపారిపై ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేస్తున్న కృత్రిమ పాలను కనుగొన్నారు. ఇక గ్రామాల నుంచి వచ్చేపాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లుఅంటే ఆ నీళ్ల పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతుందో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు ఆ పాడిపశువులనుఅమ్ముకున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఎలా ఉందంటే గతంలో గ్రామాల నుంచి నగరాలకు పాలు వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నగరాల నుంచే గ్రామాలకు ప్యాకెట్ పాలు వెళ్తున్నాయంటే పాల ఉత్పత్తి ఎంతగా పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. పాడిపశువుల నిర్వహణ ఆర్థికభారంగా మారి వాటిని వదిలించుకునే రైతులసంఖ్య పెరిగిపోతున్నది. గ్రామాల్లోని చిన్నపాటి డెయిరీలు మూతవేసే బాట పడుతున్నాయి. ఖర్చులకు తగినట్లుగా పాలధరగిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. పెద్ద డెయిరీల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఒకనాడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశవ్యాప్తంగా పేరున్న విజయ్‌డెయిరీ ఇప్పుడు ఏదో నామమాత్రంగా నడుస్తూ ఉనికిని కాపాడుకుంటున్నది. ఇప్పటికైనా పాలకులు పాడిరైతుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని పాడిపరిశ్రమఅభివృద్ధికిచేయూతనివ్వాలి. ఇందులో నిర్లక్ష్యం చేస్తే ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింత పెరిగి కల్తీ సామ్రాట్లు విజృంభించి ప్రజారోగ్యాన్ని కాటువేసే ప్రమాదముంది.

# రైతు బతుకుతో రాజకీయ క్రీడలెన్నాళ్లు?

**అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

'ఉత్తమ్ ఖేతి, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగి' అన్నారు వెనుకటికి పెద్దలు. ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండూ పనులు చేతకాని వాడిని ఉద్యోగానికి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరోదారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్య్రం సాధించి ఏడున్నర దశాబ్దాలు దాటినా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి పంతంపూని వరుణుడు దెబ్బ మీదదెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఫిబ్రవరి, మార్చిల్లో వర్షాలు ఏమిటి? అకాల వర్షాలతో వేల కోట్ల రూపాయల పంటలు దెబ్బతినడం ఏమిటి? కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టికాలాలు, అందుకనుగుణంగా సాగుచేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వీటికి తగ్గట్టుగా తయారుచేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇటీవల కాలంలో ఫిబ్రవరి నెలలోనే వర్షాలు ఆరంభంకావడం రైతాంగానికి సరికొత్త అనుభవాన్ని కలిగిస్తున్నాయి. గతవారం రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లతో కోట్లాది రూపాయల విలువైన అన్నదాతల కష్టం వర్షార్పణం అయింది. రైతులు రాత్రనక పగలనక నెలలతరబడి శ్రమించి పండించిన పంట చేతికి అందకుండాపోయింది. పొలాల్లో వరి పంట నీటమునిగి కొందరు, పంట నూర్పిడి పూర్తి చేసుకొని మార్కెట్లో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన మరికొందరు వడ్లు తడిసి ముద్దయి నీటిపాలైపోతే ఆ రైతుల వేదన వర్ణనాతీతంగా ఉంది. వాస్తవంగా ఫిబ్రవరిలో పూతదశలోనే పడిన వర్షాలకు చాలావరకు పూతరాలిపోయింది. ఇప్పుడు ఈ వడగండ్ల వానలతో కాయలే కాదు కొన్ని ప్రాంతాల్లో ఆకులుకూడా లేకుండా చెట్లు మిగిలాయి. మొత్తం మీద మరో వారం పదిరోజుల్లో చేతికి అందివస్తుందన్న పంటలు అకాల వర్షాలతో తుడిచిపెట్టుకుపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అంతుచిక్కక ఆందోళనతో కుదేలైపోతున్నారు. ఇంకొకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి రైతుల పట్ల ఎంతో ఆవేదనతో స్పందించారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వపరంగా చేయాల్సిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలరూపాయలు నష్టపరిహారాన్ని ప్రకటించారు. మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు ఆయాప్రాంతాల్లో పర్యటించి నష్టపోయిన అన్నదాతలను ఓదార్చుతున్నారు. అండగా ఉంటాం, ధైర్యం కోల్పోవద్దని ఓదార్చుతున్నారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా రైతులకు నమ్మకం కలగడం లేదు. ఇక ఎంతమంది మంత్రులు వచ్చినా ఎన్ని బృందాలు వచ్చినా చూసిపోయేవారే తప్ప తమను ఆదుకునేవారు లేరని నష్టాలబారిన పడిన రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నోసార్లు ఇలాంటి అనుభవాలు ఎదురైనాయంటున్నారు. కొన్ని సందర్భాల్లో సహాయం అందించినా నష్టాలు కొండంత ఉంటే ఇచ్చేది గోరంత అనేది వారివాదన. ఎన్ని రాయితీలిస్తున్నట్లు ప్రకటించినా మరెంతో చేస్తున్నామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. రాజకీయాలకు అతీతంగా పాలకులతోపాటు అందరు నేతలు ఆలోచించాల్సిన విషయమిది. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం కొంతలో కొంత రైతులకు ఊరట కలిగిస్తుంది. అప్పులఊబిలో కూరుకుపోయిన రైతులకు పెట్టుబడి కింద ఇస్తున్న ఆర్థిక సహాయంఅంతో ఇంతో చేయూతనిస్తున్నది. రైతులకునేరుగా అందే ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరంఉంది. వరదలు, కరవులు లాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నా అందులో అవేవీ రైతులకు నేరుగా చేయూతనివ్వడం లేదు.

### ఒక్క మాట

ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో ఏమో కానీ రైతుల పాలిటి శాపంగా పరిణమిస్తున్నది. కూలీల కొరత తీవ్రరూపం దాల్చింది. కూలీలు దొరకక, దొరికినా వారు డిమాండ్ చేసిన రేట్లు చెల్లించలేక 'కాడి కిందపెట్టిన రైతులెందరో ఉన్నారు. ఎవరు అడగని జనాకర్షణ పథకాలు ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్నాయి. ఇందుకు కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఆ పథకాలు కావాలని ఎవరూ అడగలేదు. ఉద్యమించలేదు. ప్రభుత్వాలే తమంతటతామే ప్రకటించి అమలు చేస్తున్నారు. ఏమి ఆశించి ఈ పథకాలు ప్రవేశపెడుతున్నారో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. దానిపై చర్చించాల్సిన అవసరం కూడా లేదు. రైతుల విషయంలో ఆ శ్రద్ధ చూపకపోడం దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర పాలకులు మరింత సానుభూతితో ఆలోచించాలి. ముఖ్యంగా కేంద్రపెద్దలు రైతుల విషయంలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విమర్శలు మూటకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పిడికెడు మంది లక్ష్మీపుత్రుల విషయంలో చూపే ఆసక్తి, శ్రద్ధలో పదోవంతు కూడా కోట్లాది మంది రైతుల విషయంలో చూపలేకపోవడం బాధాకరం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన కేంద్ర పెద్దలు ఐదేళ్లు దాటిపోయినా రెట్టింపు సంగతి దేవుడెరుగు ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు డీజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి పెట్టుబడి రెండింతలు పెంచారు. మరోకపక్క వ్యవసాయానికి మూలమైన నకిలీ, నాసిరకం విత్తనాల సరఫరాను నిరోధించేందుకు, పటిష్టమైన చట్టం తీసుకురావాలనే రైతుల విజ్ఞప్తులను ఏనాడో అటకెక్కించారు. మొత్తం మీద ప్రకృతి చేస్తున్న బీభత్సం, తోటి మానవుడు చేస్తున్న దగా కారణంగానే రైతులకు ఈపరిస్థితులు దాపురిస్తున్నాయనేది నిర్వివాదం. ప్రభుత్వ వైఫల్యాలను స్వామినాథన్ కమిషన్ ఏనాడో ఎండకట్టింది. నిజమైన భారతదేశంగ్రామాల్లోనే ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్య్రఫలాలు అందినట్లు అవుతుందని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని గ్రహించి మన ఆర్థిక విధానాల రూపకల్పనచేస్తేనే వాస్తవికమైన ఆర్థికాభివృద్ధిని చూడగలుగుతాం. వ్యవసాయరంగంపై చిన్నచూపు చూడడంవల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త వంగడాలతో దిగుబడులు పెంచుకుంటూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకొంటూ పురోభివృద్ధి దిశలో దూసుకుపోతుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను పాడుపెట్టి రెండు మూడు దశాబ్దాల నాటి కాలం చెల్లిన వంగడాలతో కాలం గడుపుతున్నాం. మారిన, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలు లేవు. ఎరువులు, పురుగుమందుల వాడకంలో మెలుకువలు కనిపెట్టలేదు, కనిపెట్టినా అధికశాతం రైతులకు వాటి పట్ల అవగాహన కల్పించడంలేదు. మార్కెటింగ్ వ్యవస్థ ఆధునీకరణలేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు, శీతలగిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు ఏ ధర వస్తుందో ముందుగా చెప్పే యంత్రాగం లేదు. ఇక పంటల బీమాపథకం ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇలాంటి ఎన్నోలోపాలతో మన దేశంలో వ్యవసాయ రంగం కుదేలైపోతున్నది. ఇలా ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న అన్నదాతలకు ఈ అకాల వర్షాలు గోరు చుట్టుపై రోకటి పోటులా తయారయ్యాయి. ఈ నష్టాల ఊబినుండి రైతన్నలను కాపాడేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాలి. వారికి ఉన్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇతరత్రా ఎంత అభివృద్ధి సాధించినా మానవుడి జీవనానికి ఆహారం తప్పనిసరి. ఇంత పెద్ద జనాభాకు కావాల్సిన ఆహారం ఆ రైతుల 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనం కోసం ప్రవేశపెట్టే పథకాలు సరే, కానీ వ్యవసాయరంగాన్ని ఈ సంక్షోభం నుండి శాశ్వతంగా గట్టెక్కించే పథకాలకు రూపకల్పన చేయాలి. ఆ కోణంలో ఎన్నో మాటలు, హామీలు ఎంతోకాలంగా ఇస్తున్నారు. కానీ అవి ఆచరణ రూపం ఎప్పుడు దాలుస్తాయో ఏమో. ఆరున్నర దశాబ్దాల క్రితం ప్రముఖ సినీకవి కొసరాజు 'కల్లాకపటం కాననివాడా లోకంపోకడ తెలియనివాడా... అంటూ రైతులను ఉద్దేశించి పాటరాస్తూ పల్లెటూళ్లల్లో చెల్లనివాళ్లు, పాలిటిక్స్‌తో బతికేవాళ్లు, ప్రజాసేవయని అరిచేవాళ్లు ఓట్లు గుంజి నిన్ను మరిచేవాళ్లు. పదవులు స్థిరమని భ్రమిసేవాళ్ల నీవేదిక్కని ఒత్తురు పదవోయ్ రోజులు మారాయి అంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆ స్థితి వచ్చేరోజు, ఆరోజులు మారే రోజు ఆ కవి కల నిజమయ్యే రోజు ఎప్పుడు వస్తుందో ఏమో? ●

> అభివృద్ధి అస్థిరమైనది. ఒక సమస్యకు దొరికిన పరిష్కారం మరో సమస్యను మన ముందుకు తెస్తుంది.
>
> మార్టిన్ లూథర్ కింగ్



> ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.
>
> శామ్యూల్ బట్లర్



## ప్రజావాక్కు



### అన్నదాతలను ఆదుకోవాలి

రాష్ట్రంలో మంగళవారం రాత్రి కురిసిన కుంభవృష్టి వర్షంతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల్లో కొన్ని వేల క్వింటాళ్ల ధాన్యం తడిసి ముద్దయింది. కల్లాల్లోని ధాన్యం వాన నీటిలో కొట్టుకుపోయింది. ఈఅకాల వర్షం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. కూరగాయలు, పండ్లు, తదితర పంటల కర్షకులకు వడగండ్ల వాన కన్నీటిని మిగిల్చింది. దాదాపు లక్షల ఎకరాల్లో నష్టంజరిగింది. ఇలాంటి తరుణంలో అన్నదాతకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కేటిఆర్ భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ. 10వేల ఆర్థిక సాయం అందిస్తామని రైతులను మంత్రి హరీష్‌రావు ఓదార్చారు. సర్కారు ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం సరైన సమయంలో అందించాలి. పరిహారంతక్షణం వారిఖాతాల్లో జమయ్యేలా లేదా చేతికి అందేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలి. ఇందులో సర్వేలో పేరుతో జాప్యం జరగకుండా చూడాలి. ఏదేమైనా ప్రపంచానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకొని ఆదరించాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేయాలి

ఉద్యోగులు, పింఛనుదారులు, పాత్రికేయుల ఆరోగ్య పథకాన్ని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ట్రస్టులేకపోవడం వల్ల పర్యవేక్షణ లోపిస్తోంది. నిధుల విడుదలలో జాప్యం జరుగుతోంది. తామూ ఒక శాతం వరకూ వాటా చెల్లిస్తామనిచాన్నాళ్లుగా ఉద్యోగస్తులు ప్రభుత్వానికి విన్నవిస్తూ వస్తున్నారు. తాజా బడ్జెట్‌లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ట్రస్టు నెలకొల్పాలని నిర్ణయించినట్లు తెలంగాణప్రభుత్వంప్రకటించింది. ఇందులో ఉద్యోగులను భాగస్వాములను చేసి విధి విధానాలను వెంటనే ఖరారు చేయాలి. అన్ని వ్యాధులకు నగదు రహిత చికిత్స వెంటనే అందించాలి.

- బాలాజీ, హనుమకొండ

### జనగణన సర్వే నిర్వహించాలి

దేశంలోబిసి జనగణన సర్వేనిర్వహించాలి. ఎవరికుల జనాభాలెక్కల ప్రకారం వారు హక్కులు పొందటమే ప్రజాస్వామిక సామాజిక న్యాయం. ఇది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన కూడా. దేశంలో బిసి జనాభా 70కోట్లు. మొత్తం జనాభాలో ఇది 56శాతం. 90ఏళ్ల నాటి డేటా ఆధారంగానేఇప్పటికీ అవే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి. దీంతో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు నష్టపోతున్నాయి. ప్రభుత్వాలు వెంటనే సర్వే నిర్వహించాలి.

-ముడితనపల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### నిర్బంధం తగదు!

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సభలకు విద్యార్థులు, మహిళలను బలవంతంగా తరలిస్తున్నారు. మండువేసవిలో ఎండకు తట్టుకోలేక సభ ప్రారంభం కావడంతోనేవారు వెనుదిరగడం, మీడియాలో అవే ప్రసారం కావడం చూస్తున్నాం. ఇలా నిర్బంధంగా తరలించడం వల్ల సాధించిందేమిటి? ఎవరు ఆదేశిస్తున్నారు. ఒక సభ నిర్వహణకు కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు పెడుతున్నారు. ఇందులో కూడా భారీ అవినీతి చోటు చేసుకుంటుంది. అయినా సభకు తీసుకువచ్చిన జనానికి కనీసం మంచి నీరు కూడా ఇవ్వనిదుస్థితి. మరోవైపు సభజరుగుతున్న ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే ప్రజలకు అనేక ఆంక్షలు పెట్టి జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నారు. ఏమి ఆశించి ఇలా చేస్తున్నారో పాలకులు సమీక్షించుకోవాలి. ఈ అపసవ్యపోకడలతో ప్రజావ్యతిరేకత మరింత పెరగడం తప్ప ప్రయోజనం శూన్యం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పరిష్కారం చూపాలి!

అయిదు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి పేదల ఇళ్ల స్థలాల కోసం దఖలుపరిచిన భూమికి రైతులకు పరిహారం అందక ముఖ్యమంత్రికి మొర పెట్టుకుందామని రైతులు శ్రీ సత్యసాయి జిల్లాలో ముఖ్యమంత్రి కాన్వాయికి అడ్డుపడితే వారి మొర ఆలకించకుండా వెళ్లిపోయారు. కనీసం ఆ తర్వాత అయినా జిల్లా కలెక్టర్‌కు సమస్యపరిష్కరించమని అయినాఆదేశించవచ్చు. అదీ జరగలేదు. ప్రజల వద్దకు పాలన అంటారు. ప్రజలే మీ వద్దకు వస్తే మొహంచాటేస్తారా! ఒక్క అమరావతి రైతులేకాదు, రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. రైతులంతా సంఘటితం అయితేనే పాలకులు దిగి వస్తారు. అప్పుడే తమ సమస్యలకు న్యాయబద్ధ పరిష్కారం దొరుకుతుంది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### మిషన్ వాత్సల్య గడువు పెంచాలి

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ వాత్సల్య పథకం గడువు ఏప్రిల్ 30వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గడువును పెంచాల్సిన అవసరం ఉంది. ఈ పథకం కోసం దరకాస్తులు చేసుకోవాలంటే విద్యార్థుల స్టడీకి సంబంధించిన బోనోఫైడ్ సర్టిఫికేట్ అవసరం ఉంది. కానీ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగింది. బ్యాంకు అకౌంటు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు సంబంధిత సర్టిఫికెట్ల కోసం కుల, ఆదాయం, నివాసం, ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు ప్రతిరోజు తిరిగినా సకాలంలో పనులు జరగడం లేదు. కావున మిషన్ వాత్సల్య పథకం గడువును పెంచాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# కేంద్ర విధానాలతో కుంటుపడుతున్న పారిశ్రామిక రంగం!

మోటె చిరంజీవి

కరోనా సంక్షోభం ముగిసి రెండేళ్లు అవుతున్నా గాని దేశంలో పారిశ్రామిక రంగం అభి వృద్ధికి నోచుకోలేక బలహీనంగా నడుస్తున్నది. 2021 అక్టోబరుతో చూస్తే 2022 అక్టోబరులో పారిశ్రా మికోత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి జారుకోవడమే ఇందుకు నిదర్శనం. నిజానికి పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడడానికి కరోనా లాక్‌డౌన్ కారణం అని అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే తెలంగాణరాష్ట్రం పారిశ్రామిక విధానంలో ముందుకు సాగుతున్నది. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం టిఎస్ ఐపాస్‌ను ఏర్పాటుచేసి యువ వ్యాపారులను ప్రోత్సహిస్తుంది. 2011-2012 నుంచి 2019-2020 మధ్య పారిశ్రామికోత్పత్తి సూచి ప్రకారం సగటు వార్షిక పెరుగుదల 3.2శాతం. ఇది గత సంవత్సరాలతో పోలిస్తే చాలా తక్కువ అని చెప్పొచ్చు. 1956 ఆధారిత సూచి ప్రకారం పారిశ్రామికోత్పత్తి యేటా ఏడు శాతం కంటే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఇక 2004-2005 నుండి 2014-2015 మధ్య కూడా సగటు వార్షిక వృద్ధి రేటు 5.87శాతం నమోదయింది. కానీ ఇటీవల కాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడిందని, దీనికే కేంద్రంలోని బిజెపి ఆర్థిక విధానాలే కారణంగా చెప్పవచ్చని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు. పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత చిన్న, మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి దిగుమతులు పెరగడం కారణాలుగా చెప్పవచ్చు. పెరుగుతున్న ఆర్థిక అసమానతల వల్ల మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణంగా తెలుస్తుంది. పారిశ్రామిక ఉత్పత్తిని విశ్లేషిస్తే మూలధన వస్తువులు వినియోగ వస్తువులుగా చెప్పుకోవచ్చు. రెండు కేటగిరిల్లో వినియోగ వస్తువుల సూచిక 2011-2012 సగటు కంటే గణనీయంగా తగ్గింది. అలాగే ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతూ ఉండడం కూడా పరిస్థితులను దిగజార్చుతున్నది. ఇక నిర్మాణ ఉత్పత్తి, సేవా రంగాలు కూడా మంద గిస్తుండడంతో లక్షలమంది ఉద్యోగాలను కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షలకు పైగా ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది అర్హులైన జనాభాకు 16మంది మాత్రమే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్నారు. 85కోట్ల శ్రామిక వర్గంలో 93 శాతం ఉద్యోగులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2016లో నోట్ల రద్దు కూడా ఒక పెద్ద సమస్యగా చెప్పవచ్చు. మోడీ సర్కారు నిర్ణయం సమాజంలో పెద్ద అలజడిని రేపింది. నోట్లరద్దుతో చిన్న, మధ్య తరగతి వ్యాపారులు కుదేలవుతున్నారు. అలాగే జిఎస్టీ కూడా దెబ్బ తీసింది. మరోవైపు బడా వ్యాపారులు దీన్నే అదునుగా చేసుకొని విపరీతంగా లాభం గడిస్తున్నారు. నరేంద్రమోడీ దేశంలో పారిశ్రామికాభివృద్ధి కోసం మేకిన్‌ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించి నిర్దేశించుకున్న లక్ష్యాలు మాత్రం ఉత్తమాటలే అయ్యాయి. పాలకుల విధానాలే కారణం అన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నప్పుడు ఆశ్రిత పక్షపాతంతో కొంత మంది కార్పొరేట్లకు పన్ను రాయితీలు, ఉద్దీపనలు, రుణమాఫీలు కల్పించడంతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది తప్ప దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం పుంజుకోలేదు. దీంతో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా నిధులు సేకరించాలన్న తపనలో పదోవంతు జిడిపి బలోపేతం చేయాలని కేంద్రానికి ఉన్నా భారత్ వృద్ధిపదంలో నడిచేది అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపాదన అమ్మేస్తూ దేశాన్ని పేదరికంలోకి నడుపుతున్నారని అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ హయాంలో గడిచిన 8 ఏళ్లలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ సమాచారం కేంద్ర ప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ నివేదిక బయటపెట్టింది. మరోవైపు గడచిన ఎనిమిది ఏళ్లలో నిత్యావసర ధరలు ఏకంగా 300శాతం పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాలపై పెనుభారం పడింది. గృహోపకరణలు ఇతరత్రా వస్తువుల కొనుగోలు తగ్గడంతో డిమాండ్ క్షీణించి పారిశ్రామిక అభివృద్ధి ఇదే ప్రధానమైనదని పరిశ్రమల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

# ఆధిపత్యపోరులో సతమతమవుతున్న సూడాన్




పిన్నింటి బాలాజీరావు

సూడాన్‌లో సైన్యం, పారామిలటరీ బలగాలమధ్య జరుగుతున్న పోరు ఉధృతంగా సాగుతోంది. సుడాన్‌లో అంతర్యుద్ధంతో ప్రపంచమే ప్రమాదంలోకి వెళ్లే పరిస్థితులు దాపురించాయి. సాయుధ బలగాలు సెంట్రల్ పబ్లిక్ ల్యాబ్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆ ల్యాబ్‌లో పోలియో, మీజిల్స్ సహా ఎన్నో రకరకాల వ్యాధులకు సంబంధించిన నమూనాలున్నాయి. జరగకూడనిది ఏదైనా జరిగి బయటకు లీక్ అయితే జీవ వినాశనానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. ఈ ఘర్షణల్లో మృతుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఆహారం, నీరు, నిత్యాసవరాలు కరవై ప్రజలు అలమటిస్తున్నారు. ప్రాణభయంతో ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సూడాన్‌లో ఎక్కడ చూసినా బీతావాతా దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆర్మీ, పారామిలిటరీ మధ్య జరుగుతున్న ఫైటింగ్‌లో వందలాది సాధారణ పౌరులు మరణించారు. చాలామంది మృతదేహాలు రోడ్లపైనే పడి ఉన్నాయి. కొద్ది రోజులుగా సూడాన్‌లో తుపాకుల మోత మోగుతోంది. రెండు వర్గాలుగా విడిపోయిన సైనిక కమాండర్లు అధికారం కోసం ఒకరి మీద మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఏప్రిల్15న తాజా ఘర్షణలు మొదలయ్యాయి. దేశ రాజధాని ఖార్తుమ్‌తోపాటు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సూడాన్ సాధారణ మిలిటరీ, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ అని పిలిచే పారామిలిటరీ బలగాల మధ్య ఆధిపత్యం కోసం పోరాటం నడుస్తోంది. 2021లో సూడాన్ సైన్యం తిరుగుబాటు చేసింది. నాటి నుంచి అక్కడ సైనిక ప్రభుత్వమే పాలన సాగిస్తోంది. సూడాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్ కనుసన్నలలో మిలిటరీ కౌన్సిల్ నడుస్తోంది. సూడాన్‌కు ఒకరకంగా ఆయనే దేశాధినేత. ఇప్పుడు సైన్యంలోని మరొక టాప్ కమాండర్ జనరల్ మొహమ్మద్ హామ్దాన్ దాగలూ తిరుగుబాటు చేశారు. ఆయననుఅందరూ హామేటీ అని పిలుస్తుంటారు. దేశంలో అత్యంత బలమైనదిగా చెప్పే ఆర్ఎస్ఎఫ్ బలగాలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు జనరల్ అబ్దెల్ ఫతా అల్ బుర్హాన్, హామేటీల మధ్య ఆధిపత్యపోరు మొదలైంది. సూడాన్ ఆరోగ్యవ్యవస్థ దెబ్బ తింటోందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. సూడాన్ నుండి



భారీగా వలసలు పెరిగే ప్రమాదం ఉందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. వేలాది మంది సరిహద్దు దేశాలైన చాడ్, సౌత్ సూడాన్‌లకు వలసపోతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే 20వేలమంది సూడాన్ పౌరులు సరిహద్దుల్లోని చాడ్‌కు శరణార్థులుగా వెళ్లినట్లు తెలిపిన ఐరాస సూడాన్‌లోని నాలుగువేల మంది సౌత్ సూడాన్ ప్రజలు తిరిగి తమ స్వదేశం వెళ్లినట్లు వివరించింది. ఈ సంఖ్యభారీగా పెరుగుతుందని తెలిపింది. ఇప్పటివరకు సూడాన్‌లో 8 లక్షల మంది సౌత్ సూడాన్ ప్రజలు ఉన్నట్లు ఐరాస వెల్లడించింది. ఈ క్రమంలో సౌత్ సూడాన్ నుంచి వెళ్లి సూడాన్‌లో బతుకుతున్న తమ పౌరులను స్వదేశం తీసుకొచ్చేందుకు ఆ దేశం ప్రణాళికలు రచిస్తోందని ఐరాస పేర్కొంది. సూడాన్ దేశం గురించి ఇప్పుడు ప్రపంచమంతా మాట్లాడుకుంటోంది. సూడాన్ అనేది ఆఫ్రికా ఖండంలోని ఒకదేశం. ఈజిప్టుకు దక్షిణాన ఉండే ఈ దేశం జనాభా సుమారు 4.79 కోట్లు. ప్రపంచంలోని అతిపెద్ద దేశాల్లో సూడాన్ కూడా ఒకటి. సూడాన్‌లో మెజార్టీ ప్రజలు ముస్లింలే. ఆ దేశంలోని 4.60 కోట్లమంది ఏడాదికి సగటున రూ. 61వేలు మాత్రమే సంపాదిస్తారు. అంటే సగటు రోజువారీ సంపాదన రూ.167. యుద్ధం పేరు వింటేనే చాలు ప్రపంచ దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. 1914 నాటి మొదటి ప్రపంచ యుద్ధం మొదలు నేటివరకు జరిగిన, జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థను అతలాకుతలం చేస్తున్నాయి. జీవన భృతి కోసం సూడాన్ దేశానికి వెళ్లిన భారతీయులు చాలా మంది ఆ దేశంలో చిక్కుపడి ఉన్నారు. వారి క్షేమాన్ని గూర్చి ఇక్కడ వేల కుటుంబాలు బెంబేలు పడుతున్నాయి. స్వదేశానికి ప్రాణాలతో తిరిగి వెళతామా అని ఒకటే భయం. అలాంటి స్వదేశ వాసులకు అండగా ఉంటున్నాయి భారతీయ సైనిక దళాలు. ఆ దేశంలో చిక్కుకున్న భారతీయులను ప్రత్యేక విమానాలు, రక్షణ శాఖకు చెందిన నౌకల ద్వారా స్వదేశానికి తరలిస్తున్న భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పేరు ఆపరేషన్ కావేరి. సూడాన్ నుంచి సురక్షితంగా బయటపడ్డ భారతీయులు అక్కడ తమకు ఎదురైన అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. సూడాన్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. కట్టుబట్టలతో దేశాన్ని వీడామని, మళ్లీ ఆ దేశానికి వేళ్లే ప్రసక్తే లేదని కూడా తేల్చి చెప్పారు. ఇరుగు పొరుగు ఇళ్లపై బాంబుదాడులు, గాల్లో మిసైళ్లు ఎగురుతున్న దృశ్యాలు, గన్నుతో బెదిరిస్తూ అమాయకులను దోపిడీ చేస్తున్న ఘటనలను ప్రత్యక్షంగా చూశామని చెప్పొకొచ్చారు. సూడాన్‌లోని భారతీయులందరూ దాదాపుగా తమకు ఇవే అనుభవాలు ఎదురైనట్టు చెప్పుకొచ్చారు. అక్కడ సుమారు నాలుగువేల మంది భారతీయులు ఉంటారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 1100 మంది భారతీయులను కేంద్రం తరలించింది. ●

# మణిపూర్‌లో సిఎం సభా వేదికకు నిప్పు పెట్టిన ఆదివాసీ సంఘం



**ఇంఫాల్,ఏప్రిల్ 28:** మణిపూర్‌లో నిరసనకారులు ముఖ్యమంత్రి పాల్గొనాల్సిన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన సభా వేదికను దహనం చేశారు. శుక్రవారం చురాచాంద్‌పూర్‌లో సిఎం బీరెన్‌సింగ్ పర్యటించాల్సి ఉండగా..గురువారం రాత్రి అక్కడి సభా వేదికకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దాంతో, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. జనం గుమికూడకుండా 144 సెక్షన్ విధించారు. ఇంటర్‌నెట్ సేవల్ని నిలిపివేశారు. బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చిత్తడి నేలలతోపాటు రిజర్వ్ రక్షిత అటవీప్రాంతాలపై సర్వే నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆదివాసీ గిరిజన నాయకుల వేదిక అనే సంస్థ ఈ ఘటనలకు పాల్పడిందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రార్థనా స్థలాలను కూల్చివేస్తోందని గిరిజన నేతలు ఆరోపించారు. శుక్రవారం సిఎం బీరెన్‌సింగ్..చురాచాంద్‌పూర్ జిల్లాలో కొత్తగా నిర్మించిన జిమ్, క్రీడావసతి కేంద్రాన్ని ప్రారంభించాల్సి ఉంది. అందుకోసం ఏర్పాటు చేసిన సభావేదికతోపాటు క్రీడావసతి కోసం తెచ్చిన క్రీడా పరికరాలు, ఇతర వస్తువులను గిరిజనులు ధ్వంసం చేసి, నిప్పంటించారు. ఈ ఘటన గురించి తెలియగానే పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు. భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

## బీహార్ జెడియు నేత దారుణ హత్య

**పాట్నా, ఏప్రిల్ 28:** బీహార్‌లోని జెడియు సీనియర్‌నాయకుడు కైలాశ్‌మహతో హత్యకు గురయ్యారు. ద్విచక్రవాహనంపై వచ్చిన గుర్తు తెలియని దుండగులు ముందురోజు రాత్రి పొద్దుపోయాక ఆయన్ను కాల్చిచంపేసారు. కటిహార్ జిల్లాలోని బరారీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆయన ఇంటిక ఇసమీపంలో ఈ సంఘటన జరిగింది. 70 ఏళ్ల కైలాశ్‌పై దుండగులు అతిసమీపంనుంచి పలుమార్లు కాల్పులుజరిపారు. ఆయన పొట్ట తలలోకి తూటాలు చొచ్చుకుపోయాయి. భూతగాదాయే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, భద్రత కల్పించాలని కైలాశ్ కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదులుచేసాడు. అంతలోనే ఈ హత్యజరగడం గమనార్హం. 70 ఏళ్ల జెడియునేత గత కొంతకాలంగా ప్రాణహాని హెచ్చరికలు అందుకుంటున్నాడు. దీనితో పోలీసుల దృష్టికి సైతం తీసుకెళ్లాడు. కైలాశ్ హత్యపై కేసునమోదుచేసామని, నిందితులను పట్టుకుంటామని కటిహార్ ఎస్‌డిపిఒ ఓంప్రకాష్ తెలిపారు. నిందితులు ఆయనపై నాలుగైదు రౌండ్లు కాల్పులుజరిపినట్లు చెప్పారు.

## గ్యాంగ్‌స్టర్ రాజకీయ నేత ముక్తార్ అన్సారికి ఐటి నోటీసు

**లక్నో,ఏప్రిల్ 28:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం గ్యాంగ్‌స్టర్లపై ఉక్కుపాదం వేస్తున్నతరుణంలో వారిన ఆర్థిక మూలాలను మొత్తం కూడా ధ్వంసంచేస్తోంది. అక్రమంగా కూడబెట్టిన సంపదపై ఫోకస్‌పెట్టిన యుపి ప్రభుత్వానికి తోడు ఇపుడు ఆదాయపు పన్నుశాఖ కూడా గాంగ్‌స్టర్ రాజకీయ నాయకుడు ముక్తార్ అన్సారికి నోటీసులు జారీచేసింది. ప్రస్తుతం ముక్తార్ బందా జైలులో ఉంటే జైలుకుతీసుకువెళ్లి మరీ నోటీసులు అందచేసారు. 0.207 హెక్టార్ల భూమి 12కోట్లకు ముక్తార్ అన్సారి కొనుగోలుచేసారు. గణేశ్‌దత్ మిశ్రాపేరిట రిజిస్ట్రేషన్‌చేసారు. ఈ మిశ్రా అన్సారి కంపెనీలో ఉద్యోగిగా ఉన్నాడు. ఐటిశాఖ ఇందుకు సంబంధించి నోటీసులు జారీచేస్తూ మిశ్రాతో ఉన్న సంబంధాలను స్పష్టంచేయాలని కోరింది. 23కిపైగా బినామీ ఆస్తులు ముక్తార్ అన్సారికి చెందిన వాటిని ఐటిశాఖ గుర్తించింది. మౌజా కుపూర్పుర్ ప్రాంతంలో ఈ ఆస్తిని రిజిస్టరుచేసినట్లు తేలింది. రికార్డులు స్కానింగ్‌ద్వారా అధికారులు ఈ భూమి వివరాలను గుర్తించారు. మిశ్రాపేరిట అన్సారి సుష్మా, గీతారాయ్‌లనుంచి ఈ భూమిని 3.71 కోట్లకు కొనుగోలుచేసినట్లు ఉంది. అన్సారి భార్య అఫ్సన్ అన్సారిపేరిట ఉన్న నిర్మాణ కంపెనీపైనా ఐటిశాఖ ఫోకస్‌పెట్టింది. అన్సారి మామకు 1500 వాటాలు ఉన్నట్లు తేలింది. జెమ్‌షెడ్‌రాజాకు 3425 షేర్లు, ఆయన కుమారుడు అబ్బాస్ అన్సారికి 19,170 షేర్లు ఉన్నట్లు వెల్లడించింది. కంపెనీ ఇప్పటివరకూ 1.06 కోట్ల రూపాయల రుణాన్ని మిశ్రాపేరిట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రుణం తీసుకుంది. 90 లక్షల విలువైన స్థిరాస్థిని తనఖాకిందచూపించారు. వీటన్నింటికీ కూడా అన్సారికి పంపించి వివరాలుకోరినట్లు ఐటి అధికారులుత ఎలిపారు. అన్సారి ఆతడి భార్యపైనా కేసులు నమోదఅయిన తర్వాత ఐటిశాఖ కూడా దర్యాప్తును ముమ్మరంచేసింది. మనీలాండరింగ్ చట్టంపరిధిలో 2021లోనే అన్సారి, భార్యలపై కేసులునమోదయ్యాయి. మిశ్రాపేరిట అన్సారి అనేకస్థిరాస్తులను కొనుగోలుచేసారు. సుమారు 290 కోట్ల విలువైన ఆస్తులను యుపి ప్రభుత్వం స్వాధీనంచేసుకుంది. అలాగే 282 కోట్ల విలువైన అన్సారి స్థిరాస్తులను కూడా పోలీసులు ఖాళీచేయించారు.



## తమిళనాడులో అర్ధరాత్రి బిజెపి నేత హత్య



**చెన్నై, ఏప్రిల్ 28:** తమిళనాడులో దారుణ ఘటన చోటు చేసుకుంది. సినీ ఫక్కీలో బిజెపి నేత దారుణ హత్యకు గురయ్యాడు. రాజకీయ ప్రత్యర్థులు కారుపై నాటు బాంబులతో దాడిచేసి నడిరోడ్డుపైనే హత్య చేశారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. కాగా ఈ హత్య ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. వివరాల్లో వెళితే, బిజెపి నేత పిపిజి శంకర్, శ్రీపెరంబుదూరు పక్కనున్న వరకపూర్ పంచాయితీ కౌన్సిల్ అధ్యక్షుడిగా, బిజెపి ఎస్సీ, ఎస్టీ విభాగం రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్నారు. అయితే పార్టీ విధులు ముగించుకుని శంకర్ గురువారం రాత్రి చెన్నై నుంచి కారులో బెంగళూరు జాతీయ రహదారి మీదుగా తన ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో శంకర్, పూనమలీ సమీపంలోని నజరత్‌పేట జంక్షన్ వద్దకు కారు రాగానే ఓ ముఠా కారుపైకి నాటు బాంబు విసిరింది. దీంతో శంకర్ కారు దిగి పరుగు తీశాడు. దీంతో ప్రత్యర్థి ముఠా శంకరను వెంబడించింది. అనంతరం శంకర్‌ను వారు దారుణంగా హత్యచేశారు. ఇక ఈ హత్య సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. శంకర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. సిసిటీవీలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే శంకర్ హత్యకు ఎన్నికల సమయంలో జరిగిన గొడవలేకారణమా? రేరియల్‌ఎస్టేట్‌కు సంబంధించిన వ్యవహారమే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## బిజెపిలో చేరిన బీహార్ జెడియు మాజీనేత అలోక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** జెడియు మాజీ నేత అజయ్ అలోక్ శుక్రవారం రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ సమక్షంలో బిజెపిలో చేరారు. బిజెపిలోకి రావడం తన కుటుంబంలోకి చేరినట్లుగానే భావిస్తున్నట్లు అలోక్ చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశంలో ఇపుడు మోడి మిషన్ అమలవుతోందని, బిజెపి సిద్ధాంతాలను తాను బలంగా నమ్ముతున్నానని అందువల్లనే తాను బిజెపిలోకి వచ్చినట్లు తెలిపారు. బీహార్ అధికార పార్టీ జెడియు అలోక్‌పై బహిష్కరణ వేటువేసింది. పార్టీ మాజీ అధ్యక్షుడు ఆర్సీపిసింగ్‌కు అత్యంత సన్నిహితంగా వెళుతున్నాడన్న భావనతో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అలోక్‌పై వేటువేసారు. అలోక్ మంచి విశ్లేషఖులని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని చెపుతూ ఆయన్ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శాంతిభద్రతలపై రాజీపడిన నితీష్‌కుమార్ తాను రూపకల్పన చేసిన సొంత పార్టీకి ఆయనే తూట్లు పొడుచుకుంటున్నారని ఆయన అన్నారు. శాంతి భద్రతలు, అవినీతి, మతపరమైన విద్వేషాలపరంగా రాజీపడిపోతున్నారని ఎద్దేవాచేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 7517, మృతులు 28
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,32,344

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 7517 కేసులు నమోదయ్యాయి. మృతి 28 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,32,344కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,47,024మంది కోలుకోగా 53,852మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,468 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,64,380కి చేరగా,80,10,995మంది వరకు కోలుకున్నారు.1,48,511మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,92,022కి చేరింది.అందులో 68,07,602మంది కోలుకున్నారు. 71,800మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,838కి చేరింది.అందులో 40,43,869 మంది కోలుకున్నారు. 40,345మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,07,657కి చేరింది. అందులో 35,66,279మంది కోలుకున్నారు. 38,066 మంది మరణించారు.

## ఇంటర్‌లో 90% మార్కులు లేవని ఇల్లు అద్దెకివ్వనన్న ఓనర్

**బెంగళూరు, ఏప్రిల్ 28:** బెంగళూరులో అద్దె ఇళ్లల్లో ఉండే వారి కష్టాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే! బాధితులు తమ వెతలను నిత్యం నెట్టింట్లో పంచుకుంటూ ఉంటారు. ఇలాంటి ఓ ఘటన ప్రస్తుతం వైరల్‌గా మారింది. తన బంధువుకు ఇంటర్‌లో 90శాతానికిపైగా మార్కులు రాని కారణంగా ఇంటి యజమాని అద్దెకు ఫ్లాట్ ఇవ్వలేదంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టుపై ప్రస్తుతం పెద్ద చర్చనే జరుగుతోంది. ఇందుకు సంబంధించి తన బంధువు, ఇళ్ల బ్రోకర్‌తో జరిపిన వాట్సాప్ సంభాషణ షేర్ చేశాడు. తన కజిన్ ఓ ఫ్లాట్ యజమానిని సంప్రదించినట్లు అతడు పేర్కొన్నాడు. ఆ తర్వాత ఫ్లాట్ యజమాని కోరిక మేరకు లింక్డ్‌ఇన్ ప్రొఫైల్, జాబ్ జాయినింగ్ లెటర్, విద్యార్హతలు, పాన్, ఆధార్ కార్డులతో పాటూ తన గురించి వివరిస్తూ ఓ 300పదాల వ్యాసం కూడా తన బంధువు రాసి పంపించాడని తెలిపాడు. రెండు రోజుల తర్వాత మధ్యవర్తి నుంచి తన కజిన్‌కు మేసేజ్ వచ్చిందని పేర్కొన్నాడు. ఫ్లాట్ యజమాని ఇల్లు అద్దెకు ఇవ్వనన్నాడని మధ్యవర్తి తన బంధువుతో చెప్పినట్లు వెల్లడించాడు. ఇంటర్‌లో 90శాతం మార్కులు రాకపోవడంతోనే ఫ్లాట్ అద్దెకు ఇవ్వనని యజమాని చెప్పినట్లు మధ్యవర్తి పేర్కొనడంతో తన బంధువుకు దిమ్మతిరిగినంత పనైందని వాపోయాడు.



## పవార్, ఉద్ధవ్‌కు షాక్!
### పరిశ్రమల మంత్రి ఉదయ్ సమంత్ సంచలన వ్యాఖ్యలు

**ముంబై, ఏప్రిల్ 28:** మహారాష్ట్రలో మరోసారి పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ సంచలన కామెంట్స్ చేశారు. ఉద్ధవ్ వర్గం శివసేన, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)కి చెందిన 33 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని బాంబు పేల్చారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు పొలిటికల్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వివరాల్లోకి వెళితే, మాజీ సిఎం ఉద్ధవ్ ఠాక్రే గ్రూప్‌లో ఉన్న 13 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు షిండే గ్రూప్‌తో టచ్‌లో ఉన్నారని మంత్రి ఉదయ్ సమంత్ పేర్కొన్నారు. అలాగే మహాబలేశ్వర్‌లోని సిఎం షిండేతో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే రహస్యంగా సమావేశమయ్యారని అన్నారు. కాగా ఉదయ్ సమంత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. సిఎంకు మద్దతు తెలిపేందుకు రెడీగా ఉన్నారని స్పష్టం చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ వర్గం అప్రమత్తమైనట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, ఖర్ఘర్ ఘటన తర్వాత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను ఆ పదవి నుంచి తప్పిస్తారనే చర్చలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. కాగా షిండే వ్యవహార శైలి వల్ల బిజెపి మంత్రులు, నాయకుల్లో ఆగ్రహం పెరుగుతోందని, సిఎం పలు ఫైళ్లను క్లియర్ చేయడం లేదని తెలిసింది. బిజెపి రాష్ట్ర నేతలు హైకమాండ్‌కు సమాచారం అందించినప్పటికీ, కర్ణాటక ఎన్నికల వరకు వేచి ఉండాలని రాష్ట్ర నాయకత్వానికి చెప్పినట్లు వర్గాలు తెలిపాయి.

ఇదే సమయంలో ఎన్సీపి నేత అజిత్ పవార్, బిజెపి నేతలతో టచ్‌లోకి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. దీంతో అజిత్ పవార్ మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి అని ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో అజిత్ పవార్ స్పందించి తన చివరి శ్వాస వరకు ఎన్సీపిలోనే ఉంటానని స్పష్టం చేశారు.

## ఢిల్లీ విమానాశ్రయంలో బాంబు కలకలం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబు ఉందంటూ ఓ యువకుడు పోలీసులకు తప్పుడు సమాచారం ఇవ్వడం కలకలం రేపింది. మొదట బాంబు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. చివరికి అదంతా బూటకని తేలడంతో వారు కంగుతిన్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఇందిరా గాంధీ విమానాశ్రయంలో బాంబు పెట్టారు..వెంటనే అప్రమత్తం కావాలి అని ఓ యువకుడు పోలీసులకు కాల్ చేసి చెప్పాడు. దీంతో తక్షణమే ప్రత్యేక బృందాలు ఎయిర్‌పోర్టుకు చేరుకొన్నాయి. బాంబు కోసం గాలింపు చేపట్టాయి. అయినా బాంబు జాడ లభించలేదు. దీంతో అధికారులు సదరు యువకుడికి తిరిగి ఫోన్ చేశారు. కానీ అప్పటికే ఆ యువకుడు ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేశాడు. దీంతో ఇదంతా బూటకమని తేలింది. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు అతని ఫోన్ లొకేషన్ తెలుసుకొన్నారు. అతను ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాపూర్ చెందిన 20యేళ్ల జాకీర్‌గా పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# జార్ఖండ్ రాజ్‌భవన్‌లో మన్‌కీబాత్ వీక్షణకు ఏర్పాట్లు
## వంద మంది విభిన్న రంగాల అతిథులకు ఆహ్వానం

**రాంచి, ఏప్రిల్ 28:** ప్రధాని నరేంద్రమోడీ నెలవారీ నిర్వహిస్తున్న మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమానికి 100 మంది అతిథులతో వీక్షించే ఏర్పాట్లుచేసినట్లు జార్ఖండ్ రాజభవన్ వర్గాలు తెలిపాయి. ప్రధానిమోడీ ఆరోజు ఇచ్చే మన్‌కీ బాత్ ప్రసంగం వీక్షించేందుకు వందమంది ప్రత్యేక అతిథులను కూడా ఆహ్వానించారు. వీరిలో పద్మా అవార్డీలు, క్రీడాకారులు, ఉపకులపతులు, పౌర సమాజానికి చెందిన పలువురిని ఆహ్వానించినట్లు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. మోడీ కీలక ప్రసంగం వినేందుకు వీలుగా రాజ్‌భవన్ దర్బార్ హాలులో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. 2014 అక్టోబరు మూడవ తేదీ మొట్టమొదటి మన్‌కీబాత్ ప్రసారం అయిన సంగతి తెలిసిందే. వందవ ఎపిసోడ్‌ను వీక్షించేందుకు అన్ని ఏర్పాట్లు చేసామని ప్రముఖులందరి సమక్షంలో వందవ ఎపిసోడ్ వీక్షించనున్నట్లు గవర్నర్ సిపిరాధాకృష్ణన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని ప్రసంగం ముగిసిన తర్వాత అహూతులందరికీ విందును కూడా ఏర్పాటు చేసారు. పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 81 నియోజక వర్గాల్లో ప్రతి చోటా కనీసం 100 మంది వ్యక్తులతో వంద కేంద్రాల్లో మన్‌కీబాత్ వీక్షించే కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. పార్టీ నాయకులు కూడా ప్రధాని ప్రసంగం వినాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రతి పోలింగ్ బూత్‌నుంచి బిజెపి నేతలు ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. బిజెపి నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, మన్‌కీబాత్ యాప్‌పై తాముచేసిన కార్యక్రమాల వివరాలను అప్‌లోడ్ చేయాలని కోరారు. గత ఏడాది నవంబరు 27వ తేదీ ప్రసారం అయిన మన్‌కీబాత్‌లో జార్ఖండ్‌కు చెందిన లైబ్రరీమాన్‌గా పిలుచుకునే సంజయ్ కచ్చప్‌ను ప్రస్తావించారు. మారుమూల ప్రాంతాల వారికిసైతం విద్యాబోధన మద్దతు అందించారని, జార్ఖండ్‌లోని కోల్హన్ డివిజన్‌లోని 18 ప్రాంతాల్లో 18 లైబ్రరీలు సొంతంగా ఏర్పాటుచేసారని ప్రధాని ప్రస్తావించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి రామేశ్వర్ ఓరాన్ కచ్చప్‌ను సత్కరించి లైబ్రరీమాన్‌గా టైటిల్ అందించారు.

## రూ.360 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లు స్వాధీనం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తాజాగా 360 కోట్లరూపాయల విలువైన ఫిక్సెడ్ డిపాజిట్లను ఒకగ్రూపు కంపెనీల నుంచి స్వాధీనంచేసుకున్నారు. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెట్టినాడ్‌గ్రూప్‌పై నిర్వహించిన దాడుల అనంతరం ఈమొత్తాలను గుర్తించ స్వాధీనం చేసుకున్నట్లు తేలింది. రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న టాన్‌జెడ్కోపైనా ఇడి అధికారులు దాడులునిర్వహించారు. ఈనెల 24వ తేదీ పది ప్రాంతాల్లో సోదాలు దాడులు నిర్వహించారు. తమిళనాడు విద్యుత్‌పంపిణీసంస్థ ఆధ్వర్యంలోజరిగిన మోసం కుంభకోణానికి సంబంధించి ఈ సోదాలునిర్వహించారు. విశాఖ పట్టణం పోర్టునుంచి బొగ్గురవాణాకు సంబంధించి అధికమొత్తాలు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వందలకోట్ల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులు అందాయి. ఇడి కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. తమిళనాడు డైరెక్టరేట్ విజిలెన్స్ అవినీతినిరోధక శాఖపరిధిలో ఈ సోదాలునిర్వహించారు. చెట్టినాడ్ గ్రూపునకు అనుబంధంగా ఉన్న సౌత్ ఇండియా కార్పొరేషన్ కార్యాలయాల్లోను, టాన్‌జెడ్కో మాజీ డైరెక్టర్, టాన్‌జెడ్కో ఇతర అధికారులు, మరికొందరు కీలక అధికారులపైనా దాడులునిర్వహించారు. మద్రాస్‌లోని వెస్టన్ ఏజెన్సీస్ కార్యాలయంలోకూడా ఈ సోదాలు నిర్వహించారు. 360 కోట్ల విలువైన డిపాజిట్లను సౌత్ ఇండియా కార్పొరేషన్‌నుంచి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వరంగ సంస్థఅయిన టాన్‌జెడ్కోలోని కొందరు అధికారులు కుమ్మక్కు కావడం వల్లన 2001: 2019మధ్యకాలంలో టాన్‌జెడ్కోకు విపరీత నష్టాలు సంభవించాయని ఇడి అధికారులు తేల్చారు.

ప్రాథమికంగా ఆరునెలలపాటు బిడ్‌ను కేటాయించారని, తర్వాత 19 ఏళ్ల పాటు పొడిగించారని, సంబంధిత పార్టీలు ఇన్‌జెక్షన్ ఉత్తర్వులు తెచ్చుకోవడంతో టెండరును పొడిగిస్తూ వెళ్లారని తేలింది. 100 ఏళ్లనాటి చెట్టినాడ్‌గ్రూప్ విభిన్నరంగాల్లో విస్తరించింది. సిమెంట్ ఉత్పత్తి, లాజిస్టిక్స్, నిర్మాణరంగాల్లో బలీయంగా ఉంది. ఆదాయపు పన్నుశాఖ కూడా కంపెనీగ్రూప్ కార్యాలయాల్లో సోదాలునిర్వహించి 700 కోట్ల రూపాయలమేర పన్ను ఎగవేతకు పాల్పడినట్లు గుర్తించింది. సిబిడిటి విభాగంకూడా ఇందుకు సంబంధించి జరిపిన ఐటి సోదాల్లో 23 కోట్లరూపాయలు స్వాధీనంచేసుకుంది.



## సూరజ్ పంచోలి నిర్దోషి: సిబిఐ కోర్టు తీర్పు

**ముంబై, ఏప్రిల్ 28:** 2013 జూన్‌లో సంచలనం సృష్టించిన బాలీవుడ్ నటి జియా ఖాన్ మృతి కేసులో ముంబై సిబిఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. నటుడు సూరజ్ పంచోలీ దోషిగా నిరూపించే సాక్ష్యాలు లభ్యం కాకపోవడంతో కోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించింది. అంతకుముందు సూరజ్ తన ఇంటి నుంచి కోర్టుకు బయలుదేరుతున్న సమయంలో మీడియాతో మాట్లాడలేదు. చాలా ముభావంగా కనిపించారు. తల్లి జరీనా వహాబ్‌తో సూరజ్ కోర్టుకు బయలుదేరి వెళ్లాడు. సూరజ్ పంచోలీ కడిగిన ముత్యంలా బయటపడతారని అతని కుటుంబసభ్యులు చెప్పారు. 2013 జూన్ 3వ తేదీన బాలీవుడ్ నటి జియాఖాన్ ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకుంది. అయితే తాను రాసిన లేఖ ఆధారంగా జియా ఖాన్ ఆత్మహత్యకు సూరజ్ పంచోలీ కారణమని పేర్కొంటూ సెక్షన్ 306 కింద అరెస్టు చేయడం జరిగింది. జియో ఖాన్ రాసినట్లుగా చెబుతున్న లేఖను పోలీసులు జూన్ 10వ తేదీన స్వాధీనం చేసుకున్నారు. నటులు ఆదిత్య పంచోలీ జరీనా వహాబ్‌ల కుమారుడైన సూరజ్ పంచోలీ మృతురాలు జియాఖాన్‌తో సంబంధం నెరిపేవాడు. జియా ఖాన్ మృతికి కారణం ప్రియుడు సూరజ్ పంజోలీ అని జియా తల్లి రబియా ఖాన్ ఆరోపించారు. 2013 అక్టోబరులో సిబిఐ విచారణ కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించింది. అంతేకాకుండా తన కూతురిది ఆత్మహత్యకాదని హత్యని ఆమె ఆరోపించారు. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు జులై 2014లో మహారాష్ట్ర పోలీసుల నుంచి కేసు సిబిఐకి బదలీ అయింది. తన కూతురు జియా ఖాన్ సూరజ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉండేదని చెప్పింది. 2012 నుంచే సూరజ్ జియా ఖాన్‌లు డేటింగ్‌లో ఉండేవారని చెప్పుకొచ్చింది.

## యోగి ప్రభుత్వాన్ని స్టేటస్ రిపోర్ట్ కోరిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** గ్యాంగ్‌స్టర్, సమాజ్‌వాదీ పార్టీ లోక్‌సభ మాజీ సభ్యుడు అతిక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రాఫ్ అహ్మద్ దారుణ హత్యోదంతంపై దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజక వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. శుక్రవారం నుంచి విచారణ మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన ఈ జంట హత్యలపై సమగ్రంగా విచారణ చేపట్టనుంది. సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్ విశాల్ తివారీ ఈ పిల్‌ను దాఖలుచేసిన విషయం విదితమే. ఇటీవలే అతిక్ అహ్మద్ కుమారుడు అసద్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. అతని అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన అతిక్ అహ్మద్, అష్రాఫ్ అహ్మద్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయాగ్ రాజ్‌లోని ఓ ఆసుపత్రి వద్ద అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ప్రయాగ్‌రాజ్‌లో చోటు చేసుకున్న ఈ హత్యోదంతం ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతల వైఫల్యాన్ని చాటుతోందంటూ అడ్వొకేట్ విశాల్ తివారీ వ్యాఖ్యానించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర్యంగా పనిచేసే ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ కమిటీ ఏర్పాటు కావాలని కోరారు. విచారణ సందర్భంగా విశాల్ తివారీ తన వాదనలను వినిపించారు. 2017 నుంచి ఇప్పటి వరకు ఉత్తరప్రదేశ్‌లో 183 ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయని, అందులో ఫేక్ ఎన్‌కౌంటర్లే అధికంగా ఉన్నాయని విశాల్ తివారీ తెలిపారు. వాటన్నింటిపైనా సిబిఐ అధికారులు కూడా జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహత్గీ తన వాదనలను వినిపించారు. వాదనల సందర్భంగా సుప్రీంకోర్టు కీలక ప్రశ్నలను లేవనెత్తింది. వాటన్నింటికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సమాధానాలను ఇవ్వాలని ఆదేశించింది. అతిక్ అహ్మద్-అష్రాఫ్ అహ్మద్‌లను తరలించడానికి వినియోగించిన పోలీసు వాహనాన్ని నేరుగా ఆసుపత్రిలోకి ఎందుకు తీసుకెళ్లలేదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారించింది. ఆసుపత్రి ఆవరణ బయట వాహనాన్ని నిలిపివేసి అక్కడి నుంచి వారిని ఎందుకు లోనికి నడిపించుకుంటూ తీసుకెళ్లాల్సి వచ్చిందో వివరించాలని యోగి ప్రభుత్వాన్ని ఆదేశించింది ధర్మాసనం. పోలీసులు వారిని అలా తీసుకెళ్లడం వల్లే నిందితులు వారిపై కాల్పులు జరిపినట్లు భావించాల్సి వస్తోందని వ్యాఖ్యానించింది. దీనిపై ఓ సమగ్రమైన స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని సూచించింది. అసద్ ఎన్‌కౌంటర్‌పైనా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. గతంలో వికాస్ దూబె ఎన్‌కౌంటర్‌పై ఏర్పాటు చేసిన జస్టిస్ బిఎస్ చౌహాన్ కమిటీ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించింది. దీనికి ముకుల్ రోహత్గీ సమాధానాలను ఇచ్చారు. దీనిపై విచారణను జరిపించడానికి ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణనలోకి తీసుకుందని అన్నారు.

## వివాదాల కేంద్ర బిందువు రెజ్లింగ్‌సమాఖ్యచీఫ్
### నిస్సత్తువ జీవితంకంటే చనిపోవడమే మేలు
### తొలిసారి వీడియో విడుదల చేసిన బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్

**లక్నో, ఏప్రిల్ 28:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ ఎంపి బ్రిజ్ భూషణ్‌శరణ్‌సింగ్‌పై కేసునమోదుచేయాలన్న డిమాండ్‌తో నిరవధిక ఆందోళనచేసిన రెజ్లర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఎట్టకేలకు ఢిల్లీపోలీసులు చీఫ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టంచేసారు. ఈ మేరకు శుక్రవారం సుప్రీం బెంచ్‌కు అఫిడవిట్ దాఖలు చేసారు. ఆరు సార్లు ఎంపి అయిన 66 ఏళ్ల బ్రిజ్‌భూషణ్‌శరణ్ సింగ్ తరచూ వివాదాల్లోనే కొనసాగారు. ఒక రెజ్లర్‌ను వేదికపైనే కొట్టిన సంగతి తెలిసిందే. తన స్నేహితుడి హత్యను కెమేరాసాక్షిగా వెల్లడించి మరోసారి వివాదాల్లో ఇరుక్కున్న శరణ్‌సింగ్ ఇపుడు తాజాగా రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌గా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. సమాఖ్యకు గడచిన 12 ఏళ్లుగా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఏసియా సమాఖ్యకు ఉపాధ్యక్షుడుగా కూడా ఉన్నారు. లోక్‌సభలో కైసర్‌గంజ్ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌ను అందరూ శక్తిశాలి అని పిలుచుకుంటారు. యువకునిగా ఎక్కువకాలం అయోధ్యలోని అఖాడాల్లోనే గడిపాడు. ఐదుసార్లు బిజెపి ఎంపిగా ఎన్నికయ్యాడు. 2009లో ఎస్‌పి అభ్యర్థిగా కూడా ఎన్నికయ్యాడు. గతంలో గోండా, బలరామ్‌పూర్‌లనుంచి ఎన్నికయితే ఇపుడు కైసర్‌గంజ్ నుంచి ఎన్నికయ్యారు. హిందూత్వ సిద్ధాంతాలను బలంగా నమ్మే శరణ్‌సింగ్ ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పిలతో మంచి సంబంధాలున్న వ్యక్తి. 1989లో అయోధ్యమసీదు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. కర్‌సేవకునిగా చెప్పుకునే బ్రిజ్‌భూషణ్ బాబ్రీ మసీదు ఉద్యమంలోకూడా పాల్గొన్నాడు. ఎల్‌కె అద్వాని, ఎంఎంజోషి, ఉమాభారతి, కల్యాణ్ సింగ్‌లతో పాటు బ్రిజ్‌భూషణ్‌పేరు కుడా ఆనాడు పోలీసులు నమోదు చేసారు. అదేసమయంలో దావూద్ ఇబ్రహిం గ్యాంగ్ సభ్యులకు సహకరించాడన్న ఆరోపణలున్నాయి. అరుణ్‌గావ్లి అనుచరుడి కాల్చివేతలో నిందితుడిగా కూడా ఉన్నాడు. సుభాష్ ఠాకూర్, జయేంద్ర ఠాకూర్, పరేశ్‌దేశాయ్‌లు అరుణ్‌గావ్లి హత్యకేసులో నిందితుడు. టాడా చట్టం కింద కూడా డికంపెనీతో లింకులున్నాయని కేసులునమోదయ్యాయి. ప్రస్తుతం ఆయనపై హత్యాయత్నం, దాడులు, దోపిడీ కేసులున్నాయి. సుమారు 50కిపైగా విద్యాసంస్థలు నడుపుతున్నాడు. ఫార్మసీ, లా, వ్యవసాయం ఇతర కోర్సులు ఆయన సంస్థల్లో అభ్యసిస్తున్న విద్యార్థులు లక్షమందికిపైగా ఉన్నారు. ప్రతి ఏటా పలువురు విద్యార్థులకు ఫీజులు రాయితీ కూడా ఇస్తుంటాడని తేలింది. ఆతని కుమారుడు ప్రతీక్‌భూషణ్ గోండానుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెజ్లింగ్ సమాఖ్యలో పెద్దకుమారుడు కరణ్‌సింగ్ పాలకవర్గసభ్యుడు



## ప్రపంచదేశాల్లో 68.69 కోట్లకు చేరిన వైరస్ కేసులు
## 68.62 లక్షలకు పెరిగిన కరోనా మృతులు

**జెనీవా, ఏప్రిల్ 28:** ప్రపంచదేశాల్లోకరోనా రోజురోజుకూ కొత్త కేసులతో బెంబేలెత్తిస్తోంది. చిన్నదేశాల్లో అయితే మరింతగా ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 68.69 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.62 లక్షలమందిచనిపోయారు. మరో 39,355 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.87 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకి రాగా 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లమందికికరోనాసోకి 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.15లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.64 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.44 లక్షలమంది చనిపోయారు. మరో 15,593 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,623 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2,58,717మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,745 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.41కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 27,125 మందిచనిపోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,054 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు ప్రకటించిన హెల్త్‌బులిటెన్ల వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

# అట్టహాసంగా టిడ్కో గృహాల ప్రారంభోత్సవం



పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**కావలి(నెల్లూరు), ఏప్రిల్ 28 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో శుక్రవారం టిడ్కో జగనన్న నగర్ గృహాల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ శాఖా మాత్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సియం జగన్ భారీ ఫ్లెక్స్‌కు మహిళలు పాలాభిషేకం చేశారు. టిడ్కో గృహాల్లోకి లబ్దిదారుల ప్రవేశం చేయించారు. కొంతమంది లబ్దిదారులు నూతన గృహాలలో పాలు పొంగించి పూజలు నిర్వహించారు. దివంగత మాజీ సియం రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి సురేష్, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్‌లతో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి గృహ సముదాయాన్ని, అభివృద్ది పనులను చూపించారు. అనంతరం జరిగిన సభలో జ్యోతిప్రజ్వలన గావించారు.

ఈ కార్యక్రమాలలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, కావలి వైసిపి నేతలు ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్, వేముల చెన్నకేశవనాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్,గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, పొనుగోటి అనూరాధ, దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, షాహుల్ హమీద్, కుందుర్తి సోదరులు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, జంపాని రాఘ వులు, బిల్డర్ కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వడ్లమూడి వెంక టేశ్వర్లు, కనపర్తి రాజశేఖర్, పందిటి కామరాజు, తిరివీధి ప్రసాద్, రావులకొల్లు బాలకృష్ణ, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి భారతి రాజ్యాంగం వచ్చినట్లుంది: ప్రత్తిపాటి ధ్వజం

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), ఏప్రిల్28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిన్నటివరకు రాజారెడ్డి రాజ్యాంగం నడిస్తే ఇప్పుడు భారతి రాజ్యాంగం నడుస్తున్నట్లు కనపడుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవినాష్‌రెడ్డి అరెస్ట్ విషయంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తే రకరకాల అనుమానాలు కలుగుతున్నాయని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, చట్టాలు అమలు కావటంలేదనే అభిప్రాయం బలంగా వినిపిస్తుందన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసును సిబిఐ ఒక కొలిక్కి తీసుకురావటానికి ప్రయత్నం చేస్తుంటే, దానికి అధికారపార్టీ అనేక ఆటంకాలు సృష్టిస్తుందని ప్రత్తిపాటి అన్నారు. ఒకప్పుడు బీహార్‌లో ఇలాంటి అరాచకాలు జరిగేవని ఇప్పుడు మన రాష్ట్రంలో కూడా జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రజలకు వ్యవస్థలమీద నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. డబ్బులు, అధికారం ఉంటే ఈ రాష్ట్రంలో ఏదైనా సాధించవచ్చనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. రెండు చేతులతో ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయులను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రత్తిపాటి వివరించారు. అధికారంలోకి వస్తే ఉపాధ్యాయుల సమస్యలను తీరుస్తానని మేనిఫెస్టోలో పెట్టి తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా వారిని అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు. హామీలు అమలుచేయాలనే డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటువేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఇదే ఉపాధ్యాయులను బార్‌షాపుల దగ్గర, మరుగుదొడ్ల దగ్గర డ్యూటీలు వేసి అవమానించారన్నారు. ఇటీవల జరిగిన శాసనమండలి ఎన్నికలలో కూడా వారిని బెదిరించి ఓట్లు వేయించుకొని చావుతప్పి కన్నులొట్టపోయినట్లు గెలిచారన్నారు. ప్రతిపక్ష నేతల ఆస్తులపై దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేశారని ప్రత్తిపాటి విమర్శించారు. ఇప్పుడు ఉపాధ్యాయులను కూడ అలాగే ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందని ఈ సందర్భంగా వివరించారు. ఉద్యోగస్తులపై వేదింపులకు పాల్పడటం అనేది వారి పతనానికి నాంది అన్నారు. ప్రజలు ఎలాగు



మీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారు. వాళ్లల్లో తీవ్రమైన అసంతృప్తి ఇప్పుడు ఉద్యోగస్తులలో కూడా వచ్చిందని, వారు తిరుగుబాటు చేస్తే మీరు ఎక్కడ ఉంటారో ఆలోచించుకోవాలన్నారు. చంద్రబాబు సభలకు జనం లేరని మాట్లాడుతున్న చిలకలూరిపేట, సత్తెనపల్లి మం త్రులకు చూపు సరిగాలేదేమో కళ్లు చూపించుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. చంద్రబాబు సభలకు జనం తండోపతండాలుగా రావటంతో 4 నుంచి5గంటల వరకు సభ ప్రారంభం ఆలస్యమైనా ఆయనకోసం వేచిచూసి ప్రజలు సభలను విజయవంతం చేస్తున్నారని ప్రత్తిపాటి వివరించారు. బహిరంగసభలో చంద్రబాబునాయుడు చెప్పే ప్రతి మాట పూర్తిగా విని ప్రజలు వాటినుంచి విశేషమైన స్పందన చూపిస్తున్నారన్నారు. జగన్ పరిపాలన ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నామని మీరనుకుంటే ఇంటింటికి స్టిక్కర్లు అంటించాల్సిన అవసరం ఏముందన్నారు. మీరిచ్చిన పథకాలు రద్దువుతాయనే భయంతో ఆ స్టిక్కర్లు అంటిస్తున్నా ఉరుకొని మీరు అటు వెళ్లగానే ఆ స్టిక్కర్లను ప్రజలు తీసివేస్తున్నారంటే ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో ఆర్ధమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు.

## పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ జయంతి ఉత్సవాలు
## ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ

**సచివాలయం. ఏ ప్రిల్ 28. ప్రభాతవార్త.** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి వారు పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ గారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ నృత్య దినోత్సవ కార్యక్రమాన్ని ఏప్రిల్ 29. 2023 సాయంత్రం 5 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం వేదికగా రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి నేతృత్వంలో ఘనంగా నిర్వహించబోతున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి రజత్ భార్గవ తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక మరియు సాంసృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పర్యవేక్షణలో శ్రీమతి వంగపండు ఉష, ఛైర్‌పర్సన్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి మరియు ఎల్. జోగి నాయుడు, క్రియేటివ్ హెడ్, ఏపీ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి నేతృత్వంలో నిర్వహించదుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధులుగా రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, జనవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఏపీ ప్లానింగ్ బోర్డు మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, ఇతర మంత్రులు, శాసనసభ్యులు అధికారులు, అతిధులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఆంధ్రనాట్య కళాకారులు మరియు కేంద్ర సంగీత నాటక అకాడెమీ పురస్కార గ్రహీత కళాకృష్ణ గారిచే ప్రత్యేక నృత్య ప్రదర్శనతో పాటు ప్రఖ్యాత నృత్యకళాకారులు పద్మభూషణ్ వెంపటి చిన్న సత్యం కుటుంబ సభ్యులు, వెంపటి శ్రీమోయి, వెంపటి లక్ష్మీ కామేశ్వరి మరియు సంప్రదాయ శిక్షణాలయం వ్యవస్థాపకురాలు మరియు ప్రముఖ నర్తకి స్వాతీ సోమనాథ్ నృత్యం ఏర్పాటు చేయబడిందన్నారు. అలాగే వందలాది శాస్త్రీయ నృత్య కళాకారులు వారి గురువులతో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కావున ఈ కార్యక్రమంలో ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ అధికారి రజత్ భార్గవ కోరారు.

# వేదవిద్యార్థులే సమాజానికి దశ దిశ నిర్దేశం

## వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం
## ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ నజీర్





**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** వేదవిద్యలో ఉత్తీర్ణులైన విద్యార్థులు సమాజానికి దశ దిశ నిర్దేశం చేయాలని రాష్ట్రగవర్నర్,ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తెలిపారు. వేలాదిసంవత్సరాల క్రితమే గణిత,వైజ్ఞానిక, ఆర్థిక, సాంకేతిక,జ్యోతిష్య శాస్త్రాలను మన పూర్వీకులు వేదాల్లోని వైదిక అంశాలను మేళవించి ప్రపంచానికి తెలియజెప్పారన్నారు. వేదాల్లో ఆధ్యాత్మిక జ్ఞానంతోబాటు సాంకేతిక పరిజ్ఞానం దాగి ఉందన్నారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో శుక్రవారం ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం 7వ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ హోదాలో హాజరైన గవర్నర్ జస్టిస్ నజీర్ వేదాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక మానవ సమాజం శాంతి సౌఖ్యాలతో జీవించడానికి వీటిలోని అంశాలు ఎంతగానో దోహదం చేస్తాయని ఉద్ఘాటించారు. భారతీయులకు పూర్వీకుల నుండి వారసత్వంగా వేదాలు అందాయని, ప్రపంచవ్యాప్తంగా వీటిని వ్యాప్తిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేదపరిరక్షణ ప్రచారానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతగానో కృషి చేస్తోందని అభినందించారు. భాస్కరుని గణితశాస్త్రం, ధన్వంతరి వైద్యశాస్త్రం, విరాట సంహిత, భరద్వాజ విమానశాస్త్రం, కౌటిల్యుని అర్థశాస్త్రాలు వీటికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. అంతటి గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలను వేదవిద్య అందించిందని తెలిపారు. ప్రాచీన తాళపత్ర గ్రంథాలను డిజిటైజ్డ్ చేయడం ద్వారా మన విజ్ఞాన సంపదను భావి తరాలకు అందించడానికి టిటిడి విశేష కృషి చేస్తోందన్నారు. దాదాపు మూడువేల తాళపత్రాలను డిజిటైజ్ చేయడం గొప్పవిషయమన్నారు. ప్రపంచానికి భారతదేశం విజ్ఞాన సూచికగా నిలవడానికి మన సనాతమైన వేద విద్యేకారణమన్నారు. భాషజ్ఞానాన్ని ఒక తరంనుండి మరొక తరానికి అందించే అపారమైన సాధనఅన్నారు. సంస్కృతం భారతీయ భాషలన్నింటికీ తల్లిలాంటిదన్నారు. ప్రపంచంలోని ఇతర భాషలపైకూడా సంస్కృత భాషా ప్రభావం ఉన్నట్లు గుర్తించారన్నారు. మనదేశంలో ఇప్పటికీ కొన్ని గ్రామాలు సంస్కృతంలోనే మాట్లాడుతూ విద్యాబోధన జరుగుతోందన్నారు.

-పురస్కారాల ప్రదానం: ఎస్వీవేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో భాగంగా వేదవిద్యకు విశేష కృషి చేసిన హైదరాబాద్‌కు చెందిన వేదపండితుడు బ్రహ్మశ్రీ వి,సుబ్రమణ్యం శాస్త్రి సలక్షణ ఘనాపాటి ,చెన్నైకి చెందిన బ్రహ్మశ్రీ ఆర్. మణిద్రావిడ శాస్త్రికి మహామహోపాధ్యాయ పురస్కారాలను గవర్నర్, ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. అన్నవరంకు చెందిన బ్రహ్మశ్రీ కె, రామస్వామయాజి శాస్త్రి, మైసూరుకు చెందిన బ్రహ్మశ్రీ వంశీకృష్ణఘనాపాటికి వాచస్పతి పురస్కారాలను అందజేశారు. 390మందికి బ్యాచలర్స్‌డిగ్రీ, 125మందికి మాస్టర్‌డిగ్రీలు, 8మందికి ఎంపిల్‌లు, 16మందికి పిహెచ్‌డి పట్టాలు ప్రదానం చేశారు. జాతీయస్థాయిలో క్రీడలు, సాంస్కృతిక అంశాలు పరిశోధకా పత్రాలు పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ నజీర్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి జెఇఒ సదాభార్గవి, డిఇఒ భాస్కర్‌రెడ్డి, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యాం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసిబి అధికారుల దృష్టి

## వరుసగా మూడు సార్లు దాడులు
## సబ్ రిజిస్ట్రార్‌ను విచారించిన ఏసిబి అధికారులు



బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**బద్వేలు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందా? కాకపోతే జిల్లాలోనే ఏ కార్యాలయంపై దాడి చేయని ఏసీబి అధికారులు బద్వేలునే టార్గెట్ చేస్తున్నారంటే ఇక్కడ ఏం జరుగుతోంది? అవినీతిలో జిల్లాలోనే మొదటి స్థానమా? ఏసీబి అధికారులు గత కొద్ది రోజులుగా బద్వేలు కార్యాలయంపై ప్రత్యేక దృష్టి పెట్టి అవినీతి జరుగుతున్న తీరును క్షుణ్ణంగా నిఘా పెట్టి ఒక్కసారిగా దాడి చేశారంటే ఇక్కడ జరుగుతున్న వ్యవహారం పూర్తిగా అవినీతి అని స్పష్టంగా బట్టబయలైంది. బద్వేలులో భూములు, స్థలాల క్రయ విక్రయాలు ఎక్కువగా జరగడమేగాక 8 మండలాలకు బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా ఉండడంతో అవినీతిలో నిలువు దోపిడీ జరుగుతున్నట్లు సమాచారం. గతంలో కూడా వరుసగా మూడు సార్లు ఏసీబి అధికారులు దాడులు చేశారు. అప్పుడు కూడా కఠినమైన చర్యలు తీసుకున్నారు. ఏసీబి అధికారుల నిఘాలో ఎక్కువగా బయపడేది ఎక్కువగా మామూళ్ల వసూళ్ల చేస్తున్నట్లు కనపడుతుంది. బద్వేలులో 20 శాతం రిజిస్ట్రేషన్ భూములు ఉండగా పోరుమామిళ్ళ ప్రాంతంలో ఎక్కువగా రిజిష్టర్ భూములు క్రయ విక్రయాలు జరుగుతుంటాయి. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు కూడా పోరుమామిళ్ళ ప్రాంతం నుండి మరియు బద్వేలు ప్రాంతం నుండి కూడా ఎక్కువగా జరుగుతుంటాయి. నిత్యం కొనుగోలు, అమ్మకాలు జరుగుతుండడం వలనే రోజూ ప్రజలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిటలాడుతుంది. ముఖ్యంగా సమయపాలన కూడా పాటించకుండా అధికారులు పనులు చేస్తూ వచ్చిన కాడికి దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యాలయంలో ఎక్కువగా అవినీతి జరుగుతుందని వరుస ఏసీబి దాడులతోనే బట్టబయలవుతుంది. రాష్ట్రంలో ఏసీబి దాడులు కార్యాలయాలపై ఒక్కసారి చేపడితే జిల్లాలో బద్వేలు ఎస్ఆర్వో కార్యాలయాన్నే టార్గెట్ చేశారంటే అర్థమవుతుంది. ఇదిలా ఉంటే ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో రాజ్యమేలుతున్నారని పలువురిలో చర్చనీయాంశంగా మారింది. వారు చెప్పిందే వేదం, ఆడిందే ఆట, పాడిందే పాటగా మారిందనే ఆరోపణలు లేకపోలేదు. ముఖ్యంగా ఈసీలు, ఏవైనా ముఖ్యమైన పత్రాలు కావాలంటే వారు ఎంత అడిగితే అంత ఇవ్వాల్సిందే. దీంతో సబ్ రిజిస్ట్రార్‌కు, ప్రైవేట్ వ్యక్తుల మధ్య లావాదేవీలు ఎక్కువ జరుగుతుంటాయి. ఉదయం 6 నుండే కార్యాలయంలో ఆ ప్రైవేట్ వ్యక్తులు పనులు చేయడమే గాక రికార్డులు కూడా వారి ఆధీనంలో పెట్టుకొని పనులు చేస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయంలో పని చేయకూడదనే నిబంధన ఉన్నప్పటికీ నలుగురు వ్యక్తులను నియమించడం, ముగ్గురు వ్యక్తులు ఏసీబి అధికారులకు దొరకడం, వీరందరికీ జీత భత్యాలు ఎవరిస్తున్నారనే విషయంతోనే అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. రిజిస్ట్రేషన్ చేయాలంటే ముడుపులు ముట్టచెప్పనిదే కాగితంపైన పెన్ను పెట్టరు ఆ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది. క్రింది స్థాయి నుండి సబ్ రిజిస్ట్రార్ వరకూ ప్రతి ఒక్కరికీ మామూళ్లు ముట్టచెప్పనిదే పనులు జరగవనే విమర్శలున్నాయి. ఎవరైనా అడ్డం తిరిగితే వారి పనులు ఆలస్యంగా నిర్వహిస్తారు. మనకెందుకులే అని అడిగినకాడికి మామూళ్లు ఇచ్చి పనులు చేయించుకొని వెళ్తుంటారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రాత్రి 7, 8 గంటలైనా కూడా ప్రజలతో కిటకిటలాడడమేగాక లావాదేవీలు కూడా అప్పుడే నిర్వహిస్తారు. బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందని దీనిని బట్టి అర్థమవ్వడమేగాక ఏ సబ్ రిజిస్ట్రార్ వచ్చినా మామూళ్లు ముట్టచెప్పనిదే పనిచేయరనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు అధిక మొత్తంలో నగదు వసూలు చేస్తుంటారు. గతంలో ఇలాంటి సంఘటన జరిగి ఆర్డీవో కూడా సిబ్బందిని, అధికారులను హెచ్చరించారు. అయినా వారి పంథాలో మార్పు ఉండదు. వారు అనుకున్నది మాత్రం చేస్తూ పోతుంటారు. ఇలా బద్వేలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరుపై ఏసీబి అధికారులు ఎప్పటికీ దాడులు చేస్తూనే ఉంటారని దీనిని బట్టి అర్థమవుతుంది. దీనికి తోడు ఫిర్యాదులు కూడా ఎక్కువగా వెళ్ళడం వల్లే ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

## దేశాన్ని ఒక్కటిగా ఉంచేది హిందూసాంప్రదాయమే
### -జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో వివిధ సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నా భారతదేశాన్ని ఒక్కటిగా ఉంచేది హిందూ సాంప్రదాయమేనని జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్ తెలిపారు. దేశప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవదేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ రాధాకృష్ణన్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలోనికి చేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేశంలోనే ఆదర్శ సిఎంగా జగన్
### -ఎంపి మార్గాని భరత్

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్నాలలో ఇతర రాష్ట్రాలకంటే ఆదర్శ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని ఎంపి మార్గాని భరత్ అన్నారు. సంక్షేమం పేరుతో గుర్తుకు వచ్చే ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. తిరుమలలో ఆరునెలలకాలంలోనే శుభ్రత, పచ్చదనం చాలా మెరుగుపడిందని అన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టడానికి టిటిడి ఇఒ ధర్మారెడ్డి చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయన్నారు. శుక్రవారం ఉదయం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి భరత్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# రైతుల అభ్యున్నతికి సిఎం శ్రీకారం

## రైతుల సంతోషాన్ని ఓర్వలేని ప్రతిపక్షాలు - ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** రాష్ట్రంలోని రైతుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రతిరైతు సుఖసంతోషాలతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట ఉద్యానకళాశాల ఆవరణంలో పలు భవనాలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో సెనెట్ హాలు నందు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాడి పంటలకు రైల్వేకోడూరు ప్రసిద్ధి చెందిందని, అదేవిధంగా పాడిపంటలకు వచ్చే చీడపీడలను అణచివేయడంలో ఈ కళాశాల నందు శాస్త్రవేత్తలు అద్భుతంగా పని చేస్తున్నారని ఆయన ఉద్యాన కళాశాల సిబ్బందికి కితాబును ఇచ్చారు. అదేకోవలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ వాతావరణాన్ని చూసి ఇక్కడ ఉద్యాన కళాశాల యూనివర్శిటీని ఏర్పాటు చేయడం ఆయన రైతుబిడ్డ అనడానికి ఒక ఉదాహరణ అని అన్నారు. ముఖ్యంగా అరటి, బొప్పాయ, మామిడి పంటలకు ఈ ప్రాంతం ఎంతో అనువైన ప్రాంతమని ఈ ప్రాంతంలోని రైతులు చక్కటి పంటలతో సమృద్ధిగా పాడి పంటలను ప్రేరేపిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మనుషులోని మాటగా తాను వ్యవసాయ మంత్రి అయినా తన మిత్రుడు కొరముట్ల శ్రీనివాసులు రాబోయే రోజుల్లో వ్యవసాయశాఖ మంత్రిగా ఉండాలని ఈ విషయాన్ని అందరితో పంచుకోవాలని మంత్రి అనడంతో పాల్గొన్న విద్యార్థులు, ఉద్యానకళాశాల అధ్యాపకబృందం చప్పట్లతో మారుమ్రోగించారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతుభరోసా కేంద్రాలు, రైతులకు ఉపయోగపడే ప్రతి గ్రామ సచివాలయంలో ఉద్యానశాఖ, అగ్రికల్చర్ తదితర శాఖలను ఏర్పాటు చేసి రైతులు వేరే ప్రాంతానికి వెళ్లకుండా వారి గ్రామాల్లో ఉండే సచివాలయంలోని సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుబిడ్డగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడపడుతున్నారని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. అదేకోవలో ఈ ప్రాంతంలో ఉన్న ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు అందరూ చక్కటి విద్య ద్వారా విద్యార్థులకు చక్కటి బోదనను అందజేసి రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా ఈ కళాశాలలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, వైస్‌ఛాన్సలర్ జానకిరామ్, డాక్టర్ కె.గోపాల్, సిహెచ్ రూట్, స్వరాజ్యలక్ష్మీ, సదరున్నీసా, శ్యామ్‌సుందర్‌రెడ్డి, యువరాజు, బాలక్రిష్ణ, శివరామక్రిష్ణ, కోడూరు అగ్రికల్చర్ ఎడి కవిత, ఎఒ సుధాకర్, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అధికారులు నియంతలుగా వ్యవహరిస్తున్నారు

## - ఫ్యాక్షన్‌ను ప్రోత్సహించవద్దు - తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫైర్

**యల్లనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఉపాధి పనుల విషయంలో ఇరువర్గాల వారు ఘర్షణ పడ్డారు. దీంతో ఒక వర్గానికి చెందిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయగా మరొక వర్గంపై బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేయడంపై శుక్రవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి యల్లనూరు పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యల్లనూరు మండలంలో వైఎస్ఆర్ పార్టీ రావడానికి కార్యకర్తలు సాయశక్తులా పనిచేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత యల్లనూరు మండలంలో కొంత మంది నాయకులు వైఎస్ఆర్ పార్టీ స్థాపించినప్పటి నుండి పనిచేసిన వారిని పట్టించుకోవడంలేదన్నారు. మండలంలోని దంతపల్లి నుండే గతంలో ఫ్యాక్షన్ మొదలైందన్నారు. యల్లనూరు మండలంలో దాదాపు 30 గ్రామాలు వుండగా వాటిలో 18 గ్రామాల్లో ఫ్యాక్షన్ వుండేదన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వారన్నారు. కక్షలు, కార ప్రణ్యాల కోసం తమ జీవితాలను బలి చేసుకోవద్దని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కోరారు. దళిత మహిళ ఎంపిపి అయినా మండల అధికారులు సరైన గౌరవం ఇవ్వడంలేదన్నారు.

# చంద్రబాబు పగటి కలలు కనడం మానాలి

## - రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయం ఖాయం
## - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త బ్యూరో: తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని చంద్రబాబు పగటికలలు కంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సిపి పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని, కేవలం కేడర్‌ను కాపాడుకోవడం కోసమే చంద్రబాబు తంటాలు పడుతున్నారని తెలిపారు. నగరంలోని 40వ డివిజన్‌లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్దిని వివరించారు. స్థానికంగా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు ఏడాది కాలంగా గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రజల గడప వద్దకు వెళ్తున్నామని, జగన్ నాయకత్వం పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు తోడు సచివాలయ వ్యవస్థ పనితీరు బాగుందని ప్రజలు చెబుతున్నారన్నారు. జనం సంతోషంగా ఉంటే చంద్రబాబు మాత్రం బాధపడుతున్నారని అన్నారు. అధికారం రాదన్న ఫ్రస్టేషన్‌లో సీఎం జగన్‌పై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏకంగా రూ.2 లక్షల కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. చంద్రబాబుకు ప్రజా సంక్షేమం పట్ల విజన్ లేదని, కేవలం అధికారంలోకి రావడం మాత్రమే ఆయన విజన్ అన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు చంద్రబాబు ఎప్పుడూ వ్యతిరేకమేనని అన్నారు. గతంలో వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఇస్తామంటే అవహేళన చేశారని గుర్తు చేశారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా అన్ని వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తిగా వైఎస్ జగన్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రజల్లో వైసీపీకి ఆదరణ పెరిగిందని, మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, జేసీఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, కార్పోరేషన్ల డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, వైసీపీ బీసీ విభాగం రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, వైసీపీ నాయకులు ఖాదర్, షరీఫ్, సందీప్, ఇసాక్, నల్లప్ప, గజ్జల లక్ష్మణ్, గౌతమి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

## టిటిడికి స్మార్టుమీటర్లు విరాళం




**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో టిటిడి అవసరాలకు ఉపయోగించడం కోసం ఐబాట్ ఎనర్జీ ఇండియా సిస్టమ్స్ లిమిటెడ్ సంస్థ టిటిడికి స్మార్టుమీటర్లు విరాళంగా అందించింది. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలకు 2,500 స్మార్టుమీటర్లను సంస్థ సిఇఒ కర్నూలుకు చెందిన శ్రీధర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ స్మార్టు మీటర్లు విలువ సుమారు 2కోట్లు రూపాయలు ఉంటుం దన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



## స్పందనలో సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు

### -సీఎం జగన్ కి వివరించిన కలెక్టర్



ప్రభాతవార్త–ఏలూరు : స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి చెప్పారు. స్పందన, పేదలందరికీ ఇళ్ళు, జగనన్న భూహక్కు, భూరక్ష, నాడు–నేడు కార్యక్రమాల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి శుక్రువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాదని, ఈ కార్యక్రమాన్ని మరింత మెరుగుగా తీర్చిదిద్దేందుకు మే 9వ తేదీ నుండి 'జగనన్నకు చెబుదాం ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం 1952 హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు తమ స్పందన దరఖాస్తు పరిష్కార విధానంపై ఫోన్ చేయవచ్చన్నారు. హెల్ప్ లైన్ నెంబర్ పై ప్రజలకు విస్తృత అవగాహన కలిగేలా వాలంటీర్లు ప్రజలకు తెలియజేసేలా, ప్రతీ గ్రామ/వార్డ్ సచివాలయాలలో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలలో నాణ్యత ఉండేలా అధికారులు పనిచేయాలని, అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరువస్తుందన్నారు. 'జగనన్నకు చెబుదాం ' కార్యక్రమంలో స్పందన దరఖాస్తుల పరిష్కార విధానాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నేరుగా పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రతీ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి ప్రతీ నెల రెండుసార్లు ఆయా జిల్లాలో పర్యటించి స్పందన దరఖాస్తుల పరిష్కారాలపై సమీక్షిస్తారన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అయిన స్పందన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమీక్షిస్తారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో స్పందన కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులు రీఓపెన్ కాకుండా దరఖాస్తుదారుడు సంతృప్తికరమైన రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ అపూర్వ భరత్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు చంద్ర భాస్కర రెడ్డి, సత్యనారాయణ, డిఆర్డిఏ పీడీ విజయరాజు, ఆర్డీఓ పెంచెల్ కిశోర్, డీఈఓ రవి సాగర్, ప్రభృతులు పాల్గొన్నారు.

## ప్రజలకోసం చలువ పందిళ్ళు చలివేంద్రాలు ఏర్పాటుచేయాలి



భీమవరం: ఏప్రిల్ 28 ప్రభాతవార్త : జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో చలువ పందిళ్లు, చలివేంద్రాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై చలువ పందిళ్లు, చలివేంద్రాలు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ సర్వీసులు, స్పందన, ఎస్ డి జి గోల్స్, టిడ్కో హౌసింగ్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం నుండి 15 రోజులు పాటు వేసవి ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉ ంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ ప్రజలు సంచరించే కూడళ్ళు, మార్కెట్లు, తదితర ప్రదేశాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలను ఎండ తీవ్రత నుండి రక్షించిన వారం అవుతాం అన్నారు. ఇప్పటికే భీమవరం పట్టణంలోని బుధవారం మార్కెట్, బస్టాండ్ ప్రాంతాల్లో చలువ పందిళ్లను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదే తరహాలో జిల్లాలోని మిగతా పట్టణ ప్రాంతాల్లో కూడా చలువ పందిళ్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో షాపింగ్ మాల్స్ ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ ఇతర కూడళ్ళ వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చలివేంద్రాలలో బార్లీ, రాగిజావ, మజ్జిగ వంటి పానీయాలను నాణ్యతతో అందించేలా చూడాలన్నారు. వార్డు సచివాలయాల్లో సర్వీసులను నిర్ణీత గడువులోపుగా అందించాలన్నారు. స్పందన ఫిర్యాదులలో సంతృప్తికరమైన పరిష్కారాన్ని చూపకపోవడంతోనే పిటీషన్లు తిరిగి ఓపెన్ అవుతున్నాయని ఇలా జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అలాగే వార్డు సచివాలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల మార్జిన్ల వెంబడి ఫేవర్ బ్లాక్స్ ఏర్పాటు ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత పనులను పూర్తి చేయాలని సూచించారు. ఎస్ డి జి గోల్స్ సాధనలో బెంచ్ మార్క్ పెట్టుకుని పని చేయాలన్నారు. టిడ్కో గృహాల నిర్మాణాలు 75% పూర్తయిన వాటినీ నూరు శాతం సంబంధిత ఏజెన్సీ లతో మాట్లాడి ఎక్కువ మేస్త్రీలను, పనివారిని పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే లోన్లు మంజూరుని కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. లోన్లు మంజూరు విషయంలో ఇబ్బందులు తలెత్తితే లీడ్ బ్యాంకు మేనేజర్ తో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. చనిపోయిన లబ్ధిదారుల స్థానంలో వారి కుటుంబీకులకు ఇంటిని కేటాయించేందుకు అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.


## జగన్ పట్ల జనంలో పరిపూర్ణ నమ్మకం



తణుకు: ప్రభాతవార్త : కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందజేయడం జరుగుచున్నది రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం తణుకు పట్టణంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా 85 వ రోజు 18, 19 వార్డులలో మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నేరుగా తమ ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుచున్నదన్నారు, ప్రభుత్వం గ్రామ సచివాలయాలు అనే గొప్ప వ్యవస్థను తీసుకురవడం ద్వారా పాలనను సులభతరం చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను తమ ఇంటి వద్దకే అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని, వార్డులలో పర్యటించినప్పుడు ప్రభుత్వం పట్ల ప్రజలు విశేష నమ్మకంతో పాటు, ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రేషన్, పెన్షన్ తదితర ధృవీకరణ పత్రాలు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా వాలంటీర్లు చక్కగా ఇంటికి తీసుకువచ్చి సేకరించడం ద్వారా మహిళల గౌరవాన్ని నిలుపుతున్న ప్రభుత్వం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ప్రజల చల్లని దీవెనలతో భవిషత్ రోజులలో మరెన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తామని ఆయన తెలిపారు. మహిళల సాధికారతకు, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కుటుంబ అభివృద్ధి దిశగా మహిళలు అడుగులు వేసేందుకు వైయస్సార్ ఆసరా, చేదోడు, చేయూత వంటి పథకాలను అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రైతు రుణాలను మాఫీ చేస్తాను అని ఇచ్చిన మాటను నిలుపుకున్నారని గుర్తు చేశారు. విద్యా , వైద్య రంగంలో కని విని ఎరుగని రీతిలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చామని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వెల్లివిరిసిన మానవత్వం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : మానవత్వం చాటి చెప్పిన శ్రీసీతా మహాలక్ష్మీ వృద్ధాశ్రమం నిర్వాహకులు శేఖర్. అందరూ ఉండి కూడా బఎవరూ పట్టించుకోకపోవడంతో నిరాదరణకు గురైన వృద్ధురాలిని మానవతా దృక్పథంతో ‌స్థానిక శ్రీసీతామహాలక్ష్మి వృద్ధాశ్రమం నుంచి నిర్వాహకులు శేఖర్ అక్కున చేర్చుయికోవడంతో తనలో ఉన్న మానవత్వాన్ని చాటి చెబుతుందని గుర్వాయిగూడెం సర్పంచ్ గుబ్బల సత్యవేణి అన్నారు. మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో గత మూడు రోజులుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో చెట్టు కింద కాలం వెళ్ళదీస్తోంది. గ్రామానికి చెందిన వృద్ధురాలి పరిస్థితిని చూసి మహిళా పోలీసు అందించిన సమాచారంతో శేఖర్‌కు తెలియజేయడం జరిగిందన్నారు. సర్పంచ్ సత్యవేణి శుక్రవారం మాట్లాడుతూ వృద్ధురాలి దీన స ్థితి తెలియజేయగానే శేఖర్ హుటాహుటీనా గుర్వాయిగూడెం వచ్చి వృద్ధురాలిని తన ఆశ్రమానికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. అందరూ ఉండి కూడా అనాథలా మిగిలిన వృద్ధురాలికి తన ఆశ్రమంలో చోటు కల్పించి ఆమెకు సపర్యలు చేయడానికి సిద్ధపడిన శేఖర్ ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని సర్పంచ్ సత్యవేణి, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ గత మూడ్రోజులుగా అన్నపానీయాలు లేకపోవడంతో చాలా నీరసంగా ఉందని, ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేలా కృషి చేస్తానని శేఖర్ తెలిపారు.


కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

వెంకటేశ్వరపురం బ్రాంచ్ (1391) డి.నెం. 40-15-9/13, లక్ష్మి విల్లా, లబ్బిపేట, విజయవాడ-520010. ✆ 8331015687

**సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (2) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ నిమ్మగడ్డ శ్రీరామ్** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.1,83,97,539/- (అక్షరాల ఒక కోటి ఎనభై మూడు లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **07.09.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **27.04.2023 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి చెల్లించవలిసిన బకాయి **రూ.1,83,97,539/- (అక్షరాల ఒక కోటి ఎనభై మూడు లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల ముప్పై తొమ్మిది రూపాయలు)** + వడ్డీ, ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**ఐటమ్ నెం.1:** పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్–రిజిస్ట్రీ, పెదపాడు మండలం, వట్లూరు గ్రామం, **ఆర్.ఎస్. నెం. 399/2 నందు ఎ. 0.38 సెంట్లు (హెక్టార్లు 0.154). హద్దులు:** తూర్పు: వేగుంట సత్యం భూమి, దక్షిణం: జీఎన్‌టి రోడ్డు, పడమర: డి. లక్ష్మారెడ్డి యొక్క భూమి, ఉత్తరం: వేగుంట సత్యం భూమి. **ఐటమ్ నెం.2:** పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్–రిజిస్ట్రీ, పెదపాడు మండలం, వట్లూరు గ్రామం, **ఆర్.ఎస్.నెం. 399/1 నందు ఎ. 0.38 సెంట్లు (హెక్టార్లు 0.154). హద్దులు:** తూర్పు: నిమ్మగడ్డ శ్రీరామ్ భూమి, దక్షిణం: జీఎన్‌టి రోడ్డు, పడమర: డి. లక్ష్మారెడ్డి యొక్క భూమి, ఉత్తరం: వేగుంట సత్యం భూమి.

**తేది: 27.04.2023, ప్రదేశం: విజయవాడ** సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## కోడిపందాల శిబిరాలపై దాడి

ఆగిరిపల్లి ఏప్రిల్ 27 ప్రభాతవార్త: మండలంలోని వడ్లమానులో గల రామాయణం తోటలో జరుగుతున్న కోడిపందాలపై గురువారం పోలీసులు దాడి చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ బీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నూజివీడు రూరల్ సిఐ ఆర్ అంకబాబు పర్యవేక్షణలో ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు సిబ్బంది దాడి నిర్వహించారు. ఈ దాడిలో 11 మంది వ్యక్తులను, రెండు కోళ్లు, ఆరు కోడి కత్తులు, రెండు కార్లు, 11 బైకులు, 20,150 రూపాయలు నగదు సీజ్ చేసి వారిపై యానిమల్ క్రూయల్టియాక్ట్ కింద కేసును నమోదు చేసినట్టు ఎస్సై చంటిబాబు తెలిపారు.

## ప్రతి వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నాం...

### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త :పట్టణంలోని ప్రతి వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 35వ వార్డులో రూ 19 లక్షల 50వేల నిధులతో నిర్మించనున్న కాస్మో క్లబ్‌కు వెనుకవైపు రామాలయం మెయిన్ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వార్డుల వారీగా పరిశీలన చేసి ఇంకా ఎక్కడైనా సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు నిర్మించాల్సి ఉంటే వాటి పనులను కూడా చేపట్టడం జరిగిందని అన్నారు. పట్టణంలో ప్రజలు కోరిన విధంగా సూచించిన మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. తాను ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు ఉపయోగపడే విధంగానే ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసే దిశగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రజలు ఇంకా ఎక్కడైనా అభివృద్ధి పనులు కోరుకుంటే తక్షణం తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, కాస్మో పాలిటిన్ క్లబ్ అధ్యక్షులు అల్లూరి పద్మరాజు, పెనుమత్స వెంకటరామరాజు, వేగేశ్న రంగరాజు, కారుమూరి పెరుమాళ్ళ గుప్తా, కలిదిండి శ్రీనివాస్ వర్మ, కొత్తపల్లి అప్పలరాజు, పేరిచర్ల సత్యనారాయణ రాజు,డిపిఎం రంగరాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జే సి ఎస్ కన్వీనర్లు గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, నల్లం రాంబాబు, కొట్టి కుటుంబరావు, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, సాంబ్రాణి నరేష్, మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

**పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..**

వార్డులోని పార్కును ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా పార్కులో ఉన్న చెత్తను తొలగించాలని మునిసిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణను ఆదేశించారు. ఈ పార్కును వార్డు ప్రజల వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## ఇండియన్ బ్యాంక్ వారి ఆర్థిక సహాయంతో...

### సీలింగ్ ఫ్యాన్స్, ట్యూబ్ లైట్స్, ప్యూరిఫై వాటర్...



పెనుగొండ ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనతో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి డాక్టర్ కె.ఎస్.రాజు హాట్స్ అండ్ సన్స్ కళాశాల కరస్పాండెన్స్ డాక్టర్ కే.ఎస్ రాజు అన్నారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ,శ్రీ కోట్ల వెంకట్రామయ్య బాలికోనత పాఠశాల నందు ఇండియన్ బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో సీలింగ్ ఫ్యాన్స్ ట్యూబ్ లైట్స్ ,ప్యూరిఫై వాటర్ డిస్పెన్సర్ బహుకరణ ప్రధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ఎస్.రాజు విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థుల్లో ఒక డాక్టర్ కావాలన్నా, ఒక ఇంజనీర్ కావాలన్నా,ఒక టీచర్ కావాలన్నా, ఒక లాయర్ కావాలన్నా,ఒక పోలీస్ కావాలన్నా, ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదివితే సాధించవచ్చని కష్టం, ఇష్టం, ప్రతిభ కనబడితేనే విద్యార్థులకు విజయావకాశాలు దక్కుతాయిని అన్నారు.ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బి రఘు రామ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి మంచి స్థాయికి ఎదగాలని, భవిష్యత్తుకు ఆసరాగా నిలిచి ప్రతిభావంతులు గా నిలవాలని, విద్యార్థులు అనుకున్నది సాధించాలంటే మనస్సును అదుపులో ఉంచి పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషిచేసి మంచి నైపుణ్యం ద్వారా లక్ష్యం సాధించి, ప్రతిభావంతులుగా నిలవాలని తెలిపారు. స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఈ వేసవికాలంలో స్కూల్ విద్యార్థినులకు ప్యూరిఫై వాటర్ డిస్పెన్సర్ మరియు సీలింగ్ ఫ్యాన్స్ ట్యూబ్లైట్లు బహుకరించడాన్ని పద్మావతి అభినందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి రఘురాం ,ఏ బీఎం బి ప్రదీప్ కుమార్ ,శ్రీనివాసరావు ,నరేష్ ,రవి తదితరులు పాల్గొన్నారు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది ఇండియన్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లపు ఊట ధ్వంసం

లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 28.... చింతలపూడి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధి లోశుక్రవారం చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామంలో మరియు లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామంలో మరియు టి. నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో చింతలపూడి సెబ్ సిబ్బంది దాడులు జరిపి నాగిరెడ్డి గూడెం గ్రామంలో ఇస్లవతు శోభన్ బాబు, భూక్యా రమేష్ అనే వ్యక్తుల మీద కేసు నమోదు చేసి 10 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని,300 లీటర్ల బెల్లపు ఊటను నేరస్తలం నందు ధ్వంసం చేయడం అయినది.మరియు లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామంలో ఈడ రాజేష్ అనే వ్యక్తి నీ అరెస్టు చేసి ఆతని వద్ద నుండి 40 కేజీల బెల్లంను ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని ఇతనికి బెల్లం అమ్మిన తోచిలక రాయుడుపాలెం గ్రామానికీ చెందిన సమయముంతల వెంకట రామ తాతరావు ని ఇన్వాల్ చేయడం అయినది మరియు టి. నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలో జరభల దుర్గాప్రసాద్ అనే వ్యక్తి నీ అరెస్టు చేసి ఆతని వద్ద నుండి 5 లీటర్ల నాటు సారా ను ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం అయినది ఈ దాడులలో చింతలపూడి సెబ్ ఇన్స్పెక్టర్ సుంకర సాయి స్వరూప్ గారి అధ్వర్యంలో దుర్గా ప్రసాద్, బాలాజి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి దాహార్తిని తీర్చటం ఎంతో పుణ్యం



పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు పట్టణంలో ధర్మారావు ఫౌండేషన్ అధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మెన్ మరియు శాసనసభ్యులు డా.నిమ్మల రామానాయుడు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.పెచ్చెట్టి బాబు, జీవి జి ఎస్ ఎన్.రాజు, గౌరునాయుడు, రాయి ప్రసాద్, పీతల శ్రీనివాస్, ధనాని ప్రకాష్, పొట్నూరి శ్రీనివాస్, .ప్రభుదాసు, మహమ్మద్ జానీ,రావూరి అప్పారావు,కొలుకులూరి జయప్రకాశ్, రామభద్రరాజు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.నిమ్మల మాట్లాడుతూ మండు వేసవి కాలంలో గ్రామాల నుండి ఆసుపత్రి నిమిత్తం, వ్యాపారం నిమిత్తం, షాపుల్లో కొనుగోళ్లు నిమిత్తం, స్కూల్స్, కాలేజీ ఇతరత్రా పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే బాటసారులకు వారి దాహార్తిని తీర్చడానికి, ధర్మారావు ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లుగానే, ఈ సంవత్సరం కూడా పట్టణంలో మూడు ప్రాంతాల్లో మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## విద్యుత్ సమస్యల పరిష్కారంపై అవగాహనా పెంచుకోవాలి



గోపాలపురం ఏప్రిల్ 28, (ప్రభాతవార్త): విద్యుత్ సమస్యల పరిష్కార చర్యలపై వినియోగదారులందరు అవగాహన పెంచుకోవాలని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం (సిజిఆర్ఎఫ్) చైర్ పర్సన్, రిటైర్డ్ జడ్జి బి.సత్యనారాయణ సూచించారు. గోపాలపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సత్యనారాయణ విచ్చేసి వినియోగదారులు నుంచి వినతిపత్రాలు, సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవడానికి 1912 అనే టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసిన యెడల సమస్యను సంబంధిత అధికారి ద్వారా పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా వినియోదారులు చేసిన ఫిర్యాదుపై 6 గంటల్లో డిపార్ట్మెంట్ వారు పరిష్కార చర్యలు తీసుకోవాలని లేనియెడల అక్కడినుంచి గంటకు రూ.100 చొప్పున శాఖా వారు సదరు ఫిర్యాదు దారునికి చెల్లించవల్సి ఉంటుందన్నారు. సిజిఆర్ఎఫ్ అడ్రెస్స్ కు ఫోన్ ద్వారా గాని, ఆన్లైన్ ద్వారా గాని వినియోగదారులు తమ సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చునని, విశాఖకు రానవసరం లేదన్నారు. ఈ విధానంపై ప్రజల్లో మరింత అవగాహనా పెంచెందుకు పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చెయ్యాలని విద్యుత్ అధికారులకు చైర్ పర్సన్ సూచించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు సంకేతిక సభ్యులు పి.శ్రీనివాస్, స్వతంత్ర సభ్యులు రాయసం సురేంద్ర కుమార్, ఏలూరు ఎలక్ట్రికల్ టెక్నికల్ ఈఈ ఝాన్సీ, నిడదవోలు ఈఈ బి.వీరబద్రరావు, ఎడిఈ రవి శంకర్, గోపాలపురం ఏఈ మల్లేశ్వరరావు, తాళ్లపూడి ఏఈ చిలక.వెంకట్రావు, విద్యుత్ వినియోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జవహర్ నవోదయ సెలక్షన్ పరీక్ష



పెనుమంట్ర, ఏప్రిల్-28, ప్రభాతవార్త: జవహర్ నవోదయ విద్యాలయ సెలెక్షన్ టెస్ట్ నేడు ఉదయం గం 11:30 ని.ల నుండి మధ్యాహ్న 1.30 గం వరకు పెనుమంట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరుగుతుందని అని మండల విద్యాశాఖాధికారిణి డి. శారదా జ్యోత్స్న తెలిపారు. మొత్తం విద్యార్థులు 253 మంది, 14 మంది హాజర్నుతారన్నారు. ఇన్విజిలేటర్స్ గా చీఫ్ సూపరెంటెండెంట్ గా సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సాయి సూర్యనారాయణ . (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమంట్ర) సి ఎల్ ఓ జి శాంతయ్య ( జె ఎన్ వి పెదవేగి) గా ఉంటారని, విద్యాశాఖాధికారిణి శ్రీమతి డి. శారదా జ్యోత్స్న నవోదయ పరీక్ష సెంటర్ ను పరిశీలించి తగిన ఏర్పాట్లు విషయములో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని తగిన సూచనలు ఇవ్వడం జరిగినది.

## వినోద్ జైన్ కు జీవిత ఖైదుపై హర్షం
### మహిళా నేత కొవ్వూరి సీత



పెనుమంట్ర, ఏప్రియల్-28, ప్రభాతవార్త: తన అసభ్యకర ప్రవర్తనతో ముక్కుపచ్చలారని బాలిక అపార్ట్మెంట్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి కారకుడు,నిందితుడైన టిడిపి నాయకుడు వినోద్ జైన్ కు కోర్టు జీవిత ఖైదు విధించడంతో మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే విజయవాడ 2021 ఎన్నికల్లో టీడీపీ తరపున కార్పొరేటర్గా వినోద్ జైన్ పోటీ చేసి ఓడి పోయాడు. బాలికను వినోద్ జైన్ ఎవరికి చెప్పలేని విధంగా లైంగికంగా వేధించాడని,రెండు పేజీల సూసైడ్ నోట్లో వినోద్ జైన్ వేధింపులను, అకృత్యాలను బాలిక వెల్లడించడం బాలిక పడిన ఆవేదన అర్థం అవుతుందని మహిళా నేత కొవ్వూరి సీతా వెంకటనాగలక్ష్మి అన్నారు. అభం శుభం తెలియని చిన్న వయసులోనే లైంగిక వేధింపులకు గురి కావడం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందని అన్నారు. దీంతో స్పందించి రాష్ట్రంలోని మహిళా సంఘాలు, సామాజిక సేవ కార్యకర్తలు చేసిన పోరాటం వల్ల వెంటనే స్పందించి ముఖ్యమంత్రి వయసు జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం,మానవ హక్కుల సంఘం, మహిళ సంరక్షణ సంఘం నేత వాసిరెడ్డి పద్మ , పోలీసులు కేసు పై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఈలాంటి హాని బాలికలకు, మహిళలకు జరగకుండా ఉండాలని పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో బాలిక ఆత్మహత్య కేసులో టీడీపీ నేత వినోద్ జైన్కు పోక్సో కోర్టు జీవిత కాల శిక్ష, రూ.3 లక్షల జరిమానా విధించింది.మానవ రూపంలో ఉన్న మృగకామాంధుడికి కోర్టు విధించిన శిక్ష పట్ల మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని మహిళా నేత,ప్రజా ప్రతినిధి కొవ్వూరి సీతా వెంకటనాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## జై భారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర అధ్యక్షుడిగా పిల్లి డేవిడ్ కుమార్



నిడదవోలు ఏప్రిల్ 28 ప్రభాతవార్త : విజయవాడలో జరిగిన జై భారత్ ఎస్సీ ఎస్టీ బీసీ పోరాట సంస్థల ఐక్యవేదికగా ఏర్పడ్డ జై భారత్ సామాజిక విప్లవ రణభేరి మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు నిడదవోలుకు చెందిన సీనియర్ దళిత నేత పిల్లి డేవిడ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలో విజయ విహారం రమణమూర్తి పాల్గొని ప్రసంగించి ఘనంగా సత్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీల సమస్యల పరిష్కారానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడలలో నిరంతరం పోరాటం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు దళిత సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## నేడు నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నిడదవోలు ఏప్రిల్ 28 ప్రభాతవార్త : నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరం నందు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ తెలిపారు .ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## టి నరసాపురంలో భగీరథ జన్మదిన వేడుకలు



టి నరసాపురం, ఏప్రిల్-27, ప్రభాతవార్త: మండల కేంద్రం టి. నర్సాపురం మెట్టగూడెం సగరపేటలో గురువారం భగీరథ జయంతి ఉత్సవాలను సగర యూత్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా భగీరథ మహర్షిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు, శీతల పానీయాలు పంచారు. ఈ సందర్భంగా సగర సంగం నాయకులు నంద్యాల ప్రసాద్ మాట్లాడుతూ నింగి నుండి నేలకు గంగను తీసుకొచ్చినటువంటి మహా పురుషుడు భగీరథ మహర్షి అని అన్నారు. అటువంటి మహర్షి యొక్క జన్మదిన జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. భగీరథుడు సగరుడు అవ్వడం మాకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రసాద్ నంద్యాల వెంకటస్వామి సత్తెనపల్లి కరుణామయుడు నరసింహా స్వామి కళకళ ఉమామహేశ్వరరావు తాటిపట్టిరాటాలు సత్య నారాయణ నంద్యాల వీర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఆంధ్ర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జంగారెడ్డిగూడెంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించామని విశ్వహిందూ పరిషత్ సభ్యులు కేవీఆర్.సత్యనారాయణ (రాము) తెలిపారు. ఈ చలివేంద్రాన్ని వేసవి 40 రోజుల పాటు దాతల సహకారంతో కొనసాగిస్తామన్నారు. వీహెచ్పీ సభ్యులు కొంచాడ దుర్గాప్రసాద్ భూపతిదేవ్, కొప్పాక శ్రీనివాసరావు, వేమూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం పాటుపడాలి...
### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త :సహకార సంఘాలకు నూతన పాలకవర్గాలుగా నియమితులైన వారంతా కూడా రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా ఎంపికైన కొలుపూరి గౌరీ, డైరెక్టర్ గా ఎన్నికైన చికిలే విశ్వేశ్వరయ్య, మత్యపురి సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా ఎంపికైన కురెళ్ళ కాశీ విశ్వేశ్వర రావు, డైరెక్టర్లు పాలా నెల బాలుడు, పోతుల లీలాకర్ లు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసినప్పుడే త్రిసభ్య కమిటీలకు మంచి పేరు వస్తుందని, సహకార సంఘాలు కూడా ఆర్థికంగా బలోపేతం అయ్యే దిశగా త్రిసభ్య కమిటీలు పనిచేయాలని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో రైతులకు మేలు జరిగిందని, తిరిగి నేడు ఆయన కుమారుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు పూర్తిస్థాయిలో మేలు చేస్తున్నారని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు రుణాలు ఇచ్చి రైతు అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన త్రిసభ్య కమిటీలు బాధ్యతగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వీరవాసరం మండల పార్టీ కన్వీనర్ గూదూరి ఓంకార్, వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు, నూకల కనకారావు, కందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హాజరుకండి



టి.నర్సాపురం, ఏప్రిల్-28, ప్రభాతవార్త: ఏప్రిల్ 29 నుండి మే 3 వరకు టి. నర్సాపురం లో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు జరుగునని ఆలయ కమిటీ సభ్యులు లక్కోజు నాగేశ్వరరావు, కొక్కొండ శ్రీనివాసాచారి, డాక్టర్ చారి తదితరులు తెలిపారు. 29న ప్రధాన కలశ స్థాపన, హెూమాలు, యాగసాల, బలిహరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 30న గణపతి పూజ, జలాధివాసము దీపోత్సవము, తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. మే-01న మండపార్చనలు, అభిషేకములు సహస్రనామార్చనలు ఉంటాయన్నారు. మే-02న పుష్పనీరాజనము, వీరంగ, నారసాల, స్వామి అమ్మవార్ల ఊరేగింపు కార్యక్రమాలు, మే-03న వీరబ్రహ్మేంద్రస్వామి విగ్ర హాప్రతిష్ట కార్యక్రమం ,సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, రామలింగేశ్వర స్వామి నందీశ్వర,విగ్రహాల ప్రతిష్ట జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దాదాపుగా 15 లక్షలతో ఈ ఆలయంనిర్మించినట్లు వారుతెల్పారు. ఆలయ నిర్మాణం కోసం కోసం రాయలవరపు దుర్గా చారి 4 సెంట్లుస్థలం ఇచ్చారని తెలిపారు. బ్రహ్మశ్రీ రామడుగు విక్రమాచార్యులచే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగునని వివరించారు. గ్రామస్తులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పరీక్షా ఫలితాల్లో కె జి ఆర్ ఎల్ ఇంటర్ విద్యార్థుల హవా

భీమవరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త : భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ" ప్రెసిడెంట్ కొటికలపూడి గోవిందరావు, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మెంటే రామ్మనోహర్, కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్గర్నింగ్ బాడీ మెంబెర్స్ ఆధ్వర్యంలో నడుపబడుస్తున్న కె.జి.ఆర్.ఎల్.జూనియర్ కళాశాల ఇంటర్ మీడియట్ ఫలితాలలో కె.జి.ఆర్.ఎల్.జూనియర్ కళాశాల అత్యధిక ఉత్తీర్ణతాను సాధించారు. ఈ పరీక్షా ఫలితాలలో 65% శాతం ఫలితాలను సాధించగా ఫిషరీస్ గ్రూపులో జి. వి.ఎస్.ఎస్. శ్యామ్ అనే సీనియర్ విద్యార్థి 906 మార్కులతో భీమవరం టౌన్ ఫస్ట్ గా నిలిచాడు. యం.ఎల్.టి. లో 902 మార్కులతో బి. మేరీగ్రేస్, కె. దుర్గా ప్రసన్న 887 మార్కులతో, యం. పి. సి. గ్రూపులో 881 మార్కులతో ఎస్. కె. మెహ్మినా,బై. పి. సి. లో వై. అక్షయ 883 మార్కులతో, కె. మధుశ్రీ 853 మార్కులతో మరియు సి.ఇ.సి. లో ఎస్. హారిక మరియు పి. ఆశీర్వాద్ వీరంతా కళాశాల టాపర్స్ గా నిలిచారాని కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.వి.బి.గంగాధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మెనేజ్మెంట్ అధ్యక్షులు ప్రెసిడెంట్ కోటికలపూడి గోవిందరావు, కార్యదర్శి మెంటే రామ్మనోహర్ మరియు కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాస్ ఇతర గర్నింగ్ బాడీ మెంబెర్స్ ఈ విజయానికి సంతోషిస్తూ ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థిని విద్యార్థులను సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మెంటే రామ్మనోహర్ మెడల్స్ తో సత్కరించారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. మెంటే హరనాధ బాబు, పీజీ డైరెక్టర్ తోట రామ్మూర్తి , డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ యింటి రామచంద్ర మూర్తి , ఎంబీఏ డైరెక్టర్ డా. సి హెచ్ వినోద్ రావు , ఫార్మశీ డైరెక్టర్ డా.కవల.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా.డి. రాఘవ , బి ఇ డి ప్రిన్సిపాల్ ఎ. ధనలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పి.సతీష్ తదితరులు జూనియర్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.ఎమ్. వి. బి.గంగాధర్ రావు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు మరియు జూనియర్ కాలేజీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.ఎమ్. వి. బి.గంగాధర్ రావుని మనస్పూర్వక అభినందనలు తెలిపారు

## గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



గణపవరం ఏప్రిల్ 28 ప్రభాతవార్త: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సచివాలయంలలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ పి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు, డాక్టర్ పి. కిరణ్మయి ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతి ఇంటి ప్రక్కల తడిగా లేకుండా పొడిగా ఉండడం వలన దోమలు పుట్టకుండా ఉంటాయని అన్నారు. మలేరియా డెంగ్యూ జ్వరం రాకుండా కాపాడుకొనవచ్చునని వారు తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు కొబ్బరి చిప్పలు టైర్లు లలో నీరు ఉండ కుండా చూడాలని, ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ప్రతి సచివాలయంలోని ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జె విల్సన్ బాబు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు జగనన్న పరిపాలన పట్ల సదాభిప్రాయంతో ఉన్నారు



మండవల్లి ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) :తొంభై శాతం ప్రజలు జగనన్న పరిపాలన పట్ల సదాభిప్రాయంతో ఉన్నట్లు సర్వే లో స్పష్టమైందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్నార్ ) అన్నారు. శుక్రవారం మండవల్లి మండలం పెనుమాకలంక గ్రామ సచివాలయ పరిధిలోని నందిగామలంక లో "జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ "1 కార్యక్రమంలో పాల్గొన్నారు. గృహసారథులతో కలిసి కొన్ని ఇళ్లకు వెళ్లి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. గత ప్రభుత్వం కన్నా ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు గురించి వివరించారు. మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మరియు మండల జేసిఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, జడ్పిటీసి సభ్యురాలు ముంగర విజయనిర్మల, ఎంపీటీసీ సభ్యురాలు మోరు వెంకటరమణ, సర్పంచ్ నేతల నాగరాజు, వంగలపాటి సుబ్బారావు, భూపతి వరప్రసాద్, గృహ సారథులు, వాలెంటీర్స్, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు టిడిపి అధ్వర్యంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు




కైకలూరు ఏప్రిల్ 28 (ప్రభాతవార్త) : నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కైకలూరులోని కొరుకొల్లు రోడ్డు సెంటర్లో గల ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కె. కే. బాబు సహకారంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ని నిలుపుదల చేయటం చాలా బాధాకరమని పేద ప్రజలకి పట్టెడన్నం పెట్టడం కోసం తిరిగి అన్నా క్యాంటీన్ ని ప్రారంభించాం అన్నారు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వ హయాంలో ఐదు రూపాయలకే భోజనం పెట్టటం జరిగింది, కానీ ఈ ప్రభుత్వంలో పేదలకు పట్టెడు అన్నం పెట్టలేని , ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపి తిరిగి మళ్లీ టిడిపి ప్రభుత్వం వస్తే పేదవాడికి కడుపు నిండా అన్నం దొరుకుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జానీ, రాణి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాలకొల్లులో సాయేష్ అంత్యక్రియలు



పాలకొల్లు ప్రభాతవార్త : అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థి వీరా సాయిష్ దేహాన్ని పాలకొల్లు తీసుకొచ్చారు శుక్రవారం అంత్యక్రియలు జరిపారు. సందర్భంగా స్థానిక నాయకులు పలువురు ప్రముఖులు సాయిష్ మృతదేహాన్ని చూసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు . అతి ధైర్యశాలిగా సాయి ష్ పేరుపొందారున్నారు ఆయనను పిరికిపందలు కాల్చి చంపారని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు అన్నారు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు సాయిష్ దేహం పై పూలమాల ఉంచి నివాళులర్పించారు. స్థానికంగా పలువురు నాయకులు స్వచ్ఛంద సంస్థల వారు అంత్యక్రియల్లో పాల్గొన్నారు .

## ప్రతిభ చూపిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



దేవరపల్లి ఏప్రియల్ 28(ప్రభాతవార్త): ప్రభుత్వ విద్యా విధానంతో ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు మంచి ఫలితాలను అందిస్తున్నాయని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని యర్నగూడెం జూనియర్ కళాశాల విద్యార్థిని కోనా హారిక (939 మార్కులు), గోపాలపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థిని మౌనిక (968 మార్కులు)తో ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో మంచి ప్రతిభ చూపారు. వారి ప్రతిభను గుర్తించిన విద్యాశాఖా మంత్రి బొత్ససత్యనారాయణ శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో తనను కలిసేందుకు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ ఉన్నత విద్యకోసం సహకారం అందిస్తామని బొత్స హామీ ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందనటానికి ప్రభుత్వ కళాశాలలో చదివి ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా వారు సాధించిన మార్కులే ఉదాహరణని బొత్స అన్నారు.యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు, వైసిపి గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు, యర్నగూడెం గ్రామ సర్పంచ్ బొంతా భరత్ బాబు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నరహరిశెట్టి రాజేంద్రబాబు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ రాష్ట్ర సాధికారిత కమిటిలో తాతాజీ నియామకం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం టీడీపీ బీసీ సాధికారిత కమిటి సమావేశం జరిగింది. విశ్వబ్రాహ్మణ రాష్ట్ర సాధికారిత కమిటి ప్రమాణ స్వీకారం బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగింది. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి కనకాచారి పాల్గొన్నారు. 14మందిని రాష్ట్ర సభ్యులను కార్యవర్గ సభ్యులుగా నియమించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు చిట్రోజు తాతాజీని నియమించారు. టీడీపీ సీనియర్ నాయకుడు అయ్యప్పపాత్రుడుతో సహా పలువురు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిట్రోజు తాతాజీ విలేఖర్లకు తెలిపారు.

## మిని ముథూట్ ఫైనాన్స్ ప్రారంభం



గోపాలపురం ఏప్రిల్ 28, (ప్రభాతవార్త) : గోపాలపురంలో మిని ముతూట్ ఫైనాన్సీయర్స్ నూతన శాఖ కార్యాలయం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. వర్తక వాణిజ్య సంఘం అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి బ్యాంకును ప్రారంభించారు. గోపాలపురంలో ప్రారంభమైన ఈ నూతన శాఖ ఇండియాలో 863వ శాఖగాను, ఏపీలో 118వ శాఖగా ప్రారంభించినట్లు స్టేట్ హెడ్ కే.కన్నబాబు విలేకరులకు తేలిపారు. ఈ శాఖలో గోల్డ్ లోన్స్, అభరణాలు, గోల్డ్ కాయిన్స్, ఆరోగ్య భీమా, వాహన భీమా వంటి సదుపాయాలను కూడా తమ శాఖ ద్వారా కలిగిస్తున్నట్లు కన్నబాబు తెలిపారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్స్ బి.రాజేష్, కే.శ్రీధర్, మార్కెటింగ్ మేనేజర్ టీ.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం..



పెనుగొండ ఏప్రిల్ 28 ప్రభాతవార్త: కీ.శే. మాదాసు కనకారావు - శ్రీమతి సుబ్బలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ - వారి సహకారంతో కోదండ రామాలయం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 130 మందికి కంటి పరీక్షలుచేసి నిర్వహించి 22మందికి ఆపరేషన్ మిగిలిన వారికి మందులు కళ్ళజోడు సూచించారు. ఆర్ఆర్ లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు జరుగుతాయని. డాక్టర్ అల్లూరి లక్ష్మీ పతి రాజు తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మారిశెట్టి భార్గవ్ మాట్లాడుతూఉదయం నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు.ఈకార్యక్రమంలో తేజటీవీఎస్షోరూమ్ అధినేతతేజనాయుడు పలువురు ప్రముఖులుపాల్గొన్నారు.

## విజయదుర్గమ్మ వారికి వెండి తామర పూల దండ బహూకరణ

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో వేంచేసియున్న విజయదుర్గమ్మ వారికి రెడ్డి నాగేశ్వరరావు - సుబ్బలక్ష్మి దంపతలు రూ.40,116లు విలువైన వెండి తామర పువ్వుల దండనుశుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటి వారు సత్కరించారు. ఆలయ కమిటి చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాడ రామ్మోహన్రావు, సభ్యులు గుడిమెట్ల యుగంధర్, యర్రం ఉదయ్కుమార్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# పసిపిల్లలకు ఎసి వేస్తున్నారా?



**ఎండలకు మనమే తట్టుకోలేకపోతున్నాం. ఇక పసివాళ్ల సంగతేంటి? 'అందుకేగా ఎసి ఏర్పాటు చేశాం అంటారా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే కొత్త సమస్యలు చుట్టుముట్టే ప్రమాదం ఉంది.**

- పిల్లలు గదిలో ఉన్నప్పుడు ఎసి వేయొద్దు. ముందుగానే వేసి, వాతావరణం చల్లబడ్డాకే పిల్లల్ని గదిలోకి తీసుకెళ్లాలిం. ఉష్ణోగ్రత 27 డిగ్రీలకంటే తగ్గకుండా చూసుకోవాలి. చల్లదనం నేరుగా వారికి ముఖానికి తగలకుండా చేసుకోవాలి.
- ఏకధాటిగా వేసి ఉంచాల్సిన పనిలేదు. గది చల్లబడింది అనిపించాక ఆపేయొచ్చు. తలుపులు తరచూ తెరవకుండా ఉంటేచాలు.
- ఎసి గాలికి పిల్లల లేద చర్మం పొడిబారుతుంది. కాబట్టి, ఎక్కువగా మాయిశ్చరైజర్ రాయండి. చేతులు, కాళ్లు కప్పే దుస్తుల్ని వేయాలి. ఇవి చలి నుంచి వారిని కాపాడతాయి. టోపీని కూడా పెట్టండి. దుప్పటి కప్పుతుంటే మోచేతుల కిందకే ఉండేలా చూసుకోండి.
- నిర్ణీత కాలవ్యవదుల్లో తప్పకుండా సర్వీసింగ్ చేయించండి. దీనిలోనూ దుమ్ము చేరుతుంటుంది. ఈ సూక్ష్మకణాలు వాళ్లలో ఆస్తమా, అలర్జీలకు కారణమవుతాయి. అందుకే సర్వీసింగ్ తప్పనిసరి.
- ఇంట్లో ఒక గదిలోంచి ఇంకో గదిలోకి పిల్లల్ని తీసుకెళ్లడం మామూలే. కానీ ఒక్కసారిగా చల్లటి వాతావరణం నుంచి వేడి ఉన్న ప్రదేశంలోకి తీసుకెళ్లొద్దు. ఇది అనారోగ్యానికి దారి తీస్తుంది. ❑

# క్యాబేజీ చనా దాల్

**కావలసిన పదార్థాలు :** క్యాబేజి – ఒకటి, శనగలు– అర కప్పు, పచ్చి కొబ్బరి–అర కప్పు, కల్లి ముక్కలు– అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు– అయిదు, కరివేపాకు–రెండు రెబ్బలు, పచ్చిమిర్చి–ఒకటి, పసుపు–అరస్పూను, కారం– అరస్పూను, ఆవాలు, జీలకర్ర–అర స్పూను, కొత్తిమీర తరుగు– స్పూను, ఇంగువ–చిటికెడు, ఉప్పు, నూనె, నీళ్లు–తగినంత.

**తయారు చేసే విధానం :** ముందుగా శనగల్ని గంట పాటు నానబెట్టాలి. పాన్‌లో నూనెవేసి ఆవాలు, జీలకర్ర చిటపటలాడించి ఇంగువ, ఉల్లి, వెల్లుల్లి ముక్కలు, కరివేపాకు కలిపి వేయించాలి. దీంట్లోనే క్యాబేజీ, పచ్చి శెనగలు, మిర్చి వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అవసరమైతే అర కప్పు నీళ్లు కూడా వేయొచ్చు. క్యాబేజీ సగం ఉడికాక కొబ్బరి కలిపి మళ్లీ మూత పెట్టాలి. అయిదు నిమిషాల తరవాత స్టవ్ కట్టేసి పైన కొత్తిమీర తురుము చల్లాలి. ❑

# స్వయం సహాయక బృందాల ఏర్పాటుతో..

**ఉన్నత విద్య నభ్యసించిన ఆమె.. పెళ్లి తర్వాత కట్టుబాట్లకు విలువిచ్చి ఇంటికే పరిమితమైంది. అయితే ఆ గ్రామంలోని మహిళలు కనీస అవగాహన లేక ఎలా వెనకబడ్డారో గమనించి.. వారిని సాధికారత దిశగా నడిపించాలనుకుంది. అందుకోసం స్వయం సహాయకబృందాలను ఏర్పాటు చేసింది. ఆమే మధ్యప్రదేశ్‌కు చెందిన నీతూ నాగ్‌పురి ఆ విశేషాలు తన మాటల్లోనే...**



**మార్పు లేదని బాధపడితే సరిపోదు...** అందుకోసం మొదటి అడుగు మనమే వేయాలనేది నా తత్వం. మాది బాలాఘాట్ జిల్లాలోని థేమా అనే చిన్న పల్లెటూరు. హిందీలో పిజి చేశాను. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నప్పుడే పెళ్లికుదిరింది. మావారిది ఈ దగ్గర్లోని బొడా అనే గ్రామం. పెళ్లయ్యాక అత్తింట్లో అడుగుపెట్టిన కొన్ని రోజులకే.. ఆ ఊరి మహిళల స్థితిగతులు అర్థమయ్యాయి. వారెవరికీ కనీస స్వేచ్ఛ లేదు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా జీవించే ఈ ఊళ్లో ఆడవాళ్ల పరిస్థితి. జీవనవిధానం మారాలంటే వారు ఆర్థిక సాధికారత దిశగా అడుగువేయాలని భావించా. ఆ మార్పుకి నేను ముందడుగు వేయాలనుకున్నా. నా ఆలోచనను మా వారికి చెప్పాను. ఆయన చాలా సంతోషించి నాకు వెన్నుదన్నుగా నిలుస్తానన్నారు.

**స్వయం సహాయక సంఘాలతో..**

మా గ్రామంలో మొట్టమొదటి స్వయం సహాయక సంఘాన్ని 2017లో ప్రారంభించాను స్థానిక మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఇల్లిల్లూ తిరిగేదాన్ని. ఈ కార్యక్రమాలతో రోజంతా తీరిక లేకుండా గడిపేదాన్ని. ఆ సమయంలో నా భర్తే ఇంటి పనుల్లో సాయం చేసేవారు. రెండేళ్ల బాబుని అత్తమామలు చూసుకునేవారు. కొన్నిసార్లు పిల్లాడు నన్ను వదిలిపెట్టలేనప్పుడు వెంట సమావేశాలకు తీసుకెళ్లేదాన్ని. మహిళల్లో మార్పు తీసుకువస్తానని చెప్పినప్పుడు నన్ను మొదట నమ్మిది నా భర్తే ఇప్పుడు ఊరు ఊరంతా నాపై నమ్మకాన్ని ఉంచింది. ఈ క్రమంలో మా బంధువు తారా నాగ్‌పురి నా ప్రయాణంలో తోడయ్యారు. ఇద్దరం కలిసి పది స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేశాం. ఇంతకు ముందు కుటుంబ పెద్ద ఇచ్చిన కొద్దిపాటి మొత్తాన్నే ఆడవాళ్లు వ్యక్తిగత అవసరాలకు వినియోగించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు వారి చేతిలోనూ ఎక్కువ మొత్తంలో డబ్బు ఉంటోంది. దీనిద్వారా వారు పొదుపూ, మదుపూ చేయ గలుగుతున్నారు. అంతకు ముందు 7 నుంచి 8 వేలు ఉన్న వారి నెలవారీ ఆదాయం ఇప్పుడు పదివేలకు పెరిగింది. మహిళలు ఈ మొత్తాన్ని పిల్లల చదువుల కోసం వినియోగిస్తారు. మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తున్నారు. వ్యవసాయం, స్టాక్స్ వంటి వాటి గురించిన సమాచారం తెలుసుకుంటున్నారు. మా ఊరి మహిళల్లో వచ్చిన చైతన్యం గురించి తెలిసిన రిలయన్స్ ఫౌండేషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ (ఆర్ఎఫ్ఐఎస్) మా గ్రామంలో మరిన్ని సేవాకార్యక్రమాలకు చేయూత నివ్వాలనుకుంది. ముఖ్యంగా వ్యవసాయంలో దిగుబడులకు నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ సలహాతో ఎకరాకు రూ.400 ఖర్చుతోనే ఆకుతొలుచు పురుగుని అరికట్టి అధిక దిగుబడులను సాధజంచగలిగాం. భవిష్యత్తులో సామూహిక వ్యవసాయానికి ప్రణాళికలూ వేసుకుంటున్నాం. ❑



# వేసవిలో కూల్ కాటన్స్!

వేసవిలో కాటన్ దుస్తులు చుడీదార్లు, చీరలే కళ్ల ముందు మెదులుతాయి. కానీ వీటికన్నా వినూత్నంగా కనిపించే గౌన్ ఫ్రాక్స్ కూడా ఉంటాయి. అమ్మాయిలు వాటితో కూడా సమ్మర్‌లో కూల్‌గా, స్టయిల్‌గా కనిపించవచ్చు.







**చెలి చిట్కా**



గట్టిపడిన బూట్ పాలిష్‌కు కొద్దిగా టర్పంటైన్ చేరిస్తే చాలు.. మళ్లీ సులువు గా వాడుకోవచ్చు.

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో పక్క తడపడం-2



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

**లక్షణాలు:** తరుచు యూరినేషన్, యూరిన్ సరిగా రాకపోవడం, మూత్రం వచ్చే ముందు ముక్కడం, చుక్కలు చుక్కలుగా మూత్రం పడడం నిద్రా భంగం, అలసట, దప్పిక ఎక్కువగా ఉండడం గిల్టీ ఫీలింగ్, సిగ్గుపడడం, ఎవ్వరితోను సరిగా కలవలేక పోవడం ఉంటుంది.

**రిస్క్:** ఫ్యామిలీ హిస్టరీ, ఎడిహెచ్‌డి, బుద్ధి మాంద్యం, థైరాయిడ్ కిడ్నీ వ్యాధులున్న పిల్లలు స్ట్రెస్, ఆందోళన ఉన్నవారిలో, పోషకాహార లోపం ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్:** అలసట, ఫ్రస్టేషన్, యూరిన్ ఇన్ఫెక్షన్, ఆంగ్జైటీ న్యూరోసిస్, ఆత్మనూన్యత భావం, రాషెస్ (పొక్కులు), చదువులో, ఆటల్లో వెనకబడిపోవడం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** చైల్డ్ హిస్టరీ, ఫ్యామిలీ హిస్టరీ, ఫిజికల్ ఎగ్జామినేషన్, రక్తం, మూత్రం పరీక్షలు, కల్చర్‌టెస్ట్, ఎక్స్‌రే, స్కానింగ్ ద్వారా నిర్ధారాంచవచ్చు.

**జాగ్రత్తలు :** చికిత్స : పిల్లలకి సంవత్సరం నుండే టాయిలెంట్ ట్రైనింగ్ ఇవ్వాలి. పిల్లలు నిద్రపోయేముందు, మధ్యలో రెగ్యులర్‌గా లేపిమూత్ర విసర్జన చేయించాలి. క్రింద రబ్బర్ షీట్ వేయాలి. సాయంత్రం నుండి నీళ్ళు, జ్యూస్‌లు త్రాగించరాదు. రాత్రి 7–8 గంటలకే భోజనం పెట్టాలి. అంటే నిద్రపోయే 2 గంటల ముందే భోజనం పెట్టాలి. భోజనం పెట్టిన వెంటనే నిప్రుచ్చరాదు. చీకటి పడిన తర్వాత కాఫీ, టీ కోలా, కూల్‌డ్రింక్స్, సోడా చల్లని జ్యూస్‌లు, చెరుకురసం, ఐస్ క్రీమ్స్, చల్ల నీళ్ళు ఇవ్వరాదు. పిల్లలు ప్రశాంతంగా నిద్రపోయేలా తల్లిదండ్రులు లేదా పెద్దలు కబుర్లు, కథలు, మంచి విషయాలు చెప్పడం వల్ల స్ట్రెస్ తగ్గి నిద్రలో మూత్రం వస్తున్నప్పుడు పిల్లలు మేలుకునేలా చేస్తుంది. ఇంట్లో ప్రశాంత వాతావరణం ఉండాలి. పిల్లల ముందు తల్లి దండ్రులు కొట్లాడరాదు. లైఫ్ స్టయిల్ అలవాట్లు మార్చాలి. మూత్రాశయం, యురెటర్స్ బలింగా ఉండడం కోసం మంచి పోషకాహారం, ఎక్సర్‌సైజ్‌లు, ఆటలు ఆడించాలి. పిల్లల్ని తిట్టడం, కొట్టడం, పనిష్‌మెంట్ ఇవ్వరాదు. వాళ్ళను వాళ్లంతట వాళ్ళే లేచి బాత్‌రూమ్‌కి వెళ్లి మూత్ర విసర్జన చేసేలా ఎంకరేజ్ చేయాలి. అవసరమైతే గిఫ్ట్‌లు ఇవ్వాలి. ముందు ఇంట్లో వాళ్ళు ఆందోళన పడకుండా సమస్యని సరిదిద్దాలి. ఓట్స్, కార్న్‌ఫ్లేక్స్, గోధుమ పొట్టు, వాల్‌నట్స్, కిస్‌మిస్‌లు, ఫైబర్ ఉన్న ఆహార పదార్థాలు, అరటి, ఆపిల్,ద్రాక్ష, దానిమ్మ వంటి పండ్లు, క్యారట్, దోస ఆకుకూరలు, కాయకూరలు, వెజటబుల్ సలాడ్స్, తులసి రసం ఇవ్వాలి. బెడ్‌రూమ్‌లో చీకటిగా ఉండకుండా బెడ్‌లైట్ ఉంచాలి. స్కూల్ మారినా, ఇల్లు మారినా, ఇంట్లో క్రొత్తమెంబర్ వచ్చినా, ఎవరైనా చనిపోయినా, స్నేహితుల కామెంట్స్, అర్థం లేని భయాలు, టివిలో దయ్యాల సిని టమాలు, సెల్ ఎక్కువగా చూడడం చేయరాదు. అవసరమైతే బిహేవియర్ థిరపీ, హార్మోన్ రిప్లేస్ థిరపీ, సైకాలాజికల్ థిరపీ, బెడ్‌వెట్టింగ్ అలారమ్స్, మందులు, యురెత్రల్ డైలాటేషన్ వంటి సర్జరీలు 7–8 సంవత్సరాలు దాటిన పిల్లల్లో డాక్టర్ సలహాల్ని పాటించాలి.



**హోమియో చికిత్స :** కాల్కేరియాకార్బ్ బొద్దుగా ఎదుగుదల లోపం ఉన్న, జలుబు, టాన్సిలైటిస్ ఉన్న వారిలో ప్రక్క తడపడం వుంటే ఈ మందు ఇవ్వవచు . సినా కడుపులో పురుగులున్నప్పుడు కాష్టికం – మూత్రశయ కండరాల బలహీనత ఉన్నప్పుడు వాడవచ్చు. ఇవేగాక కాంథరిస్, కాలీఫాస్, స్పైజీలియా, ఆసిడ్‌ఫాస్ వాడవచ్చు. ❑

# లిప్ బామ్ చేసేద్దామా !

లిప్ అందాన్ని కాపాడుకునే తాపత్రయంతో ఈ మధ్య సౌందర్య ఉత్పత్తులను తెగ వాడేస్తున్నారు. అయితే, వీటిల్లోని హానికారక రసాయనాలు దీర్ఘకాలంలో అనేక అనారోగ్య సమస్యలకు కారణం అవుతున్నాయి. వీటికి బదులు సహజ సౌందర్య ఉత్పతులు వాడాలనుకుంటే.. సులువుగా తయారు చేసుకోగలిగిన వాటిల్లో లిప్‌బామ్ ఒకటి. దీని తయారీకి టేబుల్ స్పూన్ చొప్పున షియా బటర్, బీస్ వ్యాక్స్‌లను ఓ గిన్నెలో ఇ తీసుకోవాలి. ఈ మిశ్రమానికి రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె చేర్చి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో వేడి చేయాలి. కరిగేవరకూ ఈ మిశ్రమాన్ని గరిటెతో తిప్పుతూ ఉండాలి. తర్వాత దాన్ని కిందకిదింపి మూత ఉన్న చిన్న గాజు డబ్బాలో పోయాలి. చివరగా ఈ ద్రవానికి రెండు చుక్కల రోజ్ ఆయిల్‌ని కూడా చేర్చి చల్లారనిస్తే సరి నేచురల్ లిప్‌బామ్ తయారైపోతుంది. అందాన్నీ ఆరోగ్యాన్నీ కూడా పెంచుతుంది. ❑



# వాలి, రావణ మైత్రీ బంధం



విశ్రవసుని కుమారుడు రావణాసురుడు రావణుడు శివుని గురించి ఘోర తపస్సు చేసెను. ఒక వేయి దివ్య వత్సరాలకో శిరసు చొప్పున దేవమాన కాలము ప్రకారం పదివేల సంవత్సరాలు ఘోర తపస్సు చేసి తన పదిశిరసులను మహాశువునికి అర్పించి ఎన్నో వరములను పొందినాడు. ఆ అహంకారం తలకెక్కగా, సమస్త లోకాలలో రాజు లందరినీ జయించి మహావీరుడుగా పేరొందినాడు రావణుడు కాలమావిధముగా గడచుచుండ వానరశ్రేష్ఠుడైన వాలియొక్క బలపరాక్రమాదులనుగూర్చి వినినాడు ఏమైనా వాలిని కూడా జయించి మరెవరూ తనంతటి పరాక్రవంతుడు ఇచ్చట ఉండరాదని తలంచాడు రావణుడు. వెంటనే రావణుడు వాలి నివసించు కిష్కింధకు పయనమాయెను కిష్కింధలో ప్రవేశించి, వాలిని గూర్చి వాకబు చేయగా వారు భయముతో రావణుని చూచి వణకుచూ మా ప్రభువు యథావిధిగా నలుసముద్రములలో స్నానమాచరించి వచ్చునని పలికినారు వెంటనే రావణుడు వాలిని వెదుకుతూ పోయి దక్షిణ సముద్రములో స్నానమాచరించి, సూర్య భగవానునకు అర్ఘ్యము విచ్చుచుండ, వెనుక నుండి వెడలి గట్టిగా వాలిని వాటేసుకునగా, అది గమనించి, ఏమీ తెలియనటుల వాలి వానిని తన రెండు బాహువులందుగట్టిగా నొక్కి ఇరికించి పట్టుకొని ఎగురుతూ మిగిలిన మూడు సముద్రాలలో మునకలు వేయించె తదనంతరతం రావణునిపై నుండి క్రిందకు జారవిడచెను వాలి. అంతరావణుడు, గడగడవణకుచూ, వాలికి పాదాక్రాంతమైనాడు. నాటి నుండీ వారిరువురూ ఎంతో సఖ్యతతో మెలగుతూ వచ్చినారు. తదనంతరకాలమున వాలి, రావణుల దుష్కృత్యములవలన శ్రీరామునిచేతిలో హతులైనారు.

**- మల్లాది సోమేశ్వర శర్మ**

# సెలవుల్లో పిల్లలకు..

**ఇన్నాళ్ల తీరిక లేకుండా గడిపేసిన పిల్లలు. ఈ రెణ్నెల్లు ఇల్లు పీకి పందిరే స్తారు. అలాంటి చిచ్చర పిడుగుల అల్లరికి అడ్డుకట్ట వేయాలంటే వాళ్లకీ సరదాగా కాస్త పని చెప్పండి.**

- అసలు పిల్లలు ఈ సెలవుల్లో ఏం చేయాలనుకుంటున్నారో వారి చేతే ఓ కాగితంమీద రాయించండి. వారి ఆలోచనలు, అభిరుచులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. దానికి తగ్గట్లే ప్రణాళక సిద్ధం చేయండి.
- ఇప్పటి వరకూ హోంవర్క్‌లు, పరీక్షలు. పిల్లలకు విసుగు, ఒత్తిడి తెప్పించి ఉంటాయి కాబట్టి చదువుకు భిన్నంగా ప్రకృతితో మమేకం చేయండి. మట్టితో బొమ్మలు చేయించడం, ఆరుబయట పరుగులు, సృజనాత్మకతకు మెరు గు పెట్టుకునేలా వృథాతో ఉపయెగపడే వస్తువుల తయారీ వంటివి నేర్పించండి.
- పిల్లల్లో పఠనాసక్తి పెంచాలంటే.. మంచి మంచి కథల్ని పరిచయం చేయాలి. వారికి చిన్న చిన్న కథల పుస్తకాలను బహుమతిగా ఇవ్వండి. అప్పుడప్పుడు గ్రంథాలయాలకు తీసుకెళ్లండి. చదివి వినిపించండి. సరదాగా మీరు చదివించుకోండి. ఇవన్నీ వారికి చదవాలనే ఆసక్తిని పెంచుతాయి. ఈ సెలవుల్లో కొత్త కోర్సు నో, వారి అభిరుచికి సానపెట్టుకునే అంశంలోనో శిక్షణ ఇప్పించండి. వారిలో కొత్త ఆసక్తులు మొదలువుతాయి.



# క్యాష్‌రిచ్ లీగుల్లో క్రికెటర్లకు భారీ ఆఫర్లు!

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ సీజన్‌వచ్చిందంటే చాలు క్రికెటర్లకు కాసుల వర్షం కురుస్తుంది. ఏడాది పొడవునా తమ దేశానికిప్రాతినిధ్యం వహించినా అందనంత మొత్తం కేవలం రెండునెలలు ఐపిఎల్ ఆడితేచాలు భారీ మొత్తంనగదు ఆటగాళ్ల బ్యాంకు ఖాతాకు చేరుతోంది. ఐపిఎల్ సూపర్ డూపర్ హిట్‌కావడంతో ప్రపంచ వ్యాప్తంగా ఐపిఎల్ తరహాలోనే లీగ్‌లు వస్తున్నాయి. ఐపిఎల్ ఫ్రాంచైజీలు సైతం కరే బియన్‌ప్రీమియర్‌లీగ్, సౌతాఫ్రికా టి20 లీగ్, యుఎఇకి చెందిన ఐపిఎల్‌టి20లీగ్‌ల్లో ఐపిఎల్‌ఫ్రాంచైజీ జట్లు ఏర్పాటుచేసాయి. త్వరలోనే అమెరికా వేదికగా మేజర్ లీగ్‌క్రికెట్ మొదలు కాబోతోంది. సౌదీ కూడా రిచ్ టి20 లీగ్ సన్నాహాలుచేస్తోంది. ఈక్రమంలో ఐపిఎల్‌ఫ్రాంచైజీలు అంతర్జాతీయ క్రికెటర్లపై ఫోకస్ పెంచాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిగా ఫ్రాంచైజీ క్రికెట్ ఆడేలా ఆరుగురు ఇంగ్లండ్ స్టార్‌క్రికెటర్లముందు ప్రపోజల్‌పెట్టాయి. ఇందుకోసం కళ్లుచెదిరే మొత్తం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు వారికి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో ఇంగ్లండ్ ఆటగాడకి ఏడాదికి రూ.50



కోట్లవరకూ చెల్లించేందుకు ఐపిఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిచూపిస్తున్నాయి. ఇంగ్లీష్‌క్రికెటర్లు ఒకే చెపితే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఏడాదిపొడవునా లీగ్‌ల్లో ఆడాల్సి ఉంటుంది. ఫుట్‌బాల్ లీగ్‌ల తరహా క్రికెట్ లీగ్‌లుకూడా మరింతశక్తివంతం అవుతాయి.

ఏటా టి20 క్రికెట్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. క్రికెటర్లుసైతం లీగ్‌లోనఆ ఆడేందుకు ఆసక్తిచూపుతున్నారు. దీనితో లీగ్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అలాగే ఎన్ని లీగ్‌లు ఆడాలన్న అంశంపై పరిమితులు విధించేయోచనలో కూడా క్రికెట్‌బోర్డులున్నాయి. యుఎఇ, దక్షిణాఫ్రికా, కరీబియన్, అమెరికా లీగ్‌ల్లో జట్లు ఉండటంతో ఫ్రాంచైజీలు మిలియన్ డాలర్ల ఆఫర్లుఇచ్చేందుకు వెనుకాడటంలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లతోనూ ఈ చర్చలుజరుగుతున్నాయని వినికిడి. ఒక్కో క్రికెటర్‌కు ఏడాదికి రెండు మిలియన్లనుంచి ఐదు మిలియన్ల పౌండ్లవరకూ ఫ్రాంచైజీలు ఆఫర్లు ఇస్తున్నాయి. ఇంగ్లండ్‌కాంట్రాక్టులున్న క్రికెటర్లకు ఇచ్చే మొత్తంతోపోలిస్తే ఈమొత్తం ఐదు రెట్లు అధికం. దీనితోక్రికెటర్లు కూడా ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు.





# వన్డేల్లో పాకిస్థాన్ సరికొత్త రికార్డ్

**ఇస్లామాబాద్:** వన్డే ఇంటర్నేషనల్స్‌లోపాకిస్థాన్ జట్టు కొత్త రికార్డు సాధించింది. ఇప్పటివరకూ ఈ రికార్డు ఆస్ట్రేలియా, భారత్ పేరుమీదే ఉంది. ఈ రెండుదేశాల సరసన ఇపుడు పాక్‌చేరింది. న్యూజిలాండ్‌పై తొలి వన్డేలో సాధించిన విజయం ఇందుకు నిదర్శనం. న్యూజిలాండ ్‌జట్టు ప్రస్తుతం పాక్‌లో పర్యటిస్తోంది. ఐదుచొప్పున టి20 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడేందుకు కివీస్ పాక్‌లో అడుగుపెట్టింది. బాబర్ ఆజమ్ సేనతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను న్యూజిలాండ్ సమంచేసుకుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లో పాక్ విజయం సాధిస్తే మూడు ఐదు మ్యాచ్‌లను న్యూజిలాండ్ సాధించింది. నాలుగోమ్యాచ్ రద్దయింది. తాజాగా ఈరెండు జట్లమధ్య వన్డే ఇంటర్నేషనల్స్ ప్రారంభం అయ్యాయి. తొలిమ్యాచ్ రావల్పిండిలో ముగిసింది. ఈమ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. కివీస్ జట్టునిర్దేశించిన 288 పరుగుల భారీ లక్ష్యంఛేదించింది. తొలతుబ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 288 పరుగులు చేసింది. ఏడు వికెట్లు నష్టపోయింది. తర్వాత బరిలోకి దిగిన పాకిస్థాన్ సులువుగా టార్గెట్‌నుఛేదించింది. 48.3 ఓవర్లలో ఐదు వికెట్లను మాత్రమే నష్టపోయి 291 పరుగులుచేసింది. పాకిస్థాన్ 1:0తేడాతో వన్డేసిరీస్‌లో మొదటి గెలుపునమోదుచేసింది. శనివారం ఇదే రావల్పిండిలో రెండోమ్యాచ్ ఆడాలి. ఈ విజయంతో పాకిస్థాన్ వన్డే ఇంటర్నేషనల్స్ హిస్టరీలో పాకిస్థాన్ అందుకున్న 500వ విజయంగా నమోదయింది. ఇప్పటివరకూ రెండుజట్లే ఈ క్లబ్‌లో ఉన్నాయి. ఆస్ట్రేలియా భారత్ ఇప్పటికే 500 విజయాలు అందుకున్నాయి. ఆస్ట్రేలియా 594, భారత్ 539 వన్డేమ్యాచ్‌ల్లో గెలిచాయి. తాజాగా పాకిస్థాన్ కూడా ఈరెండుదేశాలతోకలిసింది.

# మీ మౌనం మమ్మల్ని ఎంతో బాధిస్తోంది!

## క్రికెటర్ల స్పందనపై రెజ్లర్ వినేష్ పొగట్



**న్యూఢిల్లీ:** జాతీయ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై తాముచేసిన ఆరోపణలపై న్యాయం చేయాలనికోరుతూ జంతర్ మంతర్ వద్ద స్టార్‌రెజ్లర్లు కొద్దిరోజులుగా నిరసనచేస్తున్న సంగతి తెలిసిందే. దేశ క్రీడాకారులందరినుంచి మద్దతు కోరుతున్నారు. క్రికెటర్ల నుంచి ఎలాంటి సంఘీ భావం రాకపోవడంపై రెజ్లర్ వినేష్ ఫొగట్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. వారు దేనికి భయ పడుతున్నారని ఓ మీడియాకు ఇంటర్వ్యూ ఇస్తూ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. ప్రపంచ వేదికలపై విజయాలు సాధించిన అథ్లెట్ల గురించి పోస్టులు పెట్టే క్రికెటర్లు తాముచేస్తోన్న నిరసనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని వినేశ్ ప్రశ్నించింది. ఈ దేశం అంతా క్రికెట్‌ను ఆరాధిస్తుందని, కానీ ఒక్క క్రికెటర్‌కూడా మా ఆందోళనపై స్పందించలేదని మీరు మాకు అనుకూలంగా రావాలని కోరడంలేదని, తటస్థంగా ఉంటూనే న్యాయంకోసం స్పందించాలని కోరింది. మీ మౌనం ఎంతో బాధిస్తోందని, అమెరికాలో జరిగిన బ్లాక్ లైవ్స్ మ్యాటర్ మూవ్‌మెంట్‌కు మన క్రికెటర్లు మద్దతుపలికారని ఆమాత్రం మద్దతుకు మేం ఇపుడు అర్హులం కామా అని ఆమె ప్రశ్నించింది. క్రికెటర్లు వారి బ్రాండ్ ఒప్పందాలను ప్రభావితంచేస్తుందని భయపడుతున్నారని ఆమె అన్నారు. నిరసన చేస్తున్న అథ్లెట్లకు దూరంగా ఉంటున్నారని భావించాల్సి వస్తోందన్నారు. మీసోషల్‌మీడియా వేదికగా ఫోటోలు, మీ బ్రాండ్లగురించి పోస్టులు పెడతారు. మాకు న్యాయం జరగాలని ఒక్కపోస్టు పెట్టలేరా అని ఆమె అభ్యర్థించింది. ఇపుడు మీ మద్దతు పొందేందుకు అర్హులం కాకపోతే మాకు పతకం వచ్చినపుడు మా గురించి పోస్టులుకూడా పెట్టవద్దని ఆమె సూచించింది. అలాగే రెజ్లర్ల నిరసనపై ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ పిటి ఉష స్పందించిన తీరును పలువురునేతలు తప్పుపడుతున్నారు. రెజ్లర్లు వారి హక్కులకోసం నిలబడటం వల్ల దేశప్రతిష్ట మసకబారదని వారు పిటి ఉషపై ధ్వజమెత్తారు.



# ఆర్సీబీ జట్టు సభ్యుల ఆటవిడుపు!

**ముంబయి:** ఐపిఎల్ 2023లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లకు కాస్త గ్యాప్ లభించింది. వీరంతా తమ ఫ్యామిలీలతో కలిసి డిన్నర్ చేసారు. విరాట్ కోహ్లీ, ఫాఫ్ డుప్లెసిస్, మాక్స్‌వెల్ ఇతర స్టార్‌ప్లేయర్లు కుర్రాళ్లతోకలిసి చక్కగా ఎంజాయ్ చేసారు. చెన్నై, రాజస్థాన్‌మధ్య జరిగిన మ్యాచ్‌ను కూడా వారు వీక్షించారు. ఈ డిన్నర్‌కు సంబంధించిన ఫోటోలు ఆర్సీబీ తన ట్విట్టర్‌పై పోస్టుచేసింది. కోహ్లీ దంపతులతోకలిసి సిరాజ్‌దిని ఫోటోలు, మిగిలిన కుర్రాళ్లు దిగిన ఫోటోలు అన్నింటినీ ఫ్యాన్స్‌తో పంచుకుంది. ఆర్సీబీ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడింది. వీటిలో నాలుగింట గెలిచిన ఈటీమ్ నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీనితో ఎనిమిది పాయింట్లతో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఈటీమ్ ఎక్కువగా కోహ్లీ పాప్‌డుప్లెసస్, గ్లెన్‌మ్యాక్స్‌వెల్‌మీదనే ఆధారపడుతోందని విమర్శలు వస్తున్నాయి. ఇతర బ్యాటర్లు పెద్దగా రాణించడంలేదు. దీనితో వీరిపై మరీ ఎక్కువ ఒత్తిడిపడుతోంది. ప్రస్తుతం ఆరెంజ్‌క్యాప్ హోల్డర్‌గా ఉన్న డుప్లెసిస్ ఈ ఎనిమిది మ్యాచ్‌ల్లోకలిపి 422 పరుగులుచేసాడు. కోహ్లీకూడా ఎనిమిది మ్యాచ్‌ల్లో 333 పరుగులుచేసాడు.

# లిట్టన్‌దాస్ బ్యాక్‌టు బంగ్లాదేశ్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు షాక్ తగిలింది. జట్టు వికెట్ కీపర్ బ్యాటర్ లిట్టన్‌దాస్ హటాత్తుగా స్వదేశానికి వెళ్లిపోయాడు. నితీష్ రాణా కెప్టెన్సీలోని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ ఇప్పటివరకూ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి మూడింట గెలిచింది. ఆరుపాయింట్లతో కోల్‌కత్తా టీమ్ పాయింట్ల పట్టికలోప్రస్తుతం ఏడో స్థానంలో ఉంది. 16 నుంచి వరుసగా ముంబయి ఇండియన్స్, ఢిల్లీకేపిటల్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌చేతిలో ఓడిపోయిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ టీమ్ 26న రాయల్ ఛాలెంజర్స్ బెంగలూరుపై 21 పరుగుల తేడాతో గెలిచి టోర్నీలో పుంజుకునే ప్రయత్నంచేస్తోంది. కానీ ఈ టైమ్‌లోసీనియర్‌ప్లేయర్ లిట్టన్‌దాస్ టీమ్‌కి దూరం కావడం కోల్‌కత్తా జట్టుకి గట్టి దెబ్బ అని చెప్పాలి. ఫ్యామిలీ మెడికల్ ఎమర్జెన్సీకారణంగా లిట్టన్‌దాస్ హటాత్తుగా బంగ్లాదేశ్‌కువెళ్లిపోయాడు. ఈ కష్టకాలంనుంచి బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నట్లుఫ్రాంచైజీ వెల్లడించింది. కోల్‌కత్తా టీమ్‌శనివారం గుజరాత్ టైటాన్స్‌తోపోటీపడుతోంది. ఇప్పటికే ఒకసారి గుజరాత్‌తో తలపడా ఆమ్యాచ్‌లో రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదు సిక్సర్లుబాది కోల్‌కత్తాను గెలిపించాడు.


## వాణిజ్యం

### గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ పనిలో గౌతమ్ అదానీ

**ముంబై, ఏప్రిల్ 28:** హిండెన్ బర్గ్ సంచలన రిపోర్టు విడుదల చేసిన మూడు నెలల తర్వాత అదానీ మళ్లీ ట్రాక్ మీదకు వస్తున్నారు. వ్యాపార భవిష్యత్తు ప్లాన్లను వేగం పెంచే పనిలో ఉన్నారు. అదానీ తన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లేందుకు భారీగా నిధులను సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు. ఇందుకోసం అదానీ గ్రూప్ ఏకంగా ఒకటి నుంచి 1.5 బిలియన్ డాలర్లను సమీకరించాలని నిర్ణయించింది. హిండెన్ బర్గ్ నివేదిక తర్వాత ఇది అతిపెద్ద రుణ ప్రణాళిక. గ్రీన్ ఎనర్జీకి అవసరమైన నిధులను సేకరించేందుకు కంపెనీ బృందం ఇటీవల సింగపూర్‌లో రోడ్ షో నిర్వహించింది. ఆ తర్వాత హాంకాంగ్‌లో మరో రెండు రోజుల రోడ్ షో నిర్వహించనట్లు తెలిసింది. నిధుల సేకరణ కోసం ప్రపంచ ఆర్థిక సంస్థలతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికోసం బీఎన్‌పి పరిబాస్, డిజిఎస్ బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, డ్యూయిష్ బ్యాంకు, ఐఎన్‌జి, మిత్సుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్, మిజుహో వంటి 12 గ్లోబల్‌బ్యాంకుల సహాయంతో సింగపూర్ సమావేశం జరిగింది. హిండెన్ బర్గ్ అదానీ గ్రూప్ వ్యాపారాలపై చేసిన అనేక ఆరోపణలతో గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా విలువ కోల్పోయిన విషయం విదితమే. దీంతో అదానీ కూడా కొంత కాలం తన విస్తరణ ప్రణాళికలను పక్కన పెట్టి ఇన్వెస్టర్లలో ధైర్యం నింపేందుకు దాదాపు రెండు బిలియన్ డాలర్ల రుణాలను గడువు కంటే ముందుగానే చెల్లించారు. కంపెనీలకు ఉన్న రుణ భారాన్ని తగ్గిస్తూ, తాకట్టులో ఉన్న గ్రూప్ కంపెనీలు షేర్లకు చెల్లింపులు చేశారు.



### వైర్‌లెస్ ఇంటర్నెట్‌పై ముఖేష్ ఫోకస్!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** దేశంలో ఇప్పుడు అందరూ 5జి వేగానికి మారుతుండగా, యూజర్లకు శరవేగంగా నెట్ సౌకర్యాన్ని అందించే లక్ష్యంగా జియో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ గత యేడాది జరిగిన షేర్‌హోల్డర్ల సమావేశంలో జియో ఎయిర్ ఫైబర్ సర్వీస్‌ను ప్రకటించింది. ఈ సాంకేతికత ద్వారా జియో వైర్‌లెస్‌గా వినియోగదారులకు ఫైబర్ స్పీడ్‌తో అంతర్జాల సేవలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. దీని కోసం కంపెనీ 5జి యాంటెన్నాను ఉపయోగించనుంది. జియో ఎయిర్‌ఫైబర్‌లో వినియోగదారులు గరిష్టంగా 1జిబిపిఎస్ వేగాన్ని పొందవచ్చని కంపెనీ వెల్లడించింది. అయితే ఈ సేవలు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తాయనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. అయితే త్వరలోనే కంపెనీ దీనిని ప్రజల ముందుకు తీసుకు రానున్నట్లు తెలిసింది. మరో ఒకటి, రెండు నెలల్లో జియో ఎయిర్‌ఫైబర్ సేవలు అందుబాటులోకి రానున్న తరుణంలో దాని ప్రత్యేకతలు ఇవే. జియో ఎయిర్‌ఫైబర్ అన్‌బాక్సింగ్, ఇన్‌స్టాలేషన్‌ను చూపుతున్న విడియో యూట్యూబ్‌లో ఉంది. ఇప్పటికే ఈ సేవను పైలట్ ప్రాజెక్టు కింద కంపెనీ కొంత కాలంగా పరీక్షిస్తోంది. ఈ సేవ పోర్టబుల్, నాన్ పోర్టబుల్ వేరియంట్లలో ఉండవచ్చు. ఇది వై-ఫై 6 మద్దతుతో వస్తుంది. యాంటినాను ఇంటిపై ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, ఎక్స్‌టెండర్‌గా పనిచేసే మరొకదానిని ఇంటి లోపల పెట్టుకోవాల్సి ఉంటుంది.

### కొఫోర్జ్ ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్

**ముంబై, ఏప్రిల్ 28:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగులు ఆందోళనకర పరిస్థితులను చూస్తున్నారు. ఎప్పుడు కంపెనీలు ఉద్యోగం పీకేస్తాయోనని మదనపడుతున్నారు. పైగా కంపెనీలు కూడా రోజుకో ప్రకటన చేస్తూ వేల మందిని తొలగించినట్లు ప్రకటిస్తూ బాంబు పేలుస్తున్నాయి. ఈ తరుణంలో గ్లోబల్ ఐటి సేవల సంస్థ కొఫోర్జ్ తన ఉద్యోగులకు మంచి గిఫ్ట్ అందించింది. నామమాత్రంగా కొంత మందికి మాత్రమే కాకుండా ఏకంగా 21వేల మంది ఉద్యోగులకు ఆపిల్ ఐపాడ్స్ ఇచ్చింది.



ఒకపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు దిగ్గజ కంపెనీలన్నీ ఉద్యోగులను ఎడాపెడా తొలగిస్తుంటే, కొఫోర్జ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టెక్ సంస్థ ఆదాయం ఒక బిలియన్ డాలర్లు అంటే రూ.8వేల కోట్ల మార్కును దాటడంతో కంపెనీ తన ఉద్యోగులను సత్కరించాలని నిర్ణయించింది. అలాగే నికర లాభం రూ.811 కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.2,170 కోట్లకు చేరుకుంది. ఈ కాలంలో నికర లాభం రూ.232 కోట్లుగా నమోదు చేసింది. కొత్త ఆర్థిక సంవత్సరంలో మంచి పనితీరు కనబరచడానికి ఇది ప్రోత్సాహకంగా నిలుస్తుందని కొఫోర్జ్ సిఇఒ సుధీర్ సింగ్ వెల్లడించారు. మంచి లాభాలను నమోదు చేయడంతో కంపెనీ ఒక్కో షేరుపై 19 రూపాయలు మధ్యంతర డివిడెండ్ అందించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం 21 దేశాల్లో వ్యాపారాన్ని నిర్వహిస్తున్న టెక్ కంపెనీ 21,815 మంది ఉద్యోగులను సత్కరించేందుకు దాదాపు 80 కోట్ల రూపాయలను వెచ్చించింది.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.